వరుసగా నాలుగవ ఏడాది..
"వైఎస్సార్ ఆసరా"
నాలుగవ విడతగా రూ. 6,394.83 కోట్ల ఆర్థిక సాయాన్ని ... అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమానికి అనంతపురం జిల్లా ఉరవకొండలో నేడు శ్రీకారం చుట్టనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వరుసగా నాలుగవ ఏడాది..
"వైఎస్సార్ ఆసరా"
నేడు అందిస్తున్న రూ. 6,394.83 కోట్లతో కలిపి "వైఎస్సార్ ఆసరా" క్రింద మన జగనన్న ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ. 25,571 కోట్లు..

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
23-1-2024 మంగళవారం సంపుటి : 29 సంచిక : 353, పేజీలు : 10+4 వెల : 6.50

విశ్వసనీయతకు మారుపేరు జగనన్న ప్రభుత్వం అని మరోసారి రుజువు చేస్తూ..
స్వయం సహాయక సంఘాల అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన హామీని త్రికరణ శుద్ధిగా నెరవేరుస్తూ ..

వరుసగా నాలుగవ ఏడాది..

# "వైఎస్సార్ ఆసరా"

గత పాలకులు రుణాలు కట్టొద్దు పొదుపు సంఘాల తరపున మేమే చెల్లిస్తామని 2014లో మేనిఫెస్టోలో పెట్టి మరీ, హామీ ఇచ్చి అమలు చేయని కారణంగా..

.. రాష్ట్రవ్యాప్తంగా చితికిపోయిన దాదాపు 7.98 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని సుమారు 78.94 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఊరటనిస్తూ.. 4 వాయిదాల్లో అదే అక్కచెల్లెమ్మలకు 2019 ఎన్నికల నాటికి SLBC తుది జాబితా ప్రకారం ఉన్న రూ. 25,571 కోట్ల రుణాన్ని తామే ఇస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ, ఇప్పటికే 3 విడతల్లో రూ. 19,176 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించిన జగనన్న ప్రభుత్వం..

నేడు అందిస్తున్న వైఎస్సార్ ఆసరా లబ్ధితో ఈ 56 నెలల కాలంలో వివిధ వర్గాల ప్రజలకు నేరుగా DBT (ప్రత్యక్ష నగదు బదిలీ) ద్వారా అందించిన లబ్ధి రూ.2.50 లక్షల కోట్లు దాటింది..

ఇప్పుడు నాలుగవ విడతగా మరో రూ. 6,394.83 కోట్ల ఆర్థిక సాయాన్ని
జనవరి 23 నుండి రెండు వారాల పాటు పండుగ వాతావరణంలో
7,98,395 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 78,94,169 మంది అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమానికి అనంతపురం జిల్లా ఉరవకొండలో నేడు శ్రీకారం చుట్టనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

నేడు అందిస్తున్న రూ. 6,394.83 కోట్లతో కలిపి "వైఎస్సార్ ఆసరా" క్రింద మన జగనన్న ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ. 25,571 కోట్లు.. ఇచ్చిన మాటను సంపూర్ణంగా నెరవేరుస్తూ..





ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

వివిధ పథకాల ద్వారా కేవలం అక్కచెల్లెమ్మలకు మాత్రమే గత 56 నెలల్లో మన జగనన్న ప్రభుత్వం అందించిన లబ్ధి...

| పథకం పేరు | మహిళా లబ్ధిదారులు | లబ్ధి మొత్తం (రూ. కోట్లలో) |
|---|---|---|
| **DBT (Direct Benefit Transfer)** | | |
| జగనన్న అమ్మ ఒడి | 44,48,865 | 26,067.30 |
| వైఎస్సార్ కాపు నేస్తం | 3,57,844 | 2,028.77 |
| వైఎస్సార్ చేయూత | 26,39,703 | 14,129.12 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ (SHG) | 1,05,13,365 | 4,969.04 |
| వైఎస్సార్ నేతన్న నేస్తం | 33,689 | 225.95 |
| వైఎస్సార్ ఆసరా | 78,94,169 | 25,570.80 |
| వైఎస్సార్ పెన్షన్ కానుక | 43,78,930 | 55,922.44 |
| వైఎస్సార్ రైతు భరోసా | 22,48,220 | 13,985.92 |
| వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 8,21,348 | 1,170.31 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు | 7,38,760 | 183.46 |
| రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ | 5,71,210 | 494.11 |
| వైఎస్సార్ మత్స్యకార భరోసా | 4,868 | 10.76 |
| జగనన్న వసతి దీవెన | 25,17,245 | 4,275.76 |
| జగనన్న విద్యా దీవెన | 26,98,728 | 11,901.00 |
| వైఎస్సార్ వాహన మిత్ర | 30,736 | 87.97 |
| వైఎస్సార్ లా నేస్తం | 2,081 | 14.95 |
| MSME | 14,174 | 1,272.72 |
| అర్చకులు/ఇమామ్‌లు/మౌజమ్‌లు/పాస్టర్లు | 3,865 | 1.89 |
| జగనన్న చేదోడు (రజకులు, టైలర్లు, నాయీ బ్రాహ్మణులు) | 1,84,665 | 404.58 |
| వైఎస్సార్ బీమా | 68,172 | 1,026.66 |
| వైఎస్సార్ ఆరోగ్య ఆసరా | 6,25,999 | 388.51 |
| వైఎస్సార్ EBC నేస్తం | 4,39,068 | 1,257.04 |
| వైఎస్సార్ ఆరోగ్యశ్రీ | 10,41,191 | 3,361.30 |
| నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళు | 21,31,564 | 12,295.97 |
| వైఎస్సార్ కళ్యాణమస్తు/షాదీ తోఫా | 46,062 | 348.84 |
| జగనన్న తోడు (వడ్డీ) | 13,83,206 | 64.87 |
| **DBT మొత్తం** | **4,58,37,727** | **1,81,460.04** |
| **Non - DBT** | | |
| జగనన్న తోడు (రుణాలు) | 13,83,206 | 2,610.27 |
| జగనన్న గోరు ముద్ద | 21,63,391 | 1,795.00 |
| వైఎస్సార్ సంపూర్ణ పోషణ | 15,35,390 | 2,992.08 |
| వైఎస్సార్ -జగనన్న ఇళ్ల పట్టాలు | 30,76,018 | 75,670.05 |
| 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు | 3,48,554 | 460.85 |
| జగనన్న విద్యా కానుక | 25,12,423 | 1,784.26 |
| **Non - DBT మొత్తం** | **1,10,18,982** | **85,312.51** |
| **మొత్తం (DBT + Non - DBT)** | **5,68,56,709** | **2,66,772.55** |

గత పాలకులు ఒక వైపు రుణాలు మాఫీ చేస్తామని మాట చెప్పి చేయకపోగా, అక్టోబర్ 2016 నుండి సున్నా వడ్డీ పథకాన్ని సైతం రద్దు చేయడంతో అప్పులు తడిసి మోపెడయ్యాయి. ఒకవైపు సుమారు రూ. 3,036 కోట్ల వడ్డీని అక్కచెల్లెమ్మలే బ్యాంకులకు అపరాధ వడ్డీ రూపేణా చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడింది. అంతేగాక "ఎ", "బి" గ్రేడ్‌లలో ఉన్న సంఘాలు కూడా "సి", "డి" గ్రేడ్‌లలోకి పడిపోయాయి.. NPAలు, అవుట్‌స్టాండింగ్‌లు 18.36 శాతానికి చేరాయి..

జగనన్న ప్రభుత్వంలో "వైఎస్సార్ ఆసరా", "వైఎస్సార్ సున్నావడ్డీ"ల ద్వారా లబ్ధి పొందిన అక్కచెల్లెమ్మల పొదుపు సంఘాలు 99.83 శాతం రికవరీతో తిరిగి క్రియాశీలకంగా మారడంతో నిరర్థక ఆస్తులు (NPA), అవుట్‌స్టాండింగ్ లు కూడా అప్పట్లో ఉన్న 18.36 శాతం నుండి 0.17 శాతానికి తగ్గాయి..

అక్కచెల్లెమ్మలు వారి కాళ్ళ మీద వారు నిలబడేటట్టుగా చేసి, వారి జీవనోపాధి మెరుగుపడేలా.. అమూల్, హిందుస్తాన్ లీవర్, ఐ.టి.సి., పి & జి, అల్లానా, అజియో రిలయన్స్, గ్రామీణ వికాస కేంద్రం, టేనేజర్, కాల్‌గుడి, జియాన్, నినె, ఇర్మా, ఆయేకార్ట్, మహీంద్ర & ఖేతి వంటి వ్యాపార దిగ్గజాలతో, బ్యాంకులతో ఒప్పందాలు చేసుకొని వారికి చక్కటి వ్యాపార మార్గాలు చూపించడంతో పాటు ఆసరా, చేయూత, సున్నా వడ్డీ వంటి పథకాలతో సుస్థిరమైన ఆర్థికాభివృద్ధికి బాటలు వేసిన జగనన్న ప్రభుత్వం..

కార్పొరేట్ సంస్థలు, బ్యాంకులతో అనుసంధానం చేసి జగనన్న ప్రభుత్వం అందించిన సహకారంతో ఇప్పటి వరకు 14,77,568 మంది అక్కచెల్లెమ్మలు కిరాణా దుకాణాలు, ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకల పెంపకం, వస్త్ర వ్యాపారం తదితర వ్యాపారాలు చేపట్టి నెలకు రూ. 7,000 నుండి రూ.10,000ల వరకు అదనపు ఆదాయం పొందుతున్నారు.. అమూల్ తో ఒప్పందం కారణంగా మార్కెట్‌లో పోటీ పెరిగి లీటర్ పాలపై రూ. 10 నుండి రూ.22 వరకు అదనపు ఆదాయం, ఈ 56 నెలల్లోనే..

అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు వివిధ పథకాల (DBT, Non-DBT) ద్వారా కేవలం అక్కచెల్లెమ్మలకు మన జగనన్న ప్రభుత్వం అందించిన లబ్ధి అక్షరాల రూ. 2,66,772.55 కోట్లు..








మరిన్ని వివరాలకు త్రిప్పి చూడండి..

శ్రీ. ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి
వైఎస్సార్ ఆసరా - పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు బాసట
శ్రీ. బూడి ముత్యాలనాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు అనంతపురం జిల్లా, ఉరవకొండలో 23 జనవరి, 2024 నాడు ఉదయం 11 గంటలకు "వైఎస్సార్ ఆసరా" నాలుగవ విడత ఆర్థిక సాయాన్ని అక్కచెల్లెమ్మల పొదుపు సంఘాల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు.. అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు..
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వరుసగా నాలుగవ ఏడాది..

# "వైఎస్సార్ ఆసరా"

## వైఎస్సార్ ఆసరా మైలు రాళ్లు

**మొదటి విడత** – 11 సెప్టెంబర్ 2020
అందించిన లబ్ధి రూ. 6,318.76 కోట్లు
లబ్ధిదారుల సంఖ్య 77,87,295

**రెండవ విడత** – 7 అక్టోబర్ 2021
అందించిన లబ్ధి రూ. 6,439.52 కోట్లు
లబ్ధిదారుల సంఖ్య 78,75,539

**మూడవ విడత** – 25 మార్చి 2023
అందించిన లబ్ధి రూ. 6,417.69 కోట్లు
లబ్ధిదారుల సంఖ్య 78,94,169

**నాల్గవ విడత** – 23 జనవరి 2024
అందించిన లబ్ధి రూ. 6,394.83 కోట్లు
లబ్ధిదారుల సంఖ్య 78,94,169

**వైఎస్సార్ ఆసరా ద్వారా 4 విడతల్లో అందించిన మొత్తం లబ్ధి రూ. 25,571 కోట్లు**

## గత 56 నెలల్లో మహిళా సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక చర్యలు..

### జగనన్న అమ్మ ఒడి
...బతుకులు మార్చే గుడి

1 నుండి ఇంటర్ వరకు పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ఏటా రూ. 15,000 ఆర్థిక సాయం..

ఇప్పటి వరకు అందించిన లబ్ధి : రూ. 26,067 కోట్లు
లబ్ధిదారులు : 44,48,865

### వైఎస్సార్ సంపూర్ణ పోషణ..
వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్

ఏటా రూ. 2,200 కోట్ల వ్యయంతో గర్భవతులు, బాలింతలు, 6 నెలల నుండి 6 ఏళ్ల వయస్సు పిల్లలకు సంపూర్ణ పౌష్టికాహారం.. గిరిజన ప్రాంతాల్లో సంపూర్ణ పోషణ ప్లస్ ద్వారా..

ఇప్పటి వరకు కేవలం అక్క చెల్లెమ్మలకు మాత్రమే అందించిన లబ్ధి : రూ. 2,992 కోట్లు
లబ్ధిదారులు : 15,35,390

### "వైఎస్సార్ చేయూత"

45 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద అక్కచెల్లెమ్మలకు ఏటా రూ.18,750 చొప్పున నాలుగేళ్ళలో అదే అక్కచెల్లెమ్మలకు రూ. 75,000 అందిస్తూ వారికి జీవనోపాధి అవకాశాలు కూడా కల్పించి వారి కాళ్ళపై వారు నిలబడేలా తోడ్పాటు..

ఇప్పటి వరకు అందించిన లబ్ధి : రూ. 14,129 కోట్లు
లబ్ధిదారులు : 26,39,703

### నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు

పేద అక్కచెల్లెమ్మల సొంత ఇంటి కలను సాకారం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 31.19 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఉచితంగా ఇళ్ల స్థలాల పంపిణీ, 22 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం.. అక్కచెల్లెమ్మలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా వారి పేరు మీదే ఇళ్ల పట్టాలు, ఇళ్లు..

ప్రతి అక్కచెల్లెమ్మకు ప్రాంతాన్ని బట్టి రూ. 5 లక్షల నుండి రూ. 15 లక్షల వరకు లబ్ధి.. అక్కచెల్లెమ్మల చేతుల్లో రూ. 2 లక్షల కోట్ల నుండి రూ. 3 లక్షల కోట్ల వరకు సంపద..

### "వైఎస్సార్ ఆసరా"

పొదుపు సంఘాల్లోని అక్కచెల్లెమ్మలు 2019 ఎన్నికల నాటికి బ్యాంకులకు చెల్లించాల్సిన రూ. 25,571 కోట్ల రుణాన్ని తామే ఇస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన మాటను సంపూర్ణంగా నెరవేరుస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా 7,98,395 పొదుపు సంఘాల్లోని అక్కచెల్లెమ్మలకు

ఇప్పటి వరకు అందించిన లబ్ధి : రూ. 25,571 కోట్లు
లబ్ధిదారులు : 78,94,169



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

### "వైఎస్సార్ కాపు నేస్తం"

45 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గల కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల్లోని పేద అక్కచెల్లెమ్మలకు ఏటా రూ. 15,000 చొప్పున 5 ఏళ్ళలో రూ. 75,000 ఆర్థిక సాయం..

ఇప్పటి వరకు అందించిన లబ్ధి : రూ. 2,029 కోట్లు
లబ్ధిదారులు : 3,57,844

### "వైఎస్సార్ సున్నా వడ్డీ"

పొదుపు సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించిన అక్కచెల్లెమ్మల మీద వడ్డీ భారం పడకుండా, వారి తరపున ఆ వడ్డీ భారాన్ని చిరునవ్వుతో స్వీకరించి "వైఎస్సార్ సున్నా వడ్డీ" క్రింద పూర్తి వడ్డీ రీయింబర్స్ చేస్తున్న జగనన్న ప్రభుత్వం..

ఇప్పటి వరకు అందించిన లబ్ధి : రూ. 4,969 కోట్లు
లబ్ధిదారులు : 1,05,13,365

### "వైఎస్సార్ ఈబీసీ నేస్తం"

"వైఎస్సార్ ఈబీసీ నేస్తం" ద్వారా 45 నుండి 60 ఏళ్లలోపు ఉన్న రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమ లతో పాటు ఇతర ఓసీ వర్గాలకు చెందిన పేద అక్కచెల్లెమ్మలకు (ఈబీసీ) ఏటా రూ. 15,000 చొప్పున ఆర్థిక సాయం..

ఇప్పటి వరకు అందించిన లబ్ధి : రూ. 1,257 కోట్లు
లబ్ధిదారులు : 4,39,068

### వైఎస్సార్ పెన్షన్ కానుక
రంచన్‌గా పెన్షన్

వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా అక్కచెల్లెమ్మలకు, అవ్వలకు ప్రతి నెలా రంచన్ గా మొదటి తారీఖున రూ.3,000 పెన్షన్.. ఈ 56 నెలల కాలంలో పెన్షన్‌ల ద్వారా..

...కేవలం అక్కచెల్లెమ్మలు, అవ్వలకు మాత్రమే అందించిన లబ్ధి 55,922 కోట్లు..
లబ్ధిదారులు: 43,78,930

### వైఎస్సార్ కళ్యాణమస్తు / వైఎస్సార్ షాదీ తోఫా

పేద తల్లిదండ్రులు తమ పిల్లలను కనీసం 10వ తరగతి వరకు చదివించి, వారి వివాహాన్ని గౌరవ ప్రదంగా జరిపించేలా ఎస్సీ, ఎస్టీ, బి.సీ. మైనార్టీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల ఆడపిల్లలకు "వైఎస్సార్ కళ్యాణమస్తు", ముస్లిం మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు "వైఎస్సార్ షాదీ తోఫా" ద్వారా ఆర్థిక సాయం..

ఇప్పటి వరకు అందించిన లబ్ధి : రూ. 349 కోట్లు
లబ్ధిదారులు : 46,062

### అక్కచెల్లెమ్మలకు రాజకీయ సాధికారత

రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టులు, కాంట్రాక్టుల్లో ఏకంగా చట్టం చేసి మరీ 50 శాతం మహిళలకే కేటాయింపు.. నామినేటెడ్ కార్పొరేషన్ చైర్మన్ లుగా 51 శాతం మహిళలకే.. రాజకీయ నియామకాల్లో 50% పైగా పదవులు 'అక్కచెల్లెమ్మలకే.. రాష్ట్ర కేబినెట్‌లో నలుగురు మహిళలకు స్థానం.. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలు, దేవాలయాల బోర్డులలో చైర్ పర్సన్ లు, డైరెక్టర్లు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్స్, వైస్ చైర్ పర్సన్స్, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, వార్డు మెంబర్, మున్సిపల్ చైర్ పర్సన్, సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ పదవుల్లో 50% కు పైగా మహిళలకే..



### దిశ యాప్

మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా దిశ యాప్ ను తీసుకురావడంతోపాటు దిశ పోలీస్ స్టేషన్లు, దిశ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల వ్యవస్థ నెలకొల్పిన జగనన్న ప్రభుత్వం.. ఇప్పటివరకు 1.46 కోట్ల మంది ఫోన్లలో దిశ యాప్ డౌన్ లోడ్. యువతులు, మహిళలు ఆపదలో ఉన్నామని సంకేతం ఇస్తే చాలు.. నిమిషాల్లో పోలీసులు ఆ ప్రదేశానికి చేరుకుని రక్షించేలా ఏర్పాటు.. వీటితోపాటు గ్రామ/వార్డు సచివాలయాల్లో దాదాపు 15,004 మంది మహిళా పోలీసుల్ని తీసుకువచ్చి మహిళల భద్రతకు భరోసా కల్పిస్తున్న జగనన్న ప్రభుత్వం..

రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల మందికి పైగా విద్యార్థినులకు "స్వేచ్ఛ" ద్వారా ఏటా రూ.32 కోట్ల వ్యయంతో నెలకు 10 చొప్పున ఏడాదికి 120 నాణ్యమైన బ్రాండెడ్ శానిటరీ నాప్ కిన్లు ఉచితంగా పంపిణీ.. వీటితో పాటు జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న మిగిలిన వివిధ సంక్షేమ పథకాల్లో సింహ భాగం కూడా అక్కాచెల్లెమ్మలదే...

శ్రీ. ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి | జగనన్న ప్రభుత్వంలో మహిళలే.. మహారాణులు.. | శ్రీ. బూడి ముత్యాలనాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు అనంతపురం జిల్లా, ఉరవకొండలో 23 జనవరి, 2024 నాడు ఉదయం 11 గంటలకు "వైఎస్సార్ ఆసరా" నాలుగవ విడత ఆర్థిక సాయాన్ని అక్కచెల్లెమ్మల పొదుపు సంఘాల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు.. అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు...
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

23-1-2024 మంగళవారం సంపుటి : 29 సంచిక : 353, పేజీలు : 10+4 వెల : 6.50


11 రోజుల దీక్ష విరమించిన ప్రధాని మోడీ 5లో

నేటినుంచి బాలరాముని దర్శనం, హారతి వేళలు

## బిసి రిజర్వేషన్లపై స్పష్టమైన హామీ ఇచ్చే పార్టీలకే కాపుల మద్దతు!

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 22, ప్రభాతవార్త:** కాపులకు బీసీ రిజర్వేషన్లు తదితర సమస్యలపై స్పష్టమైన హామీ ఇచ్చిన పార్టీకే వచ్చే ఎన్నికల్లో కాపుల మద్దతు ఉంటుందని, ఈనెల 28వ తేదీన విశాఖపట్నంలో జరిగే జేఏసీ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని కాపు జేఏసి రాష్ట్ర నాయకులు ప్రకటించారు. కోనసీమ ముఖద్వారం రావులపాలెం కాపు కళ్యాణ మండపంలో కాపు జేఏసి రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం జేఏసి నాయకుడు ఆకుల రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వివిధ జిల్లాల కాపు నాయకులు పాల్గొని చర్చించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కాపు జేఏసి ఏ పార్టీకి వ్యతిరేకం కాదు, అనుకూలం కాదని కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాల సంక్షేమమే జేఏసి లక్ష్యం అని స్పష్టం చేశారు. గతంలో ముద్రగడ పద్మనాభం సారథ్యంలో ఉద్యమం చేసి సాధించుకున్న ఫలాలు నేడు కాపు కులాలకు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో రూ. 2వేల కోట్ల కేటాయింపు, ఐదు శాతం ఈడబ్ల్యూసి రిజర్వేషన్ ఫలాలు అందడం లేదన్నారు. కాపులకు బీసీ రిజర్వేషన్లు అంశం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోనిది అని పార్లమెంటు సాక్షిగా కేంద్రం చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడం బాధాకరం అన్నారు. జిల్లాల పునర్విభజనలో జిల్లాలకు కాపు నేతల పేరు ఒకటి కూడా పెట్టకుండా తీవ్ర నిర్లక్ష్యం చూపించారన్నారు. దీనిపై వైసిపి ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టాలని లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెబుతామని స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం రాకముందు కాపులు అనుభవించిన బీసీ రిజర్వేషన్లు నేడు అందకపోవడంపై కాపు సామాజిక వర్గం తీవ్ర ఆవేదనలో ఉందని దీనిపై అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు దృష్టి సారించి ఎన్నికల మేనిఫెస్టోల్లో ఆ మేరకు హామీ ఇస్తేనే కాపుల మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రతీ పార్టీ కాపులకు 60 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. విశాఖపట్నంలో ఈనెల 28వ తేదీన జరిగే జేఏసి సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జేఏసి సభ్యులు వాసిరెడ్డి ఏసుదాసు, నల్లా విష్ణుమూర్తి, దాసరి రాము, ఆరేటి ప్రకాష్, వైఎస్సార్‌సిపి , తెలుగుదేశం, జనసేన, ఇతర రాజకీయ పార్టీలకు చెందిన కాపు నాయకులు పాల్గొన్నారు.

# మన రాముడొచ్చాడు

## ఇది ప్రపంచ చరిత్రలో లిఖించే రోజు



భారీగా హాజరైన భక్తజనసందోహం



### బాలరాముని ప్రాణప్రతిష్ఠ ఎంతో ఆనందాన్నిచ్చింది

రామ్‌లల్లా ఇక టెంట్‌లో ఉండడు.. గర్భగుడిలోనే

కాలచక్రంలో ఎప్పటికి నిలిచిపోయే ఘట్టం

అయోధ్య రాముడు భారత దేశ ఆత్మ, ప్రతిష్ట

ప్రతిష్ఠాపన అనంతరం ప్రసంగంలో ప్రధాని మోడీ

**అయోధ్య, జనవరి 22:** ఎన్నోపోరాటాలు, ఎందరో మహనీయులత్యాగాలు, బలిదానాల తర్వాత మళ్లీమన రాముడు అయోధ్య కువచ్చాడని, ఈ శుభఘడియలు ప్రపంచంలో ఎవ్వరూ మరిచిపోలేరని ప్రధానిమోడీ అన్నారు. 22వ తేదీ ప్రపంచ చరిత్రలో లిఃంచదగిన రోజుగా నిలిచిపోతుందని అన్నారు. ఆధ్యాత్మిక నగరి అయోధ్యలో కొత్తగా నిర్మించిన రామమందిరంలో బాలరాముడినిప్రతిష్టించన అనంతరం ప్రధాని అహూతులనుద్దేశించి ప్రసంగించారు. మన రామ్‌లల్లా ఇక టెంట్‌లో ఉండాల్సి న అవసరం లేదని, దివ్యమందిరంలో కొలువుదీరారని ప్రధాని సంతోషం వ్యక్తంచేసారు. ఈరోజు రామభక్తులంతా ఆనంద పరవశంలో ఉన్నారని, ఈకార్యక్రమం ఆలశ్యం అయినందుకు క్షమించాలని ఆ సీతారామచంద్రస్వామిని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈరోజు అందరి కల సంపూర్ణసాకారం అయిందని, శ్రీరామచంద్రుడు అందరినీ తప్పనిసరిగా క్షమిసానతరని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. 2024 జనవరి 22వ తేదీ కేవలం తేదీ మాత్రమే కాదని, కొత్త కాలచక్రానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ సమయానికి పరిపూర్ణ దివనయత్వం ఉందని, కొన్ని వందల ఏళ్ల తర్వాతకూడా ఈ తేదీని ప్రజలు గుర్తుంచుకుంటారని ఈ క్షణం కోసం అయోధ్య ప్రజలు వందల ఏళ్లుగా నిరీక్షించారని గుర్తుచేసారు. స్వాతంత్ర్యం ≫7



సోమవారం ఆయోధ్య ఆలయంలో బాలరాముని ప్రాణప్రతిష్ఠలో ప్రత్యేక పూజలు చేస్తున్న ప్రధాని మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ భగవత్, గవర్నర్ ఆనందిబెన్, యుపి సిఎం ఆదిత్యనాథ్

అయోధ్యలో అంగరంగ వైభవంగా 7లో

### కొలువుదీరిన బాలరాముడు

పద్మపీఠంపై దేదీప్యమానంగా వెలిగిన నీలమేఘశ్యాముడు

84 సెకన్ల అభిజిత్ ముహూర్తంలో ఉదయం 12.29కి ప్రాణప్రతిష్ఠ

గర్భగుడిలో ప్రధానితో పాటు ఆశీనులైన ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్, గవర్నర్ ఆనందిబెన్, సిఎం ఆదిత్యనాథ్

## పిసిసి చీఫ్ హోదాలో నేటినుంచి షర్మిల రాష్ట్రవ్యాప్త పర్యటన



### ఇక విజయవాడలోనే మకాం

**విజయవాడ,జనవరి 22, ప్రభాతవార్తప్రతినిధి:** కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక నిర్ణయం తీసుకున్న త్వరలో విజయవాడ నగరంలో మకాం వేయనున్నారు. విజయవాడలో ఆమె బసచేసేందుకు కాంగ్రెస్‌పార్టీ నేతలు నాలుగు పడక గదుల అపార్ట్‌మెంట్, స్వతంత్ర బంగ్లాను ఎంపిక చేసినట్లు సమాచారం. తనకు సౌకర్యవంతంగా ఉండే వసతిని ఎంపిక చేసుకుంటారు,. ఫైనల్ చేసిన తర్వాత విజయవాడలోని ఇంట్లోనే ఉంటూ అక్కడి నుంచే పనిచేయనున్నారు. ఈ క్రమంలోనే షర్మిల ఇచ్ఛాపురం నుంచి షర్మిల జిల్లాల యాత్ర ప్రారంభించనున్నారు. ఈ నెల 23 నుంచి ఈ నెల 31వరకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తారు. జిల్లా వారిగా నాయకులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి, పార్టీని పురోభివృద్ధికి మార్గదర్శనంచేస్తారు. 23న పార్వతీపురం, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్టణం జిల్లా నాయకులతో, 24వ తేదిన అల్లూరి సీతారామరాజు , అనకాపల్లి, కాకినాడ, 25న కోనసీమ, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, ≫7

# 56 నెలల్లో లక్షకోట్ల పెట్టుబడులు



- పారిశ్రామిక రంగంలో కనిపించిన సత్ఫలితాలు
- ఎనర్జీ, ఆహారశుద్ధి, ఆతిథేయ, పర్యాటక రంగాల్లోనూ భారీ పెట్టుబడులు
- స్థానికులకే అధికశాతం ఉద్యోగాలు: సిఎం జగన్

**విజయవాడ, జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి గణనీయంగా జరుగుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు. పలు పరిశ్రమలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ సంస్థల్లో స్థానికులకే ఎక్కువ ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.. రాష్ట్రంలో గత ఏడాది విశాఖలో నిర్వహించిన ప్రపంచ పారిశ్రామిక సదస్సులో రూ. లక్షల కోట్లు పెట్టుబడికి పలు రాష్ట్రాల, దేశాల పారిశ్రామిక సంస్థలు ముందుకు రావడంతో పాటు పలు యూనిట్లుకు ఒప్పందాలు గ్రౌండింగ్ జరిగిందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి జరుగలేదంటున్న వారి విమర్శలు గట్టిగా తిప్పికొట్టాలన్నారు. పారిశ్రామిక అభివృద్ధిలో మనం సాధించిన విజయాలు విస్తృత స్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. గత ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటు విఫలమైంది. పారిశ్రామిక రంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. గత 56 నెలల పాలనా కాలంలో దగ్గరగ్గర ఆయా రంగాలో రమారమీ రూ., లక్ష కోట్లు పెట్టుబడులు వచ్చాయని పలు పరిశ్రమలు అందుబాటులోకి వచ్చాయన్నారు. వీటితో పాటుగా ఎనర్జీరంగం. ఆహారశుద్ధిరంగ, అతిద్యేయరంగం, పర్యాటకరంగాల్లో అనుహ్యంగా పెట్టుబడులు రావడం, ఆయా సంస్థలు అందుబాటులోకి జరిగిందన్నారు. ఆక్వారంగంలోను, వ్యవసాయరంగంలోను ప్రయోజనకరంగా సంబంధిత ఆధార పరిశ్రమలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఉద్యోగ అవకాశాలను యువతకు అందుబాటులోకి తీసుకుని రావడానికి అనుగుణంగా పారిశ్రామిక వ్యవస్థను ప్రోత్సహించాలన్నారు. పారిశ్రామిక అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకునేందుకు వీలుగా అధికారులకు సిఎం జగన్‌కీలక మార్గదర్శకాలు చేసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ పారిశ్రామికరంగంలో .సహజ వనరులను వినియోగించుకుంటూ ఎటువంటి సవాళ్ళనైనా స్వీకరించి ముందుకు వెళ్ళడానికి ప్రభుత్వం సన్నద్ధమై ఉంది. నైపుణ్య చేనేత కళాకారుల విలువ పెంచుతామని, మార్కెటింగ్, బ్రాండింగ్‌కు అవసరమైన సదుపాయాల కల్పనలో ప్రభుత్వం ముందుంటుందని, చేనేత రంగానికి ప్రభుత్వం అన్నివిధాల బాసటగా ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రా ≫7

## నేడు సిఎం జగన్ ఉరవకొండ పర్యటన

**విజయవాడ,జనవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్ అనంతరపురం జిల్లా ఉరవకొండ పర్యటన ఈ నెల 23న జరుగుతుంది. సీఎంవో కార్యాలయం ఈ షెడ్యూల్ ప్రకటించింది. వైఎస్సార్ ఆసరా నాలుగో విడత రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించి డ్వాక్రా సంఘాల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయనున్న సీఎం శ్రీ వైఎస్ జగన్. ఉదయం 8.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి ఉదవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి చేరుకుంటారు. అక్కడి నుంచి బహిరంగ సభా వేదిక వద్దకు చేరుకుని ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు.

# అంగన్వాడీల ఛలో విజయవాడ ఉద్రిక్తం



సోమవారం ధర్నాచౌక్‌వద్ద అంగన్‌వాడీకార్యకర్తలను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

- ధర్నాచౌక్‌వద్ద అడ్డుకొన్న పోలీసులు
- వందలాదిమంది అదుపులోకి
- అన్నీ పరిష్కరించాం, ఒక్క డిమాండ్‌కు గడువు అడిగాం: సజ్జల
- 24న రాష్ట్ర బంద్‌కు అంగన్‌వాడీల పిలుపు

**విజయవాడ,.జనవరి22,ప్రభాతవార్త ప్రతినిధి:** కనీస వేతన సదుపాయాన్ని పెంచాలంటూ అంగన్‌వాడీ కార్యకర్తలు ఇచ్చిన పిలుపు తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. సోమవారం వేకువ జామున(3గంటలు) కొంచెం ముందుగా విజయవాడ ధర్నా చౌక్‌లో నేటి చలో విజయవాడ(జగనన్నకు చెబుదాం) కార్యక్రమంలో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన అంగన్‌వాడీలను అక్కడి శిబిరాల్లో నిద్రిస్తుండగా పోలీసులు వారిని లేపి అదుపులోకి తీసుకున్నారు. వారు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నా, ప్రత్యేక వాహనాల్లో పోలీసు స్టేషన్‌కు తీసుకుని వెళ్ళారు. అక్కడ ఉన్న 20 బస్సులను సీజ్ చేసారు. ఈ సందర్భంలో ఇక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తమను తరలిస్తున్న పోలీసులతో అంగన్‌వాడీ కార్యకర్తలు తీవ్రవాగ్వాదానికి దిగారు. అయినప్పటికి పోలీసులు లెక్కచేయలేదు. ఏపీ వ్యాప్తంగా ≫7

విధులకు హాజరుకాని అంగన్వాడీల తొలగింపునకు నోటీసులు 7లో



14 లక్షల ఓటర్లకు సంబంధించి పార్టీ ఫిర్యాదులు, 5.6 లక్షల ఓట్లు తొలగింపు: ఏపి ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

## తుది జాబితాలో పెరిగిన ఓటర్లు

**విజయవాడ,జనవరి22, ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏపీ ఓటర్ల తుది జబితా విడుదలైంది. సోమవారం ఓటర్ల తుది జాబితాను ఎన్నికల సంఘం (ఎలక్షన్ కమీషన్) విడుదల చేసింది. సీఈఓఆంధ్ర ఎన్ఐసీ ఇన్ వెబ్‌సైట్‌లో ఫైనల్ ఎస్ఎస్ఆర్ 2024 పేరుతో తుది ఓటర్ల జాబితాను ఈసీ ప్రచురించింది. ముసాయిదా జాబితా కంటే తుది జాబితాలో ఓటర్లు సంఖ్య పెరిగిందని ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్‌కుమార్‌మీనా తెలిపారు. అక్టోబరు 27న జారీ చేసి ముసాయిదా జాబితా అనంతరం 5.8లక్షల మంది ఓటర్లు పెరిగారని పేర్కొన్నారు. యువ ఓటర్లు సైతం 5లక్షల మేర పెరిగారని వెల్లడించారు. సచివా ≫7

చేయబోయే పనిని గురించి తెలుసుకోవడమే వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడమే నైపుణ్యం, పూర్తి చేయడమే సామర్థ్యం.

-సెక్కర్

# పేదల బియ్యం 'పెద్దల'పాలు!

దారిద్ర్యరేఖకు దిగువన ఉండి ఆకలితో అలమటిస్తున్న పేదలకు కొంతలో కొంత సహకారం అందించి ఆదుకునే పవిత్ర ఆశయంతో ప్రవేశపెట్టిన ప్రజాపంపిణీ వ్యవస్థ రాజకీయ సుడిగుండంలో చిక్కుకొని కొట్టుమిట్టాడుతున్నది. మితిమీరిన రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రితపక్షపాతం, దళారుల ఆధిపత్యంతో పేదల కంటే పెద్దలకే ఈ వ్యవస్థ కల్పతరువుగా మారిందేమోననిపిస్తున్నది. ఆకలితో అల్లాడుతున్న అన్నార్తులకు వేలాది కోట్ల రూపాయల సబ్సిడీతో అందిస్తున్న బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఈ వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు ముఖ్యంగా ఓటర్లను ఆకర్షించేందుకు ఉపయోగించుకోవడం రోజురోజుకు పెరిగిపోతున్నది. అసలు వాస్తవంగా పేదలు ఎంత మంది ఉన్నారో అంతుబట్టకుండాపోతున్నది. ఈ పార్టీ, ఆపార్టీ అని తేడా లేకుండా అధికారంలో ఉన్నప్పుడు విచక్షణారహితంగా కేవలం రాజకీయ ప్రయోజనాల ఆశతో కార్డులనుపంపిణీ చేసి మొత్తం పౌరసరఫరాల వ్యవస్థనే అస్తవ్యస్తం చేస్తున్నారు. ఒకపక్క పేదల అభ్యున్నతికి సంక్షేమానికి వేలాది కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి వారిని దారిద్ర్యరేఖ నుంచి దాటించేందుకు ఎనలేని కృషి చేస్తున్నారు. అంకెలతోసహా గ్రామీణాభివృద్ధిశాఖ వివరిస్తుంటే మరొకపక్కరోజురోజుకు పెరిగిపోతున్న నిరుపేదలను ఆదుకునేందుకు తెల్లకార్డులు పెంచుకుంటూ పౌరసరఫరాల శాఖ ముందుకుపోతున్నది. రెండూ ప్రభుత్వశాఖలే. పరస్పర విరుద్ధమైన ఈ గణాంకాలను పరిశీలించే తీరిక,ఓపిక పాలక పెద్దలకు లేకపోవడంతో ఏది సత్యమో, ఏది అసత్యమో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని గ్రామాల్లో కుటుంబాల సంఖ్య కంటే తెల్లకార్డులే ఎక్కువ ఉంటున్నాయి. వాస్తవంగా పౌరసరఫరాల శాఖకు సుదీర్ఘచరిత్ర ఉంది.ఎంతోముందు చూపుతో పెద్దలు ఏర్పాటుచేసిన ఈవిభాగం 1946నుంచి 1952 వరకు అప్పటి హైదరాబాద్ రాష్ట్రంలో హైదరాబాద్ కమర్షియల్ కార్పొరేషన్‌గా పనిచేస్తుండేది.1952లో పౌరసరఫరాల శాఖ ఏర్పాటు అయినా 1958 జులై ఒకటో తేదీన ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖగా ఏర్పడింది. మొదట్లో ఈ శాఖ రెవెన్యూబోర్డులో భాగంగా ఉండేది. 1977లో రెవెన్యూబోర్డు రద్దు కావడంతో పౌరసరఫరాల శాఖకు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఆదిలో ఈశాఖ కేవలం రెగ్యులేటరీ శాఖగా ఉన్నా క్రమేపీ విస్తరించి కనీస మద్దతు ధరకింద ఆహార ధాన్యాల సేకరణ, సబ్సిడీ బియ్యం పథకాల పంపిణీ ధరల పర్యవేక్షణ, వినియోగదారుల వ్యవహారాలు తదితర కార్యక్రమాలు చేపట్టడంతో ఈ శాఖకు ప్రాముఖ్యత పెరిగింది. ప్రధానంగా రెండు రూపాయలకు కిలో బియ్యం ప్రవేశపెట్టిన తర్వాత ఎక్కడలేని ప్రాధాన్యత సంతరించుకున్నది. ప్రారంభంలో నాలుగు కోట్ల సబ్సిడీతో ఆరంభమైన ఈ పంపిణీ వ్యవస్థ ప్రస్తుతం దాదాపు మూడువేల ఐదువందల కోట్ల రూపాయలకుపైగా యేటా సబ్సిడీ రూపంలో వెచ్చిస్తున్నది. యేడాది యేడాదికి కార్డుల సంఖ్య పెరిగిపోతున్నది.అయితే ఇందులో దళారులది పైచేయిగా ఉందని ఏనాటి నుంచో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతినెలా పేదలకు పంపిణీ అవుతున్న 1.80లక్షల మెట్రిక్ టన్నుల బియ్యంలో అధికశాతం బియ్యం పక్కదారిపడుతున్నాయి. పిడిఎస్ బియ్యంలో నాణ్యత లోపించడం, ఉత్తరభారత దేశం నుంచి ఇక్కడికి తెప్పించిన దొడ్డుబియ్యం కావడంతో వినియోగదారులు అవి తినలేక ఎంతోకొంతకు అమ్ముకుంటున్నారు.ఈ బియ్యాన్ని దశలవారీగా ఒక వ్యూహం ప్రకారం దళారులు కిలో పది, పన్నెండు రూపాయలకు కొని తిరిగి మిల్లింగ్ చేయించి (పాలిష్) కిలో ముప్పై తొమ్మిది రూపాయల చొప్పున ప్రభుత్వానికి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అప్పగిస్తున్నారు. ఈ రీసైక్లింగ్‌లో కోట్లాది రూపాయలు గడించిన పెద్దలు ఎందరో ఉన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత ఈ వ్యవహారంపై దృష్టి సారించింది.సబ్సిడీ బియ్యాన్ని మిల్లర్లుగాని, ఇతరులు ఎవరైనా సేకరించి రీసైక్లింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి తీవ్రంగానే హెచ్చరించారు.అయినా తగ్గే సూచనలు ఏమీ కన్పించడం లేదు. అన్నింటికంటే ముందు అనర్హుల వద్ద ఉన్న కార్డులను ఏరివేయాల్సిన అవసరం ఉంది.ఈ ఏరివేత కార్యక్రమం గతంలో ఉన్న ప్రభుత్వాలు చేపట్టినా రాజకీయ ఒత్తిడిలతో ఓట్ల భయంతో మధ్యలో విరమించుకున్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో 90.14లక్షల ఆహార భద్రత కార్డులతో 2.83కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారు.వారికి ప్రతినెలా ఆరుకిలోల చొప్పున 1.8లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. అంటే దాదాపు నెలకు మూడువందల కోట్ల రూపాయలకుపైగా బియ్యానికి వెచ్చిస్తున్నారు. మరొకపక్క రోజురోజుకు పౌరసరఫరాల శాఖ అప్పుల ఊబిలోకూరుకుపోతున్నది.2014-15లో మూడు వందల ఎనభై కోట్ల రూపాయల బకాయిలున్న పౌరసరఫరాల కార్పొరేషన్ ఇప్పుడు పద్నాలుగువేల మూడు వందల యాభైనాలుగు కోట్లకు చేరుకున్నది. మరొకపక్క లక్షలాది మంది కొత్త తెల్లరేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అవన్నీ ఇస్తే కుటుంబాల కంటే ఈ తెల్లరేషన్ కార్డులే ఎక్కువ అవుతాయని అధికారవర్గాలే అభిప్రాయపడుతున్నాయి.మనది సంక్షేమ ప్రభుత్వం. నిరుపేదలకు చేయూత తనివ్వాల్సిందే. అందుతో మరో వాదనకు తావులేదు.కానీ ఆ పేరుతో అనర్హులకు కూడా ఈసబ్సిడీలు అందివ్వడం ఏ కోణంలో చూసినాన్యాయం కాదు. నిజమైన అర్హులైన పేదలకు నిర్దిష్టమైన అర్హతలు నిర్ణయించి వారందరికి తెల్ల కార్డులు ఇవ్వాల్సిందే. కానీ నిరుపేదల పేర్ల మీద పెద్దలు,దళారులు భోంచేయడం ఏ పరిస్థితిలోనూ అనుమతించకూడదు.

విజయం సాధించగలమనే విశ్వాసం ఉన్నవాళ్లు విజయం సాధించి తీరుతారు.



డబ్ల్యు.ఎమర్సన్

చెడును సహించి ఊరుకుంటే అది మొత్తం వ్యవస్థనే విషపూరితం చేస్తుంది.



నెహ్రూ

## ప్రజావాక్కు



### విద్య,వైద్యం మేనిఫెస్టోలో ఉంటేనే ఓటు!

మన స్వాతంత్ర్యభారతంలో ఇప్పుడు తక్షణం కావలసింది ఉచిత విద్య,వైద్యం. మాకు ఉచితంగా ఏ పథకాలు ఒద్దు నాయకుల్లారా. మేము చదువుకుంటాం , మాకు చక్కని వసతి కల్పించండి, మేము మా కాళ్ల మీద నిలబడతాం, మాకు పుస్తకాలు ఇవ్వండి,మేము ఈదేశానికి గర్వకారణం అవుతాం.మమ్మల్ని స్వేచ్ఛగా ఆలోచించే ప్రయోజకులను చేయండి.మాకు మంచి వైద్యంఅందించండి, మాకు ఆరోగ్యం ఇవ్వండి. మాకు నిజంగా ఉచితంగా ఇవ్వవలసినది విద్య,వైద్యం.ఇంకా మాకు చదువుకుతగ్గ ఉపాధి అవకాశాలు చూ పించండి. ఇంకేం వొద్దు. చదువుకొనలేక చాలా మంది చదవాలి అనిఉన్నా చదువుకు దూరంఅవుతున్నారు. మరి కొందరు చదువుకున్నా సరైన ఉపాధి లేక చదువట్లేదు. దయచేసి మీ మేనిఫెస్టోలో ఉచితంగా విద్యని చేర్చండి. వైద్యసదుపాయాలు లేక, కార్పొరేట్ ఫీజులు చెల్లించలేక చాలా మంది జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. విద్యవైద్యం మేనిఫెస్టోలో ఉంటేనే ఓటు.

-కొనసి వెంకట్ మణిధర్, నల్గొండ

### ఫలిస్తున్న పిఎం గతిశక్తి

నిజమే పిఎం గతిశక్తి ఫలితం ఇస్తున్నది. చిన్న చిన్న పట్టణాలకు విమానాశ్రయాలు తీసుకొనిరావడం అలాగే అతిపెద్ద సముద్ర వంతెనలు రూపకల్పన చేయడం పిఎం గతిశక్తి ఫలితమే.అంతేకాదు గంగావిలాస్ ద్వారా గంగ భగీరథ హుగ్లీ నదులమీద నదుల పర్యాటకానికి రూపకల్పన చేయడం పిఎం గతిశక్తిలో భాగంగానే చూడాలి. అంతేకాదు నదుల పర్యాటక అభివృద్ధిని 115 నది మార్గాల కోణంలో చూడడం కూడా పిఎం గతిశక్తిలో భాగంగానే చూడాలి. అయితే ఇది 2003లో అటల్ వాజపేయి వేసిన మార్గానికి కొనసాగింపుగానే దీనిని చూడాలి.

-భారత అవినాష్, జనగామ

### సొంత వైద్యం వద్దు

ఏ అనారోగ్యం వచ్చినా వైద్యుడికి చూపించుకోకుండా, మెడికల్ షాపులకి వెళ్లి, మందులు తెచ్చుకొని, సొంత వైద్యం కొంతమంది చేసుకుంటుంటే, సెల్‌లోవెతికి, మందులు తెచ్చుకొని, సొంతవైద్యం మరికొంతమంది చేసుకుంటున్నారు.ఈపనులుప్రమాదకరమైనవి.ఇలా యాంటి బయాటిక్స్ మందులు అతిగా వాడితే మూత్రపిండాల్లో రాళ్లుగామారడం,యూరిన్ ఇన్‌ఫెక్షన్‌కి దారితీస్తుంది.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### మేడారానికి జాతీయ హోదా కల్పించాలి

మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం 2008 నుంచే కోరుతుంది.ప్రతి జాతర సమయంలో ప్రతిపాదనలుకేంద్రప్రభుత్వానికి పంపిస్తున్నది.కేంద్రం మాత్రం ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదు. ప్రభుత్వం కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖకుపూర్తి వివరాలతోకూడిన నివేదిక సమర్పించింది. 2020 జాతర సమయంలో అమ్మవారి దర్శనానికి వచ్చిన అప్పటి కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అర్జున్ ముండాకు కూడా వినతులు సమర్పించారు. జాతీయ హోదా వస్తే కేంద్రం నుంచి నిధులు రావడమే కాకుండా దేశవ్యాప్తంగా గుర్తింపుతోపాటు పర్యాటక ప్రదేశంగా కూడా అభివృద్ధి చెందుతుంది. జాతీయహోదా వస్తే యునెస్కో గుర్తింపునకు అవకాశం ఉంటుంది. కోల్‌కతా దుర్గాపూజ ఎలాగైతే యునెస్కో గుర్తింపు పొందినట్లే మేడారం జాతరకు కూడా యునెస్కో వారసత్వ హోదా పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నాయి.

-పుల్లూరు వేణుగోపాల్, హైదరాబాద్

### వైద్యసౌకర్యాలు కల్పించాలి

సింగరేణి ఉద్యోగులు చావుతో సాహసం చేస్తూ దేశానికి విద్యుత్ శక్తి ఇంధనం సృష్టిస్తున్నారు. ఉద్యోగ విరమణ తర్వాత వారు మూసివేసిన గనులుగా ఎందుకు పనికిరాని వస్తువుగా శేష జీవితాన్ని అత్యంత దుర్భరంగా గడుపుతున్నారు. ఉచితంగా అపరిమితంగా వైద్యసౌకర్యాలు కల్పించాలని సింగరేణి యాజమాన్యానికి రాష్ట్రప్రభుత్వానికి ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించినా చెత్తబుట్టలో దాఖలు చేస్తున్నారు. ఒక్కసారి కూడా వారి సమస్యలపై స్పందించడం లేదు. కనీసం చర్చలకు కూడా పిలవడం లేదు. జాతీయ కార్మిక సంఘాలు ఈ విషయమై యాజమాన్యంతో సంప్రదింపులు జరిపినట్టు కనిపించదు. ఉచిత అపరిమిత కార్పొరేట్ వైద్యసౌకర్యాలు కల్పించాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు

తెలంగాణ రాష్ట్ర సాధనకోసం అలుపెరగని పోరాటం చేసి 2001 నుండి2014వరకు అనేక పోరాటాలుచేసి పోలీసు కేసులు, బైండోవర్ కేసులు నమోదైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి మండల స్థాయిలోనూ, జిల్లాస్థాయిలోను, రాష్ట్రస్థాయిలోనూ ఉన్న నామినేటెడ్ పదవులలో తెలంగాణ ఉద్యమకారులకు అందులో ఎస్సీ ఎస్టీ బిసి వికలాంగులకు విద్యావంతులకు అవకాశాలు కల్పించాలి. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ.

-రాపాక రవీందర్, జనగాం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రజలు మెచ్చే పాలన సాగాలి

**ప్రజలకు నచ్చే కొన్ని విషయాలను కెసిఆర్ నాయకత్వం పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల అధికారాన్ని కోల్పోవల్సి వచ్చింది. దానిని దృష్టిలో పెట్టుకొనే రేవంత్ ప్రభుత్వం పాలన సాగించాలి. ఏదో సినిమాలో చెప్పినట్లు ప్రజలు మెచ్చిందే ఇవ్వాలి. పరిపాలన అయినా, సౌకర్యాలైనా, మరేదైనా సరే కాలానుగుణంగా మార్పులు, చేర్పులు చేరుస్తూ జనరంజకంగా పాలన ఉండేట్లు చూసుకోవడం అధికారంలో ఉన్న పార్టీ నిరంతరం చేయాల్సిన పని. అహం ఏమాత్రం కనపర్చినా, ఎంతమంచి పాలన ఇచ్చినా ప్రజలు మెచ్చరు. ప్రజలకు కావల్సింది ఒక రకంగా తమ పట్ల విధేయత. ఇబ్బందికరంగా ఈ భావన ఉండొచ్చు కానీ ప్రజలు ఈ ప్రభుత్వం నేను ఎన్నుకున్నది, నాకోసం ఉన్నది, నా చెప్పుచేతల్లో ఉండాలి అని బలంగా కోరుకుంటారు. ప్రజాసేవకులుగా పాలనలోకి ప్రతినిధులు ఉండక తప్పదు.**



రావులపాటి సీతారాంరావు

రెండువేల ఇరవై నాలుగు సంవత్సరంలో మనదేశంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలు బలమైన పాలక పక్షం, బలమైన ప్రతిపక్షాలకు ప్రాణప్రతిష్ఠ కావిస్తాయో లేదో చూడాలి. ప్రజాస్వామ్యం అప్పుడే అంటే రెండు పక్షాలు బలంగా ఉంటేనేబతికి బట్టకడుతుంది. ఈ మధ్యకాలంలో బలమైన పాలకపక్షం, బలహీనమైన ప్రతిపక్షం ఉండటంచేత ఏకపక్షంగా పాలన సాగింది. కొన్ని రోజుల క్రితం వరకూ ప్రధాన మంత్రి మోడీకి సరితూగ గల నాయకుడు అవతలవైపు నుంచి ఎప్పుడు ఉద్భవిస్తాడా అని ప్రజాస్వామ్యవాదులు ఎదురు చూడటంతోనే సరిపోయింది. రాహుల్ గాంధీకి ఆ సత్తాలేకపోవచ్చు.అన్ని కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల వరకూ అనుకున్నారు. కాంగ్రెసు పార్టీ బలహీనపడింది. ఉద్దండులైన నాయకులు అప్పటిదాకా పదవులు అనుభవించి తెప్పతగలేసి తీరం చేరే నావఎక్కేశారు. రాహుల్ గాంధీ జోడో యాత్రతో కాంగ్రెసు పార్టీ జూలు విదిలించుకున్న సూచనలు కనపడ్డాయి. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు కాంగ్రెసుకు తొడకట్టి సవాలుచేసే పరిస్థితిని కల్పించాయి. సినిమా ఉత్కంఠ భరితంగా నడుస్తున్న సమయంలో తెలంగాణలో అనుకోని రీతిలో కాంగ్రెసు పార్టీ జెండా ఎగురవేసింది. కాని మిగతా మూడు రాష్ట్రాలలో చతికిలబడటంతో మోడీ బిజెపి 'ఎగరకు ఎగరకు కోడిపిల్లా -ఎన్నాళ్లకైనా బిసిమిల్లా' అని ప్రతిపక్షాలను పరిహసించే స్థితిలో ఉన్నప్పుడు సినిమా క్లైమాక్స్‌కు చేరుకుంది. రాహుల్ గాంధీలో ఉన్న ఒక మంచి లక్షణం ఏమిటంటే ఓటమిని కూడా స్వీకరించి కృంగిపోని మనస్తత్వాన్ని బయటకు కనపర్చటం. మళ్లీజోడో యాత్ర మణిపూర్‌లో 'భారత్ జోడో న్యాయ యాత్ర'గా ప్రారంభించారు. మణిపూర్‌లో ప్రారంభించిన ఒక సంకేతాన్ని దేశానికి కాంగ్రెస్ రాహుల్ ద్వారా ఇవ్వగలిగింది. మొదటి యాత్ర ముఖ్యోద్దేశ్యం 'సామరస్యం' అయితే రెండో యాత్రన్యాయం కోసం అన్న సందేశాన్ని ఇవ్వడానికి అని చెప్తున్నారు. మహారాష్ట్రలో (ముంబయి)మార్చి 20 నాటికి 6,713 కిలోమీటర్ల 15 రాష్ట్రాలను చుట్టేసి యాత్ర పూర్తి చేసినట్లవుతుంది. ఈసారి కొన్ని కిలోమీటర్లు ప్రజలతో నడిచి మమేకం కావటం,మిగతాదూరం బస్సుద్వారా కవర్ చేయటంగా రాహుల్ ఈ యాత్రను ప్రారంభించారు. మొదట నార్త్ ఈస్ట్ ప్రాంతాలు, తర్వాత అస్సాం (900 కి.మీ) బెంగాల్ రాష్ట్రాలతో పాటు ఉత్తరప్రదేశ్ కూడా ఈ యాత్రలో ఉన్నాయి.కాంగ్రెసు విజయం ప్రస్తుతానికి సదూరాన కూడా కానరావటం లేదు. కారణాలు అనేకంఉన్నాయి.'ఇండియా' పేరుతో కొన్ని విపక్ష పార్టీలు కూటమిగా ఏర్పడ్డ లుకలుకలు అంతే ఉన్నాయి. ఎవరికి వారు బలవంతులమని అనుకోవటం వల్లనే పార్టీల మధ్య సఖ్యత సద్భావన కొరబడ్డాయి.లక్ష్యం ఏమిటో తెలుసు కానీ ఆ లక్ష్యం చేరుకోవడానికి కావల్సిన సహనం, సంయమనం, కలుపుకొనే తత్వం లేకపోవడంతోపాటు వ్యక్తుల మధ్య ఉన్న మనస్పర్థలు లక్ష్యాన్ని మరింత దుర్లభం చేసే విధంగా ఇండియా కూటమి అడుగులువేస్తున్నదా అని అనిపిస్తున్నది. నార్త్ ఈస్ట్ ప్రాంతంలో బిజెపి మిత్రపక్షాలు బలపడ్డాయి. ఒకప్పటి కాంగ్రెసు కంచుకోట ప్రస్తుతం చేజారిపోయింది. రాహుల్‌యాత్ర ఎంతవరకు బలాన్ని చేకూరుస్తుందో ఇప్పుడే చెప్పటం కష్టం. అస్సాంలో 15 సంవత్సరాల అప్రతిహత కాంగ్రెసు పాలన 2016లో బిజెపి మిత్రపక్షాలు విజయ దుందుభి మ్రోగించడంతో ముగిసింది. యు.పిలో చేజారిన బలహీన వర్గాలను, తిరిగి యాత్ర ద్వారా తిప్పుకోగలుగుతే కొంతలో కొంత కాంగ్రెసుకు మిత్రపక్షాలకూ మేలు చేకూరుతుంది. అమేథిలో ఓడిపోయిన రాహుల్ ఎంతవరకు



ప్రజలను తిప్పుకోగలడో వేచి చూడాలి. యు.పిలోనే కాదు దేశమంతటా శ్రీరాముని జపమే వినిపిస్తున్నది. జనవరి 22న బాలరాముని ప్రతిష్ఠా కార్యక్రమానికి తలంబ్రాల సేకరణ కొత్త ఊపును బిజెపికి ఎలక్షన్ల ముందు ప్రసాదించినట్లయింది. నిజానికి విపక్షాలు బిజెపి కావాలనే ఈ కార్యక్రమం ఎన్నికల కోసం ముందుకు తెచ్చిందనే వాదనను వినిపిస్తున్నాయి.కానీ దేవుని భజనముందు అయోధ్య రామ మందిరం నిర్మాణం ముందు ఆ వాదన ప్రజల చెవులలో దూరుతున్న దాఖలాలులేవు. మతం, మత్తుమందు కంటే ఎక్కువ 'కిక్' ఇస్తుందన్న సత్యాన్ని ఎవరూ కాదనలేరు. 'కులగణన' చేయాలనే వాదనను రాహుల్ బలంగా ఈ ప్రాంతాలలో సామాజిక న్యాయం కోసం ఎలుగెత్తి చెబుతున్నారు. దీనిని ప్రజలు పట్టించుకొని బలపరుస్తే సామాజికపరంగా కాంగ్రెసుకూ మిత్రపక్షాలకూ లాభం చేకూరే అవకాశంలేకపోలేదు. ఇందిరాగాంధీ పాలనలో మైనార్టీలు, బలహీన వర్గాలతో పాటు కొన్ని ఫార్వర్డ్‌కులాలు ఏకతాటిపై సామాజికన్యాయం పేరుతో రాగలుగుతే రాహుల్‌కూ, కాంగ్రెసు కూటమికీ అవకాశాలు మెరుగుపడ్డాయి. ఎంతవరకు ఇది సాధ్యమవుతుంది అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇండియా కూటమి దేశంలోని ఇన్‌ఫ్లేషన్, నిరుద్యోగం బలహీన వర్గాల పట్ల నిరాదరణ లాంటి సమస్యలను ప్రజల దృష్టికి బలంగా తీసుకొని వెళ్లగలిగితే కొంతలో కొంత బలాన్ని పుంజుకోగలదు. అయితే ఈ యాత్ర కేవలం ప్రజలలో చైతన్యం కలిగించడానికి సమస్యల పట్ల ఆలోచనలు ప్రేరేపించడానికి మాత్రమే. ఓట్ల కోసంకాదు అన్న భావనతో రాహుల్ ప్రజలలోకి వెళ్లాలని భావిస్తున్నట్లుంది. సైద్ధాంతిక దృక్పథాలు మంచివే కానీ, ఓటర్లు పీఠం ఎక్కిస్తే తప్ప సిద్ధాంతాలు ఆచరణకు నోచుకోవు. అలాంటి దృక్పథంతో కాంగ్రెసు పని చేయాల్సిన అవశ్యకత ఉంది.ఎలక్షన్లలో బలమైన నాయకులను ఏరికోరి పోటీకి పెట్టి గెలిపించగలుగుతేనే ఏ పార్టీ అయినా పదికాలాలపాటు మన గలుగుతుంది. కొన్నాళ్ల పాటు అధికారంలో మరికొన్నాళ్ల ప్రతిపక్షంగా ఉండటం ప్రతిపార్టీకి కాలమే ఏర్పరుస్తుంది. ప్రజాస్వామ్యంలో రెండు కానీ అంతకు మించికానీ బలమైన పార్టీలు ఉంటేనే ప్రజల అవసరాల కనుగుణంగా ఎంపిక చేసుకోగలుగుతారు. నిజానికి బిజెపి కూటమి(ఎన్‌డియే)ని బలహీనపరిచి కాంగ్రెసును గద్దెనెక్కించాలని ఏ ఓటరూ కోరుకోడు. అతనికి రావల్సింది ఒకే పార్టీ ఎక్కువ కాలం అధికారంలో ఉంటే అవసరాలకు తగ్గ ప్రభుత్వాన్ని అనేక కారణాల వల్ల ఇవ్వడం కష్టం. అధికార పార్టీ బలం తగ్గినప్పుడు మరో పార్టీ అందుబాటులో ఉండాలి. అలాంటిదే ప్రజలు కోరుకుంటారు. ఒక విధంగా రాహుల్ మొదటి జోడోయాత్ర తెలంగాణలో ఆశ్చర్యపరిచే ఫలితాన్ని ఇచ్చింది. అంతమాత్రాన బి.ఆర్.యస్ కెసిఆర్ నాయకత్వంలో మంచి పాలనను అందివ్వలేదని అనలేం. పదేళ్ల మెచ్చిన పాలనకు గీటురాయిగా అనుకోవచ్చు. ప్రజలకు నచ్చే కొన్ని విషయాలను కెసిఆర్ నాయకత్వం పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల, అధికారాన్ని కోల్పోవల్సి వచ్చింది. దానిని దృష్టిలో పెట్టుకొనే రేవంత్ ప్రభుత్వం పాలన సాగించాలి. ఏదో సినిమాలో చెప్పినట్లు ప్రజలు మెచ్చిందే ఇవ్వాలి. పరిపాలన అయినా, సౌకర్యాలైనా, మరేదైనా సరే కాలానుగుణంగా మార్పులు, చేర్పులు చేరుస్తూ జనరంజకంగా పాలన ఉండేట్లు చూసుకోవడం అధికారంలో ఉన్నపార్టీ నిరంతరం చేయాల్సిన పని. అహం ఏమాత్రం కనపర్చినా, ఎంతమంచి పాలన ఇచ్చినా ప్రజలు మెచ్చరు. ప్రజలకు కావల్సింది ఒక రకంగా తమ పట్ల విధేయత. ఇబ్బందికరంగా ఈ భావన ఉండొచ్చు కానీ ప్రజలు ఈ ప్రభుత్వం నేను ఎన్నుకున్నది, నాకోసం ఉన్నది, నా చెప్పుచేతల్లో ఉండాలి అని బలంగా కోరుకుంటారు. ప్రజా సేవకులుగా పాలనలోకి ప్రతినిధులు ఉండక తప్పదు.మోడీ ప్రభుత్వం ఎన్ని విధాలుగా ప్రజలను ఆకర్షించాలని చూసినా, విధేయత తక్కువవుతుందని ప్రజలు అనుకున్ననాడు మోడీ ప్రభుత్వమే కాదు ఏ ప్రభుత్వమైనా మనగలగటం కష్టం. ●

# ప్రపంచానికి నూతన సవాల్‌గా శరణార్థులు!

ఐ.ప్రసాదరావు

ప్రస్తుత ప్రపంచానికి నూతన సవాల్‌గా శరణార్థులు మారుతున్నారు. 2010 నుంచి ప్రపంచవ్యాప్తంగా మంగోలియా నుండి మెక్సికోవరకూ, ఐస్‌లాండ్ నుంచి సౌత్ ఆఫ్రికా వరకూ వాతావరణ శరణార్థులు పెరుగుతూపలుదేశాల్లో నూతన సమస్యలకు కారణం అవుతున్నారని తెలుస్తోంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలకు సంబంధించి, అవిద్య, అనారోగ్యం, పోషకాహారం, ప్రాదేశిక సమగ్రతకు రకరకాల వివక్షతలకు, పేదరికం, మానవ హక్కుల సమస్యలకు ఈ వాతావరణ శరణార్థులు కారణం అవుతున్నారు. ఏప్రిల్ 2021 ఐక్యరాజ్యసమితి శరణార్థుల కమిషనర్ డేటా ప్రకారం 2010 నుంచి 21.5 మిలియన్ల మంది వాతావరణ శరణార్థులుగా మారినట్లు చెబుతున్నారు. ఆస్ట్రేలియాకు చెందిన 'ఇన్సిస్ట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పీస్ అంచనా 2018 ప్రకారం2030 నాటికి 1.2 బిలియన్ల మంది శరణార్థులుగా మారే అవకాశం ఉందని తెలిపారు. దీనిని బట్టి భవిష్యత్తులో ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన సమస్యగా శరణార్థులు మారుతున్నారు.ప్రపంచ దేశాలు ఈ సమస్య పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపట్టాలి. ఈ సమస్యను ముందుగా అంచనా వేసిన ఐక్యరాజ్యసమితి 'గ్లోబల్ కాంపాక్ట్ అన్ సేఫ్' అనే ఫ్లాట్‌ఫాం ఏర్పాటు చేసి, సుమారు 130దేశాల్లో వాతావరణ శరణార్థులు నిమిత్తం బ్రాంచీలు ఏర్పాటు చేసింది.2026 నాటికి శరణార్థులు ఎక్కువగా మారుతున్న 22దేశాలపై ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తుంది. అమెరికా, మెక్సికో మధ్య ఎక్కువగా శరణార్థులు మారుతున్నారు. వేల సంఖ్యలో మెక్సికో నుంచి అమెరికాకు గత కొన్ని సంవత్సరాలుగా వలసలు ఎక్కువగా ఉంటున్నాయి. సెంట్రల్ అమెరికా నుంచి అమెరికా దేశానికి ఒక్క 2022లోనే 2,50,000 మంది వలసబాట పట్టినట్లు గణాంకాలు చెబుతున్నాయి. 'డేరియన్ గ్యాప్' ఈ వలసలకు పెద్ద ఉదాహరణగా చెప్పవచ్చు. ఇటీవల కాలంలో ముఖ్యంగా కొవిడ్-19 అనంతరం శ్రీలంక, మాల్దీవులు, ఫిజి నుంచి ఇతర దేశాలకు వలసలు పెరిగాయి. ఈ వలసలకు వాతావరణం మార్పులు తుఫాన్లు, వరదలు, కరవులు, భూకంపాలు అగ్ని పర్వతాలు విస్ఫోటనం, అడవులు, తగలుబడుట, కొండలు గుట్టలు విరిగిపడుట, మంచు తుఫాన్లు,హరికేన్లు, ఎడారీకరణ, భూతాపం, సునామీలు వంటి ప్రకృతి విపత్తులే కారణం కాకుండా మానవతప్పిదాలు కూడా ప్రధానపాత్ర పోషిస్తున్నాయి. యుద్ధాలు, వివక్షతలు, అసమానతలు, గ్లోబల్ వార్మింగ్ వంటివి కూడా శరణార్థులుగా మారడానికి కారణం అవుతున్నాయి. ముఖ్యంగా వాతావరణం మార్పులను అదుపు చేయాలి. కాప్ సదస్సుల్లో తీసుకున్న నిర్ణయాలు అన్ని దేశాలూ తు.చ తప్పకుండా అమలు చేయాలి. ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు కార్బన ఉద్గారాలు అదుపుకు చర్యలు చేపట్టాలి. అడవుల నరికివేత ఆపాలి. ముఖ్యంగా ఆధునీకరణ పేరుతో జరుగుతున్న ప్రకృతి వనరుల ధ్వంసం ప్రపంచంలో ఉన్న అన్నిదేశాలు యుద్ధ ప్రాతిపదికన నియంత్రించకపోతే భవిష్యత్తులో ఈ భూమి మీద మనుషులే కాదు ఏరకమైన జంతు జాలం మనజాలదని అందరూ గ్రహించాలి. ●

# గుదిబండగా మారిన పంచాయతుల నిర్వహణ!



మన్నారం నాగరాజు

స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా గ్రామాల పరిస్థితి ఇంకా మారలేదు. వివిధ రూపాల్లో ఎన్నో వేల కోట్లు ఖర్చు పెట్టినప్పటికీ ఫలితం కానరావడం లేదు. గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్టవేసి ఉన్నాయి. ఎవరికి వారు బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు.ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలను బాగు చేసుకునే పద్ధతి రావడం లేదు. ఈ పరిస్థితిలో గుణాత్మక మార్పురావాలి.కొత్త పంచాయతీరాజ్ చట్టాలు వచ్చినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా మారింది. గ్రామాల్లో గుణాత్మక మార్పు రావడం లేదు.అంతారాజకీయం.అధికార ప్రభుత్వాలు,పార్టీల కుమ్ములాటల్లో గ్రామస్వరాజ్యం సుసాధ్యంగా మారుతుంది. గ్రామ స్వరాజ్యం పేరుతో భారతదేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రం రాజస్థాన్ కాగా 1959 నవంబరు 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, దేశంలోనే రెండవదిగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, షాద్‌నగర్‌లో ప్రారంభమైంది.తెలంగాణలో మొత్తం 12,769గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రతి గ్రామ పంచాయతీలో సర్పంచ్‌తో కలిపి కనిష్టంగా 5, గరిష్టంగా 21 మంది వరకు సభ్యులు ఉంటారు. వార్డుల విభజన గ్రామ జనాభాను బట్టి కింది విధంగా ఉంటుంది. కనిష్టంగా 300 మంది గ్రామ ప్రజలు ఉంటే5వార్డులు, గరిష్టంగా 15వేల మంది గ్రామప్రజలు ఉంటే 21వార్డులుగా గ్రామపంచాయతీలు ఉన్నాయి.గ్రామంలో వీధి దీపాలఏర్పాటు,నిర్వహణ, గ్రామీణ విద్యుదీకరణ, ఆరోగ్యం, పారిశుధ్యం, అంటువ్యాధుల నివారణ చర్యలు, వైద్యశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామ ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ, జనన,మరణాల నమోదు. పరిధిలోని మార్కెట్ల నిర్వహణ,తాగునీరు సరఫరా,రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిన విధుల నిర్వహణ, భూమిశిస్తు వసూలు, ప్రాథమిక పాఠశాలల స్థాపన, నిర్వహణ,గ్రంథాలయాల ఏర్పాటు, వాటి నిర్వహణ జరుగుతుంటుంది. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి, ప్రజల భాగస్వామ్యంతో పచ్చదనం,పరిశుభ్రత పెంచే కార్యక్రమం ప్రజలకు సుపరిపాలన అందించటమే ధ్యేయంగా గ్రామపంచాయతీలు నడుస్తున్నాయి. గ్రామానికి సర్పంచు అయితే చాలు. గ్రామంలో ఉండే ప్రతి సమస్య పరిష్కరించి తీరాలి. మంచినీరు, విద్యుత్, మురికి కాల్వలు, సిసిరోడ్లు, గ్రామాభివృద్ధి అంటూ ప్రతి గ్రామపంచాయతీలో సమస్యలు కోకొల్లలు. ఎక్కడైనా ఒక సదుపాయం కావాలి అంటే భూమి, డబ్బూ కావాలి. కానీ తెలంగాణలో అలా లేదు. నెలలో శ్మశాన వాటిక నిర్మించాలి.లేదంటే డంపింగ్ యార్డు పెట్టాలి. గ్రామానికి చెందిన ఖాళీ భూములు ఎక్కడ ఉన్నాయో రెవెన్యూవారు చెప్పరు. మరి ఆ స్థలాలు సర్పంచ్‌లు ఎక్కడి నుంచి తేవాలి?ఏదైనా ఖాళీస్థలం చూస్తేదాని రికార్డు సంగతి తెలీదు. కొన్నిసందర్భాల్లో చుట్టుపక్కల వాళ్లు ఒప్పుకోరు.అదో సమస్య. దీనికి మించిన సమస్య టార్గెట్లు. అవి పూర్తిచేయడానికి అప్పోసొప్పో చేసి ఖర్చుపెడుతున్నారు.కానీ ఆ నిధులు విడుదల కావు. వడ్డీలకు తెచ్చి ఖర్చుచేసి చివరకు ఆత్మహత్యకు కూడా పాల్పడే సందర్భం వస్తుంది అని తెలంగాణ సర్పంచ్‌ల సంఘం ఆరోపిస్తుంది. సర్పంచ్‌లను



ప్రధానంగా వేధిస్తోన్న సమస్యల్లో హరితహారం నర్సరీలు నిర్వహించడం ఒకటి. దానికి స్థలాలు వెతకాలి. మొక్కలు పెంచాలి. అదే సమయంలో తెలంగాణలో హరితహారం సర్పంచులకు గుదిబండలా మారుతున్నాయి. గ్రామాల్లో హరితహారం కింద నాటినమొక్కల్లో 85శాతం బతకపోయినా సర్పంచ్‌లనే బాధ్యులు చేస్తున్నారు. ఇదికాక డంపింగు యార్డులకు స్థలాలు వెతకడం. ఈ మూడు సర్పంచ్‌లకు భారం అవుతున్నాయి. కొత్తగా వచ్చిన 2018 చట్టం ఎలా ఉందంటే గ్రామంలో పన్నులు వసూలుకాకపోయినా సర్పంచ్‌నే బాధ్యుడిని చేస్తున్నారు.200ఓటర్లు,300జనాభా ఉన్న పెల్లలను కూడా పంచాయతీలు చేశారు. ఆ పంచాయతీ యేడాది మొత్తం ఆదాయం కలిపినా రానంత డబ్బును, ఆ పంచాయతీ అభివృద్ధి కోసమని సర్పంచ్ ఎక్కడి నుంచి తెస్తాడు?వీధిదీపాల (స్ట్రీట్ లైట్స్)కి కరెంటు బిల్లులు కూడా కట్టుకోలేని పంచాయతీలు లక్షల రూపాయలు పెట్టి స్థలాలు కొనలేవు. అసలు స్థల సేకరణ రెవెన్యూ పనిఅయితే సర్పంచ్‌ని వేధిస్తున్నారు. ఈ కొత్తపద్ధతివల్ల కొత్తగా సర్పంచ్‌లుగా ఎన్నికై, ఆర్థికంగా బలం లేని దళితులు, పేదలు, మహిళా రెవెన్యూ పనిఅయితే సర్పంచ్‌ని వేధిస్తున్నారు.ఈకొత్త పద్ధతి వల్ల కొత్తగా సర్పంచ్‌లుగా ఎన్నికై, ఆర్థికంగా బలం లేని దళితులు, పేదలు,మహిళా సర్పంచ్‌లే ఇబ్బంది పడుతున్నారు.2018 చట్టం వారికి అధికారాలు ఇవ్వకుండా బాధ్యతలనే ఇచ్చిందనే అభిప్రాయం వ్యక్తంఅవుతుంది. ఇదే విషయాన్ని సర్పంచులు రాష్ట్రంలోని మండలవారిగా సర్వసభ్య సమావేశాలలో తమ ఇబ్బందులను ఎంపిడివోల ముందు వెళ్లగక్కుతుంటారు.బిల్లులురాక నానాఇబ్బందులు పడుతున్న సర్పంచులు తమ గోడు వెళ్లబోసుకుంటారు. గ్రామాలను అభివృద్ధిచేస్తే తమకు ఇప్పటివరకు బిల్లురాలేదని అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము అప్పు తెచ్చి అభివృద్ధి చేశామని, ఇక తమవల్ల కాదని, ఆత్మహత్యలే శరణ్యమని అధికారులకు నైరాశ్యంతో చెపుతున్నారు. సర్పంచ్‌ల ఫోరం రెండు చేతులు జోడించి సర్పంచులు తరపున వేడుకున్న సందర్భాలు కోకొల్లలు. అధికారంలో ఉన్నామని చెప్పుకోవడమే తప్ప సర్పంచులకు అభివృద్ధిచేసిన డబ్బులు ఇప్పటివరకు రావడంలేదని వాపోతున్నారు.ఆర్థిక ఇబ్బందులు, బిల్లులు రాక అప్పులకు వడ్డీ కట్టుకోలేక, సర్పంచులు తమ భార్యలపై ఉన్న నగలు,ఉపాధిహామీ పనికిపోతున్నారు. హైదరాబాద్‌లో వాచ్మెన్ డ్యూటీలు చేస్తున్నారంటే గత ప్రభుత్వం చేసిన వాగ్దానాలు బిల్లులు లేకపోవడమే కారణం కాదా! తమ తోటిసర్పంచు ఆత్మహత్యకు పాల్పడితే సర్పంచ్ ఫోరం దహన సంస్కారాలకు సాయం చేయాల్సిన పరిస్థితి రావడం సర్పంచుల దీనావస్తను బయటపెడుతుంది.గతంలో అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ పార్టీ కూడా బిల్లులు రాక ఎవరికీ చెప్పుకోలేక కుమిలి చస్తున్నామని, పేరుకుమాత్రమే సర్పంచ్ అనే ఆవేదన వందలాది సర్పంచుల్లో వ్యక్తమవుతుంది.కారుపై సర్పంచ్‌అని రాసుకుని తెల్లబట్టలు వేసుకుని తిరిగితే సర్పంచ్‌ల వద్ద ఎన్నో డబ్బులు ఉన్నాయని ప్రజలు అనుకుంటున్నారని, కానీ లోపల అప్పులు బయట గొప్పలతో తిరుగుతున్న విషయం చాలామందికి తెలియదని వాపోతున్నారు.తెలంగాణలో 4,745గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలను నిర్మిస్తామని గతప్రభుత్వంప్రకటించింది. రాష్ట్రంలోని 12,769 పంచాయతీలలో భవనాలులేని పంచాయతీ తండాలు, 1,097ఉండగా ఏజెన్సీప్రాంతాల్లో 688 ఉన్నాయి. అలాగే మైదాన ప్రాంత గ్రామపంచాయతీల్లో 2960 పంచాయతీలకు భవనాలు లేవు. దీంతో మొత్తం 4,745 రాష్ట్రంలో 119 అసెంబ్లీ, 17 లోక్‌సభ స్థానాలు భవితవ్యం 12769 గ్రామ పంచాయతీలపై ఆధారపడి ఉంది. గ్రామాధికారాలను సర్పంచులకు ఇవ్వకపోతే, అభివృద్ధికి నిధులు, ప్రజలకు చేరువకాకపోతే ఎంతటిబడానేతనైనా చివరకు గ్రామాల ఆగ్రహంలో కాలగర్భంలోకలిసిపోవాల్సిందే. ఇదిరాష్ట్ర రాజకీయనగ్నసత్యం. మరి అధికారనాయకులకు ప్రభుత్వానికి అర్థమైతే గ్రామస్వరాజ్యం సాధించటం సునాయసమే. ●



# చూచువారలకు చూడ ముచ్చటగ..అయోధ్య

## రామకథే మనకు స్ఫూర్తి: ప్రధాని మోడీ



**అయోధ్య, జనవరి 22:** అంగరంగ వైభవంగా జరిగిన బాలరాముని ప్రాణప్రతిష్ట అనంతరం జరిగిన సభలో ప్రసంగించిన మోడీ ఉద్విఘ్నభరితం అయ్యారు. తన ప్రసంగంలో రామాయణ ఇతివృత్తంలోని ప్రధాన అంశాలను కూడా ప్రస్తావించారు. భక్తశబరి, తీరప్రాంత రాజు గుహుడు, పక్షిరాజం జటాయువుల సాయాన్ని ప్రస్తావించారు. అలాగే ఉడుత వారధి నిర్మాణంలో అందించిన సేవలను గుర్తుచేస్తూ వీరందరి స్ఫూర్తితోనే నవభారత నిర్మాణానికి అందరూ నడుం బిగించాలన్నారు. శబరి శ్రీరాముని అపరభక్తురాలు అని మాతంగ ఆశ్రమంలో ఆదివాశిమహిళ శబరిచేరి ఏరోజైనా రాముడు తన వదనదకు వస్తాడని రామజపంచేస్తూ కొన్నేళ్లు ఎదురుచూసిందని, సీతాపతికోసం వేకువజామునే ఆశ్రమాన్ని శుభ్రంచేసేదని గుర్తుచేసారు. ఆమె నిరీక్షణ ఫలించి వనవాసంలోఉన్న సీతాలక్ష్మణ సమేత శ్రీరాముడు ఆమె ఆశ్రమానికి విచ్చేసారు. దీనితో శబరి ఆనందానికి అవధుల్లేకుండాపోయాయి. తనరాముడికోసం తెచ్చిన పండ్లు రుచిచూసి ఇచ్చింది. ఎంగిలిచేసినా శ్రీరాముడు వాటిని స్వీకరించాడని, అంతటి మహాభక్తురాలు శబరిని ప్రతి భారతీయుడు ఆదర్శంగా తీసుకోవాలన్నారు .ఏరోజుకైనా తాను కొలిచేభగవంతుడు వస్తాడన్న విశ్వాసం తరహాలోనే గొప్ప నవీనభారతావని ఏర్పడుతుందన్న నమ్మకంప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు.వృత్తిరీత్యా వేటగాడైన గుహుడి గురించి కూడాప్రస్తావించారు. నదీతీరప్రాంతానికి గుహుడు రాజు అని తన రాజ్యంలోకి ప్రవేశించిన సీతారామలక్ష్మణు లకు ఆతిథ్యంఇచ్చి వారిని నది దాటించడంలో సాయపడ్డాడన్నారు. అలాంటి పరోపకారిని రాముడు తన జీవితాంతం గుర్తుంచుకున్నాడ న్నారు. వారి స్నేహం ప్రస్తావిస్తూ భారతీయులందరిమధ్య ఈ స్నేహ బంధం ఉండాలన్నారు. అలాగే ఓపక్క రావణ లంకకు వెళ్లేందుకు వానరాలన్ని వారధిని నిర్మిస్తుంటే ఒక చిన్న ఉడుత కూడా తన వంతు సాయంగా చిన్న గులకరాళ్లు ఇసుకను వారదిపై వేసిందని, ఉడత సాయాన్ని వానరాలు వెక్కిరించినా బలవంతుడయినా, బలహీను డయినా వారు చేస్తున్న సాయం మాత్రమే గుర్తించాలని రాముడు ఉపదేశించాడు. అప్పుడే ఉడత వెన్నును చేతితో నిమిరాడని, అందు వల్లనే ఉడత వీపుభాగంలో చారలు ఏర్పడ్డాయని చెపుతా రన్నారు. చిన్నదా పెద్దదా అనిచూడకుండా భారత్‌ను ఉన్నతస్థానంలో నిలబెట్టేందుకు తనవంతుగా ఏంచేయగలమో అదేచేయాలని దేశప్రజలకు విజ్ఞప్తిచేసారు.తాను ఓటమి చెందుతానని తెలిసినాకూడా శ్రీరామునికోసం పక్షిరాజం జటాయువు ప్రాణాలకు తెగించి పోరాటంచేసిందని, అయినా అడ్డుకోలేక పోయిందని ప్రధాని గుర్తుచేసారు. అయినా కూడా శ్రీరామునికి సీతాదేవి జాడను తెలియజేసి ఆమహానీయుని చేతుల్లోనే ప్రాణాలు విడిచిందని గుర్తుచేసారు. ధృఢమైన భారతావనిని నిర్మాణా నికి ఇదే అంకితభావం ప్రతిఒక్కరిలోనూ ఉండాలని మోడీ స్పష్టంచేసారు.



## 11 రోజుల దీక్ష విరమించిన ప్రధాని

**అయోధ్య, జనవరి 22:** అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ అనంతరం ప్రధాని మోడీ తన ఉపవాసాన్ని విరమించారు. ఈ క్రతువు కోసం 11 రోజుల నుంచి ఆయన ఉపవాస నియమాలను పాటిస్తున్న విషయం తెలిసిందే. నేడు కార్యక్రమం అనంతరం రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ సభ్యుడు గోవింద్ దేవ్ గిరి మహారాజ్ ప్రధాని మోడీకి 'చరణామృత్'ను తాగించారు. అనంతరం ప్రత్యేక అనుష్టానం పాటించినందుకు ఆయనను అభినందించారు. తాను 11 రోజులపాటు ప్రత్యేక అనుష్టాం పాటించనున్నట్లు ప్రధాని మోడీ జనవరి 12వ తేదీన ప్రకటించారు. ఈ మేరకు ఆయన యూట్యూబ్ ఛానల్‌లో సందేశాన్ని పోస్టు చేశారు. అయోధ్యలో చారిత్రక ఘట్టానికి సాక్షిగా ఉండటం తన అదృష్టమని పేర్కొన్నారు. రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ఠకు ఇంకా 11 రోజులే ఉన్నాయి. ఈ కార్యక్రమానికి ప్రజల తరఫున ప్రాతినిథ్యం వహించే అదృష్టం దేవుడు నాకిచ్చాడు. దీనిని దృష్టిలో పెట్టుకుని నేటి నుంచి ప్రత్యేక అనుష్టానం పాటిస్తున్నా అని నాడు పేర్కొన్నారు.
ఇందులో భాగంగా కేవలం దుప్పటి మాత్రమే వేసుకుని నేలపైనిద్రించారు. కొబ్బరినీళ్లు మాత్రమే తాగారు. అనుష్టానంలో భాగంగా పాటించే నియమాల మేరకు సూర్యోదయానికి ముందే నిద్ర లేవటం, యోగా, ధ్యానం చేయటం వంటివి ఆచరించారు.



## చలి వాతావరణం వల్ల హాజరుకాని అద్వానీ, జోషి

**అయోధ్య, జనవరి 22:** అయోధ్యలో సోమవారం జరిగే బాలరాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నేతలు లాల్‌కృష్ణఅద్వానీ, మురళీ మనోహర్ జోషి హాజరుకావడం లేదంటూ పలు వార్తలు వినిపిస్తున్నాయి. తీవ్రమైన చలి వాతావరణం కారణంగా అద్వాని అయోధ్యకు వెళ్లడం లేదని సమాచారం. పెరుగుతున్నవయస్సు, ఆరోగ్య సంబంధిత సమస్యల దృష్ట్యా ఈ సీనియర్ నేతలిద్దరూ బాలరాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనడం లేదనే వార్తలు వినిపిస్తున్నాయి.
లాల్‌కృష్ణ అద్వానీ 90వ దశకంలో రామమందిర ఉద్యమానికి నాయకత్వం వహించారు. ఆయన నేతృత్వంలో 1990లో గుజరాత్‌లోని సోమనాథ్ నుంచి బిజెపి రథయాత్రను ప్రారంభించింది. విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు అలోక్‌కుమార్‌తో పాటు ఇతర ప్రముఖులు స్వయంగా ఎల్‌కె అద్వానీ ఇంటికివెళ్లి, శ్రీరాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి ఆహ్వానించారు. రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ ఇటీవల మీడియాతో మాట్లాడుతూ.. '96 యేళ్ల వయస్సులో ఉన్న లాల్‌కృష్ణ అద్వానీ, 90 యేళ్ల వయస్సు కలిగిన మురళీమనోహన్ జోషిలను ప్రాణప్రతిష్ఠకు ఆహ్వానించాం. అయితే వారు వయస్సు, అనారోగ్య కారణాల దృష్ట్యా ఈ కార్యక్రమానికి హాజరు కాలేని స్థితిలో ఉన్నారని' తెలిపారు.

## 500 యేళ్ల కల నెరవేరింది: యోగి ఆదిత్యనాథ్




**అయోధ్య, జనవరి 22:** ఐదు శతాబ్దాలనాటి కల నేడు నెరవేరిందని ఉత్తరప్రదేశ్‌ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. ఈక్షణంకోసమే 500 ఏళ్లుగా భారతీయులంతా ఎదురుచూసారని,చనేడు దేశమంతా రామనామమే మారుమోగుతోందని అన్నారు. రాంనగరికి వచ్చినవారందరికీ స్వాగతం చెపుతున్నామన్నారు. అన్ని దారులూ రామమందిరానికే దారితీస్తున్నాయన్నారు. ప్రాణప్రతిష్టకు హాజరైనవారి జీవితం ధన్యమైందన్న యోగి మనమంతా త్రేతాయుగంలోకి వచ్చినట్లుందని తెలిపారు. బాలరాముడిరూపాన్ని చెక్కి శిల్పి జీవితం ధన్యమైందని అన్నారు. సోమవారం రోజునప్రతి రామభక్తుడు సంతోషం, గర్వం సంతృప్తితో ఉన్నారని యోగి అన్నారు. తన ఆలయం కోసం సాక్షత్తూ శ్రీరాముడే పోరాడాల్సి వచినచందన్నారు. అనుకున్న చోటే రామాలయం నిర్మించామని తెలిపారు. అయోధ్య భవ్యమందిరంలో దివ్యరామయ్య విగ్రహం అవిష్కృతం అయిందని, వైభవంగా బాలరాముడిప్రాణప్రతిష్ట నేడు చేసుకోగలిగామన్నారు. అభిజిత్‌ముహూర్తంలో రాముడు తొలిదర్శనం ఇచ్చాడని అన్నారు. పసిడి కిరీటం,పట్టువస్త్రం, ముత్యాల కంఠాభరణంతో రాముడిని సుందరంగా అలంకరించారని, రమణీయంగా రామయ్య ప్రతిష్టమహోజ్వల ఘటం పూర్తిచేసుకున్నామన్నారు. అయోధ్య మార్గంలో ఏ అడ్డంకి ఉండదని, ఈనగరం బుల్లెట్ల శబ్దాలతోప్రతిధ్వనించదని, కర్ఫ్యూలు ఉండవని, ఇక్కడ ఇకపై దీపోత్సవం, రామోత్సవాలే కనిపిసానతయని యోగి అన్నారు. రామ్‌లల్లాప్రతిష్టాపనతో ఈ ప్రాంతం రామకీర్తనలతో మారుమోగుతుందన్నారు. 500 ఏళ్ల కల నెరవేరిందని, అనుకున్న చోటనే రామాలయం నిరినమంచామని, బాలరాముడి ప్రాణప్రతిష్ట రామరాజ్యాన్ని సాకారంచేస్తుందనిమోడీ దూరదృష్టి అంకితభావంతోనే ఇదంతా సాధ్యమైందన్నారు. ప్రాణప్రతిష్టకు ముందుసీఎం యోగి ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా తన ఎక్స్ ఖాతాలోకూడా సీఎంయోగి దిగ్విజయ్‌నాథ్‌మహారాజ్, మహంత్ అవేదనయనాథ్‌మహారాజ్‌లకు ఉద్వేగభరితమైన నివాళులు అర్పిస్తున్నానని, జైజైశ్రీరామ్ అని అన్నారు.

## వస్తున్నది ఇక రామరాజ్యమే!: మోహాన్ భగవత్



**అయోధ్య,జనవరి 22:** ఆధ్యాత్మికనగరి అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట అనంతరం జరిగిన సభలో ఆర్‌ఎస్‌ఎస్ అధినేత మోహన్ భగవత్ మాట్లాడుతూ ఇక వస్తున్నది రామరాజ్యమేనని పేర్కొన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరూ వివాదాలను పక్కనపెట్టి ఐకమత్యంతో ముందుకు కొనసాగాలని అన్నారు. మనలో మనమే దాడులు ప్రతిదాడులు చేసుకోవడం ముగించాలని పిలుపునిచ్చారు. చిన్నచిన్న విషయాలకే దాడులు ప్రతిదాడులు మానుకోవాలన్నారు. బాలరాముడు 500 యేళ్ల తర్వాత తిరిగి తన సొంత ఇటికి వచ్చాడని ఇది భారత్ ఆత్మగౌరవానికి నిదర్శనమని అన్నారు. అయితే ఇన్నాళ్లకూడా ఆయన వివాదాలకారణంగానే ఇన్నాళ్లు మనల్ని వదిలివెళ్లిపోయారన్నారు. అనేకమంది వివాదాలు సృష్టించినా బాలరాముడు సొంత నివాసంలో అడుగుపెట్టాడని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీతో సహా అందరూ ఒక తపస్సులా కృషిచేసి రాముడిని తన సొంత ఇంటికి తీసుకువచ్చారన్నారు. శ్రీరాముడు ప్రతిచోటా ఉన్నాడని, మనలో మనమే సమన్వయం చేసుకోవాలని అన్నారు. అంకితభావం అనేది అందరికీ ముఖ్యమని, ప్రజలు తమ సంపాదనలో కొంత తమవరకు ఉంచుకుని స్వల్పమొత్తం అయినా ధాతృత్వాలకు వెచ్చించాలని కోరారు. మన కోరికలను పునరాలోచించుకోవాలని, నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు ఎలా ఉపశమనం కలిగిస్తున్నాయో అదేవిధంగా సమాజంలో అన్ని వర్గాలప్రజలు మనకు సహోదరులుగానే పరిగణించాలని అన్నారు.




## ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు

### నోబెల్ గ్రహీత కైలాశ్ సత్యార్థి

**అయోధ్య, జనవరి 22:** అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ చారిత్రకమైన రోజు అని నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి పేర్కొన్నారు. సోమవారం ఆయన అయోధ్యలో జరుగుతున్న కార్యక్రమానికి వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'ప్రపంచం యుద్ధాలు, హింస నుంచి బయటపడాలి. అలా చేయడమే మన బాధ్యత, ఇదే అయోధనయ సందేశం. ఇది కచ్చితంగా చరిత్రలో నిలిచిపోయే రోజు. రాముడు మానవులకు ఆదర్శం. మనం ఆయన్ను ఆరదిస్తున్నప్పుడు కరుణ, సోదర భావం, న్యాయంతో జీవించడం అనేది మనలో అసలైన సవాలు' అని కైలాస్ సత్యార్థి పేర్కొన్నారు. ప్రాణప్రతిష్ఠ సందర్భంగా రామ జన్మభూమి తీర్థ క్షేత్ర పూజారి ఆచర్య సత్యేంద్ర దాస్ మాట్లాడుతూ రామరాజ్యం మొదలైందని తెలిపారు. సోమవారం ప్రాణప్రతిష్ఠ నుంచి రామరాజ్యం మొదలైంది. అన్ని అసమానతలు తొలగిపోతాయి. ప్రతిఒక్కరూ ప్రేమతో జీవిస్తారు. అయోధ్య నుంచి మొదలై, ఈ మార్పు దేశం మొత్తం వ్యాపిస్తుంది. ప్రతిఒక్కరూ సామరస్యంతో జీవిస్తారు. ప్రతి ఒక్కరికీ రాముడి ఆశీస్సులు ఉంటాయి అని అన్నారు.

## ఈ భూమ్మీద అత్యంత అదృష్టవంతుడిని నేనే



### రామ్‌లల్లా విగ్రహ రూపకర్త యోగిరాజ్

**అయోధ్య, జనవరి 22:** ఈ భూమ్మీద తనకంటే అదృష్టవంతులు ఎవరూ లేరని విగ్రహ రూపకర్త అరుణ్ యోగిరాజ్ అమితానందం వ్యక్తం చేశారు. ఈ మైసూరు శిల్పి తయారుచేసిన విగ్రహాన్ని అయోధ్యలో ప్రాణప్రతిష్ఠకు ఎంపిక చేయగా.. అది ఈ రోజు ఆలయంలో కొలువుదీరింది. 'ఈ క్షణం ఈ భూమ్మీద అత్యంత అదృష్టవంతుడిని నేనే అనే భావన కలుగుతోంది. నా పూర్వీకులు, కుటుంబసభ్యులు, రామ్‌లల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ నాతో ఉంటాయి. ఒక్కోసారి ఇదంతా కలలా అనిపిస్తుంది' అని మీడియా ఎదుట ఆనందంతో ఉబ్బితబ్బియ్యారు. ముగ్గురు శిల్పులు వేర్వేరు శిలలతో రాముడి శిల్పాలను చెక్కగా అందులో ఒక్క విగ్రహాన్ని గర్భగుడి కోసం ఎంపిక చేశారు. అది యోగిరాజ్ చెక్కినది. మిగిలిన వాటిని కూడా ఆలయంలోనే ఇతర ప్రాంతాల్లో ఉంచుతారు. రామ్‌లల్లా అని భక్తులు పిలుచుకునే ఈ చిన్నారి రాముడి విగ్రహాన్ని 51 అంగుళాల ఎత్తుతో (దాదాపు 4.25 అడుగులు) ఆకర్షణీయమైన కృష్ణశిలతో తీర్చిదిద్దారు. శ్రీరామనవమి రోజున సూర్యకిరణాలు రాముడిపై ప్రసరించే విధంగా ఈ విగ్రహం ఎత్తును నిర్ణయించారు. సోమవారం ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా ఈ ప్రాణప్రతిష్ఠ క్రతువు పూర్తయింది.

## న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ వీధుల్లో రామ భజనలు



**న్యూయార్క్, జనవరి 22:** అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవ వేళ న్యూయార్క్‌లో ఉన్న ప్రఖ్యాత టైమ్స్ స్క్వేర్ ప్రాంతం రామనామ జపంతో మార్మోగింది. ప్రవాస భారతీయులు మన సంప్రదాయాలు ఉట్టిపడేలా భజనలు, కీర్తనలతో ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించుకుంటున్నారు. కూడలిలోని విద్యుత్ బిల్‌బోర్డుపై రాముడి చిత్రాలను ప్రదర్శించారు. ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఇక్కడ లైవ్‌లో ప్రసారం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రవాస భారతీయులు టైమ్స్ స్క్వేర్ ప్రాంతానికి పెద్దఎత్తున చేరుకున్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి, శ్రీరాముడి చిత్రాలున్న జెండాలు చేతబూని వేడుకలు చేసుకున్నారు.
మసాచుసెట్స్‌లోని వొర్సెస్టర్ నగర మేయర్ జో పెట్టీ హిందూ సమాజానికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అయోధ్య ఆలయంలో శ్రీరాముడి విగ్రహాన్ని ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం ప్రతిష్ఠించారు. మధ్యాహ్నం 12.20 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమై ఒంటి గంటకు ముగిసింది.
ఈ కార్యక్రమంలో దేశ, విదేశాల్లోని అత్యంత ప్రముఖులు, స్వామీజీలు ఏడు వేల మంది పాల్గొన్నారు. రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన కోసం అయోధ్య సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. బహుళ కోసం వేల మంది పోలీసులను మోహరించింది. ఫ్రాన్స్‌లోని ప్రవాస భారతీయులు సైతం ప్యారిస్‌లో ఉన్న ప్రముఖ పర్యాటక ఈఫిల్ టవర్ వద్దకు చేరి జైశ్రీరామ్ నినాదాలు చేస్తూ సంబురాలు చేసుకున్నారు.

## నిర్మించిన కార్మికులపై పూలజల్లు

### వారిని ప్రశంసించి, సన్మానించిన ప్రధాని మోడీ



**అయోధ్య, జనవరి 22:** అయోధ్య రామమందిర్ ప్రాణప్రతిష్ట కార్యక్రమం అనంతరం ప్రధాని మోడీ ఆలయ నిర్మాణంలో భాగమైన కార్మికులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోడీ కార్మికులపై గులాబీ పూల వర్షం కురిపించారు. బుట్టలో పూలను తీసుకుని కూర్చున్న కార్మికులపై చల్లారు. ఇప్పటి వరకు మీరు దేవుడి ఆశీస్సులు పొందారని, ఇప్పుడు మీరు దేశం మొత్తం ఆశీస్సులు పొందుతున్నారని మోడీ అన్నారు.
అంతకుముందు ప్రధాని నరేంద్ర మోడీ కూడా ప్రాణ ప్రతిష్ఠకు హాజరైన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. శ్రీరాముని పవిత్రోత్సవాన్ని చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు. ప్రస్తుతం రామ మందిర నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం మొదటి దశ పనులు పూర్తిచేసి, అనంతరం శంకుస్థాపన చేశారు. దీని తరువాత చాలా పని మిగిలి ఉంది. ఈ మిగిలిపోయిన పనులకు సబంధించి ప్రధాని మోడీ కార్మికులతో మాట్లాడుతూ తమ పనుల్లో వేగం పెంచాలన్నారు. రామమందిర నిర్మాణంలో పెద్ద సంఖ్యలో కార్మికలు పనిచేస్తున్నారని వారు పగలు, రాత్రి అనే తేడా లేకుండా శ్రమిస్తున్నారని వారందరినీ కలుసుకుని వారిని మరింతగా ప్రోత్సహించారన్నారు.

## అయోధ్యలో వెల్లివిరిసిన మత సామరస్యం

### రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠకు ముస్లిం మతపెద్ద

**లక్నో, జనవరి 22:** రామరాజ్యం అంటే అలా ఉండేది.. ఇలా ఉండేది అని పురాణాల్లో చదివి తెలుసుకోవడమే కానీ.. ప్రత్యక్షంగా చూసినవారు లేరు. కానీ, ఇప్పుడు ప్రత్యక్షంగా కనిపిస్తోంది. అవును, అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో మత సామరస్యం వెల్లివిరిసింది. ఏ రాముడి గుడి కోసం అయితే పోరాటం జరిగిందో.. అదేగడ్డపై ఇప్పుడు మతాలన్నీ వెనక్కి వెళ్లి.. మానవత్వం పరిఢవిల్లింది. రామమందిరం ప్రాణప్రతిష్ఠను ముస్లిం మత పెద్దలు స్వాగతిస్తున్నారు. అంతేకాదు.. ఈ ప్రతిష్టాత్మక కార్యక్ర మంలో పాల్గొని పులకించిపోయారు. అందుకే దీనిని నవ భారతదేశ ముఖం అని పేర్కొనడం జరుగుతోంది. సోమవారం అయోధ్యలో జరిగిన రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఇమామ్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇమామ్ డాక్టర్ ఇమామ్ ఉమర్



అహ్మద్ ఇల్యాసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ సాధువుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఇది నవ భారతదేశం ముఖచిత్రం. మన అతిపెద్ద మతం మానవత్వం. మనకు దేశమే ఫస్ట్' అని ఇల్యాసీ పేర్కొన్నారు. కాగా, ఈ వీడియోను చూసి సోషల్ మీడియాలో నెటిజన్లు 'నేడు గర్వంగా ఉంది' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఈ సీన్‌ను చూస్తుంటే నిజంగా రామరాజ్యం ఇలాగే ఉండేదేమో అని పేర్కొంటున్నారు.

## నేటినుంచి బాలరాముడి దర్శనం, హారతి వేళలు..

**అయోధ్య, జనవరి22:** కోట్లాది మంది భక్తుల కల సాకారమైఅయోధ్య భవ్యమందిరంలో బాలరాముడు కొలువుదీరాడు. సోమవారం మధ్యాహ్నం దివ్యమైన ముహూర్తంలో అభిజిత్ లగ్నంలో ప్రధాని మోడీ చేతులమీదుగా ప్రాణప్రతిష్ట ఉత్సవం వైభంగా జరిగింది. రాజకీయ, సినీ, క్రీడారంగ ప్రముఖులు, సాధువులు హాజరై ఈ మహోన్నత ఘట్టాన్ని కనులారా వీక్షించారు. అయితే భద్రతా కారణాల దృష్ట్యా ఈ రోజు సామాన్య పౌరులు అయోధ్య ధర్శనానికి రావొద్దని కోరారు. మంగళవారం నుండి బాలరాముడి దర్శన భాగ్యం అందరికీ కలగనుంది. అయోధ్యలో బాలరాముడి దర్శనం, హారతి వేళల వివరాలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తమ వెబ్‌సైట్‌లో వెల్లడించింది. ఆ వివరాలు దర్శనవేళలు: ఉదయం 7 నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 7 గంటల వరకు. జాగరణ హారతి: ఉదయం 6.30 గంటలకు. సంధ్యాహారతి : రాత్రి 7.30 గంటలకు. రాముడి దర్శనం చేసుకోవాలనుకునే భక్తులు తప్పనిసరిగా ఆధార్‌కార్డు లాంటి ఏదో ఒక గుర్తింపు పత్రం తీసుకెళ్లాలి. హారతి కార్యక్రమానికి ఉచితంగానే పాస్ ఇస్తారు. కానీ అవి పరిమితంగా ఉంటాయి. ఆన్‌లైన్‌లో కానీ, ప్రత్యక్షంగా కానీ ఆలయం వద్ద కానీ పాస్ తీసుకున్న వాళ్లకే హారతి సమయంలో అనుమతిస్తారు. పదేళ్లలోపు పిల్లలకు మినహాయింపు ఉంటుంది. బాలరాముడి దర్శనం, హారతి పాస్‌లకు ఆన్‌లైన్ బుకింగ్‌లకు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర అధికారిక వెబ్‌సైట్‌కు వెళ్లాలలి. మొబైల్ నంబరుతో సైన్ ఇన్ అయి ఒటిపి ఎంటర్ చేస్తే రిజిస్ట్రేషన్ నమోదు పూర్తవుతుంది. ఒకసారి లాగిన్ అయిన తర్వాత మై ప్రొఫైల్ సెక్షన్‌లోకి వెళ్లి గుర్తింపు వివరాలు, చిరునామా వంటివి ఎంటర్ చేయాలి. ఆ తర్వాత హారతి, దర్శనం టైమ్ స్లాట్లను ఎంచుకుని పాస్ బుక్‌కోసం బుక్ చేసుకోవాలి. ఆలయ ప్రాంగణంలోకి వెళ్లిన తర్వాత కౌంటర్‌లో పాస్‌లు తీసుకుని దర్శనానికి వెళ్లవచ్చు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# ప్రెస్ క్లబ్ భవనాన్ని ప్రారంభించిన మంత్రి కారుమూరి



అత్తిలి – జనవరి 22( ప్రభాత వార్త):సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని రాష్ట్ర పౌరసరఫరాల , వినియోగదారులు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు 7వ వార్డులో 25 లక్షలతో నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనం మరో.25 లక్షలతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ హాలును మంత్రి కారుమూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. తణుకు నియోజకవర్గానికి సంబంధించి జర్నలిస్టుల అభ్యర్ధన మేరకు ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మాణం చేయించామని భవనంలో కావాల్సిన సదుపాయాలను సైతం ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. తన సొంత నిధులతో జర్నలిస్టులకు భీమా సౌకర్యం కలుగచేస్తానని చెప్పారు. బీసీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న మంచిని అర్థం చేసుకోవాలని కోరారు. బీసీల పక్షపాతిగా సీఎం జగన్మోహన్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవుల్లోను అత్యంత ప్రాధాన్యనిచ్చిన విషయం తెలిసిందేనని చెప్పారు. ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ జర్నలిస్టులు సాంకేతికంగా వస్తున్న మార్పులను ఆకలింపు చేసుకుని వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బీవీ రమణ, డీఈఈ కొవ్వూరి ఈశ్వరరెడ్డి, ఏఈలు డి.రామకిషోర్, ఇ. లక్ష్మీ శిరీష, సీనియర్ జర్నలిస్టులు



బెల్లంకొండ బుచ్చిబాబు, పీర్ల కృష్ణమూర్తి, అన్యం శ్రీనివాస్, కొడమంచిలి కృష్ణ, వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య. తూర్పు కాపు సంక్షేమ సంఘ అధ్యక్షులు సామంతుల అప్పారావు, కార్యదర్శి డోలా సింహాద్రి, కోశాధికారి ఇ. కృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబరు తాడేలు రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు పశ్చిమ జిల్లా ఓటర్లు 30 లక్షల 86 వేలు.

# తుది జాబితా విడుదల చేసిన కలెక్టర్లు.



**ప్రభాతవార్త–ఏలూరు** : జిల్లాలో రాజకీయ పార్టీల సమన్వయంతో ఎంతో పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించడం జరిగిందని ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు. అదేవిధంగా జిల్లాలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లాలో ఇప్పటివరకు 16 లక్షల మందిని ఓటర్లుగా నమోదు చేయడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 1743 పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేసి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. వీటిలో గుర్తించిన 87 పోలింగ్ బూత్ ల్లో ఈ నెలాఖరులోగా తాగునీరు, విద్యుత్, ర్యాంపులు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, తదితర ప్రాథమిక సౌకర్యాలు పూర్తి చేస్తామన్నారు. అదే విధంగా జంగారెడ్డిగూడెంలో మృతి చెందిన వ్యక్తులను ఓటర్ల జాబితా నుండి తొలగించలేదనే కారణంతో వారికి షోకాజు నోటీసులు జారీ చేసి ముగ్గురు బిఎల్ఓలను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించే ప్రసక్తేలేదని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారని వెల్లడించారు. సోమవారం ఏలూరులోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఓటర్ల జాబితా వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం విడుదల చేసిన డ్రాఫ్ట్ పబ్లికేషన్ జాబితా అన్ని తాసిల్దార్ కార్యాలయాలు, పోలింగ్ బూత్ లలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. అందువల్ల ఓటర్లు జాబితాలోని తమ పేర్లను సరిచూసుకొని ఏమైనా మార్పులు ఉంటే సంబంధిత బిఎల్ఓ లకు దరఖాస్తు చేసుకోవాలని, వాటిని తదుపరి ఎన్నికల సమయంలో సప్లిమెంటరీ జాబితాలో చేర్చడం జరుగుతుందని సూచించారు. ఓటర్ల జాబితాలో ఎటువంటి పొరపాట్లు ఉన్నప్పటికీ సంబంధిత రాజకీయ పార్టీలు తమ దృష్టికి తీసుకురావచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఏలూరు జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. అదే విధంగా ఎన్నికల నిర్వహణకు ప్రధాన పాత్ర పోషించే ఓటర్ల జాబితా రూపకల్పనకు పారదర్శకంగా ముందుకు సాగామన్నారు. ఓటర్ల జాబితా రూపకల్పన విషయంలో ప్రతి వారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నేతలతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు, అభ్యంతరాలను పరిగణలో తీసుకుని క్షేత్రస్థాయిలో పరిశీలన అనంతరం తుది ఓటర్ల జాబితా తయారు చేయడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లాలో జనవరి 22వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటించే నాటికి మొత్తం 16,24,416 లక్షల మంది ఓటర్లుగా నమోదు చేయడం జరిగిందన్నారు. వీటిలో పురుషులు 7,93,897 లక్షల మంది ఉండగా, మహిళలు 8,30,390 లక్షల మంది ఓటర్లుగా ఉన్నారన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేవరకు సంబంధిత బిఎల్ఓల ద్వారా ఓటర్ల జాబితాలో మార్పులు, తొలగించడం చేసుకోవచ్చని విషయాన్ని ప్రజలు గమనించాలని సూచించారు. 2023వ సంవత్సరం అక్టోబర్ 27వ తేదీ నుండి వాటర్ జాబితా సవరణ కార్యక్రమం ద్వారా 1,93,870 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా వాటి అన్నిటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ విధంగా ఫారం–6 ద్వారా 95,943 చాలామంది దరఖాస్తు చేసుకోగా 93,018 వేల మంది దరఖాస్తులు అర్హులుగా పరిష్కరించగా 2,925 మంది దరఖాస్తులు అనర్హులుగా తిరస్కరించడం జరిగిందన్నారు. అలాగే ఫారం–7 ద్వారా 60,875 వేల దరఖాస్తులు జాబితాలో అభ్యంతరాలు రాగా వాటిని పరిశీలించి 57,224 వేల మంది దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందన్నారు. వీటిలో 27,347 వేల మందిని మృతి చెందినట్లు గుర్తించి జాబితా నుండి తొలగించగా, 21,904 వేల మంది శాశ్వతంగా వలస వెళ్లినట్లు గుర్తించామని, అలాగే 7973 వేల మందిని డూప్లికేట్ దరఖాస్తులుగా గుర్తించి, మరో 3,651 దరకాస్తులు అనర్హతగా తిరస్కరించడం జరిగిందన్నారు. అదే విధంగా ఫారం–8 ద్వారా 37,052 వేల దరఖాస్తులు అందగా వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి 36,042 వేల దరఖాస్తులను మార్పులు చేయగా మరో 1010 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీల ద్వారా 29,949 వేల ఫిర్యాదులు అందగా వాటిలో క్షేత్రస్థాయి పరిశీలన చేసి 28,878 దరఖాస్తులను ఆమోదించి 8071 దరఖాస్తులను తొలగించడం జరిగిందన్నారు. తుది ఓటర్ల జాబితాలో 18–19 సంవత్సరాల యుక్త వయసు కలిగిన 27,412 వేల మందిని నూతనంగా చేర్చడం జరిగిందన్నారు. అలాగే వివిధ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న జీరో/ జంక్ డోర్ నంబర్ గా నమోదైన 1219 దరఖాస్తుల్లో 1085 పరిష్కరించగా మరో 134 దరఖాస్తులు ఈ–సవరణలో చివరి పబ్లికేషన్ తరువాత ఆమోదించబడతాయని వివరించారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ప్రస్తుతం ఉన్న 7 సరిహద్దు చెక్ పోస్ట్ లతో పాటు అదనంగా మరో 7



చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి అంత రాష్ట్ర మద్యం తరలింపు నియంత్రణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లాలో రూపొందించిన తుది ఓటర్ల జాబితాను ఫోటోలతో సహా ప్రింట్ అయిన కాపీలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు త్వరలో అందజేస్తామని కలెక్టర్ వెంకటేష్ స్పష్టం చేశారు. అందువల్ల ప్రజలు కూడా వెలువడిన ఓటర్ల జాబితాలో తమ పేర్లను మరొకసారి పరిశీలించుకుని ఏమైనా మార్పులు ఉంటే 10 రోజుల్లోగా పోలింగ్ బూత్ లలో బిఎల్ఓలను సంప్రదించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి, డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో కే.సుబ్బారావు, ఏలూరు ఆర్డీవో ఎస్ కె.ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఓటర్ల తుదిజాబితా ప్రకటించిన కలెక్టర్ ప్రశాంతి.

**భీమవరం జనవరి 22 ప్రభాతవార్త** :సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సమావేశమై జిల్లాకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను వారికి వివరించి, విడుదలచేశారు.నియోజకవర్గం 56 ఆచంట పురుషులు 88,319. స్త్రీలు 90348. మొత్తం 178668. సర్వీస్ ఓటర్లు 87. నియోజకవర్గం 57 పాలకొల్లు పురుషులు 95079, స్త్రీలు 98,293. థర్డ్ జండర్ 7, మొత్తం 193397. సర్వీస్ ఓటర్లు 84. నియోజకవర్గం 58నరసాపురం పూరషులు 83745. స్త్రీలు 84442, మొత్తం 168187, సర్వీస్ ఓటర్లు 72. నియోజకవర్గం 59భీమవరం పురుషులు 122228, స్త్రీలు 129023,థర్డ్ జండర్ 50 మొత్తం 251301. నియోజకవర్గం 60 ఉండి పురుషులు 109414, స్త్రీలు 113583, థర్డ్ జండర్ 3, మొత్తం 222999, సర్వీస్ ఓటర్లు 102. నియోజకవర్గం 61తణుకు పురుషులు 113780, స్త్రీలు 119296, థర్డ్ జండర్ 6, మొత్తం 233082. సర్వీస్ ఓటర్లు 96. నియోజకవర్గం 62తాడేపల్లిగూడెం పురుషులు 104391, స్త్రీలు 109323, థర్డ్ జండర్ 8, మొత్తం 2,13,722. సర్వీస్ ఓటర్లు 327గా నమోదయ్యాయి. జిల్లాలోని 7నియోజకవర్గా లలోని పురుషవోటర్లు 716956కాగా, స్త్రీవోటర్లు 744308మంది. థర్డ్ జండర్ 74మంది కాగా మొత్తం ఓటర్లు 14,61338.సర్వీస్ ఓటర్లు 851.ఈ సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కానాల సంగీత్ మాధుర్, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ వై.దుర్గా కిషోర్, డిప్యూటీ తహాశీల్దారు యం. సన్యాసిరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కామన నాగేశ్వర రావు వైఎస్ఆర్సిపి, మరపట్ల శ్యాంబాబు టిడిపి, కోమటి రవికుమార్ బిజెపి, తమలంపూడి వంశీ శ్రీనివాసరెడ్డి కాంగ్రెసు, బి బలరామ్ సిపియం, తదితరులు పాల్గొన్నారు.

# తణుకు లో ఘనంగా జరిగిన శోభాయాత్ర

అత్తిలి – జనవరి 22( ప్రభాత వార్త ):అయోధ్యలో బాల రామ విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా తణుకు హిందూ వాహిని ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్ర భక్తుల తాకిడికి పోటెత్తింది. భక్తుల జె శ్రీరామ్ నినాదాలతో తణుకు పుర వీధులు మారుమోగింది. తణుకు రాష్ట్రపతి రోడ్డులోని విఘ్నేశ్వరస్వామి ఆలయం నుంచి రాష్ట్రపతి రోడ్డు మీదుగా ప్రధాన వీధులగుండా పయనించి చివరకు నరేంద్ర సెంటర్లో ఉన్న శ్రీరాముడి ఫ్లెక్సీ వద్ద ఏర్పాటుచేసిన వేదిక ప్రాంతంలో బాణాసంచా కాల్పులు, దీపాల వెలుగులతో సంబరాలు చేసుకున్నారు. ఈ శోభాయాత్రలో రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారులు వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై ముందుండి నడిపించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ అయోధ్య బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట 500 ఏళ్ల కల సాకారం అయ్యిందని స్పష్టం చేశారు. అయోధ్య బాలరాముడి ప్రాణప్రతిష్ట రామ భక్తుల స్వప్నమని, అటువంటి స్వప్నం నిజమైన వేళ నిర్వహించిన సంబరాలు



తణుకులో నింగినంటాయని అన్నారు. ఆ శ్రీరాముని చల్లని దీవెనలు మన రాష్ట్ర ప్రజలందరి మీద ఉండాలని, రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని మంత్రి తెలిపారు. హిందూవాహిని ప్రతినిధులు జల్లూరి జగదీష్, బడేటి సాయిరాం, షణ్ముఖరాజు, పాతూరి సతీష్, సాయికృష్ణ, వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య. పట్టణ మహిళాధ్యక్షురాలు నూకల కనక దుర తదితరులు పాల్గొన్నారు.



# మద్ది ఆంజనేయునికి పూజలు జరిపించిన 'కరాటం'

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో హనుమాన్ చిత్రం ప్రదర్శించబడుతున్న సౌభాగ్య థియేటర్ వద్ద సోమవారం డీసీసీబీ మాజీ చైర్మన్కరాటం రాంబాబు మద్ది ఆంజనేయస్వామి, శ్రీరామునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం థియేటర్కు వచ్చిన ప్రేక్షకులకు ఆంజనేయస్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని టిక్కెట్తో పాటు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరాటం రాంబాబు మాట్లాడుతూ హనుమాన్ సినిమా నిర్మాతలు అయోధ్య రామాలయ నిర్మాణ ట్రస్ట్కు ప్రతీ టిక్కెట్పై రూ.5లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ చిత్రం ప్రదర్శిస్తున్న థియేటర్లలో ప్రత్యేక పూజలు చేస్తున్నారన్నారు. కనమతరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 500 ఏళ్ళ భారతదేశ హిందువుల కల నేడు నెరవేరిందన్నారు. కులమతాలకతీతంగా భారతదేశం మొత్తం



జరుపుకుంటున్న పండుగ ఇది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాబత్తుల మునీశ్వరరావు, కర్రా శ్రీధర్, మండవల్లి సోంబాబు, కఠారి సీతారాంబాబు, చింతల నాని, కసుకుర్తి ఉమా, కరుణ, ఉజ్జిన శ్రీను, థియేటర్ సిబ్బంది, వీక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల పై ప్రభుత్వ దమనకాండ ఖండించిన డా. రాజ్యాలక్ష్మి

నరసాపురం ప్రభాతవార్త : రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు మరియు పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు . శిరిగినీడి రాజ్యలక్ష్మి అంగన్వాడీల సమ్మెకు మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 42 రోజులుగా తమ హక్కుల కోసం న్యాయబద్ధంగా పోరాడుతూ ప్రభుత్వం నుండి ఏ విధమైన స్పందనా రాకపోవడంతో కోటి సంతకాల సేకరణ తో ఛలో విజయవాడ కార్యక్రమాని కి వెళ్తున్న అంగన్వాడీల పై విచక్షణారహితంగా ప్రవర్తిస్తూ ఆర్టీసి బస్సు లోకి వెళ్లి వారిని రోడ్డుమీదకు ఈడ్చి వారి మీద పోలీసులు దమన కాండకు పాల్పడం దారుణమన్నారు రాజ్యలక్ష్మి . తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు పోరాడుతుంటే వారిని అ క్రమంగా అరెస్టు చేసి రహస్య ప్రదేశాలకు తరలించడం చాలా దారుణమైన చర్య అని మహిళలను ఏడిపించి , వాళ్ళను ఇంత బాధకు గురి చేస్తు నందుకు అంగన్వాడీ లే జగన్ కి తగిన శాస్తి చేస్తారని హెచ్చరించారు. ఎస్మా చట్టాన్ని ప్రయోగించి ఉద్యోగాల నుండి తీసి వేస్తాననడం జగన్ చేతకాని తనానికి నిదర్శనం అని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ మహిళల పై దౌర్జన్య కాండకు పాల్పడుతున్న జగన్ కి ముఖ్యమంత్రి గా ఉండే అర్హత లేదని ఆమె మండిపడ్డారు. ఇప్పటికైనా తన మొండి వైఖరి విడనాడి అంగన్వాడి లకు న్యాయం చేయాలని లేదంటే ఇంకా కొన్ని రోజుల్లో ఏ విధంగా న్యాయం చేయాలో ఆ విధంగా న్యాయం చేసి జగన్ కి అంగన్వాడీలు చుక్కలు చూపిస్తారని రాజ్యలక్ష్మి హెచ్చరించారు .



# ఊరు వాడ మార్ మ్రోగిన రామనామం



నరసాపురం ప్రభాతవార్త : అయోధ్యలో బాల రాముడు ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం రామ భక్తుల్లో ఎంతో ఆనందాన్ని సంతృప్తిని ఇచ్చింది. అయోధ్యలో రామ మందిర నిర్మాణం ఊహించిన దాని కన్నా వేల రెట్లు ఎక్కువగా రాముని గుడి నిర్మాణం జరగడం ప్రధాని మోడీ పట్టుదలగా ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని పూర్తి చేయడం కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది. పరోక్షంగా బిజెపి మైలేజీ ఎంతో పెంచింది. అయోధ్యలో జరిగిన కార్యక్రమం తో పాటు ఊరు వాడ పెద్ద గుడి చిన్న గుడి అని తేడా లేకుండా ప్రతి రామాలయం వద్ద శ్రీరామనవమి పండుగ వాతావరణం కనబడింది. ఎవరి నోట విన్నా రామ నామమే. ఉదయం వాహనోత్సవాలు సాయంత్రం రథోత్సవం వైభవంగా జరిపారు. ప్రతి ఆలయం వద్ద అన్నదానం జరిగింది. నరసాపురం పట్టణంలోని కుమ్మరి వీధి రామాలయం కాలేజీ దగ్గర గల ఆర్యవైశ్య రామాలయం స్టీమర్ రోడ్ లోని రామాలయం వద్ద జగన్నాథ స్వామి గుడి వద్ద రాయపేట పాత బజారు పీచు పాలెం చిన్న మామిడిపల్లి సరిపల్లి లిఖితపూడి కొప్పర్రు లక్ష్మనేశ్వరం లింగన్న బోనిచర్ల ఎలా ప్రతి చోటా కూడా రాములోరి కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది. భారీ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. రామాలయాలను అలంకరించారు. అయోధ్య స్ఫూర్తితో రాముడికి అనేక కార్యక్రమాల ద్వారా తమ భక్తిని





చాటుకున్నారు. ముఖ్య చాలా దేవాలయాలు 50 ఏళ్ల నాటి లవకుశ పాటలు కర్ణ శ్రావ్యంగా వినిపించారు.



# వేలేరుపాడు లో అయోధ్య బాలరాముని శోభాయాత్ర



వేలేరుపాడు, జనవరి 22 ప్రభాత వార్త : ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం వేలేరుపాడు అయోధ్య బాలరాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని భూదేవిపేట గుడి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇంటింటికి కాషాయ జెండా వితరణచేసి అనంతరం వేలేరుపాడు పురవీధులు యందు జైశ్రీరామ్ అంటూ నినాదాలతో బైక్ ర్యాలీ శోభాయాత్ర నిర్వహించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో వేలేరుపాడు గ్రామ పెద్దలు మరియు హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని వేలేరుపాడు గ్రామం మొత్తం కూడా జైశ్రీరామ్ జైశ్రీరామ్ అన్న నినాదాలతో మారుమోగాయి.

## అంగన్వాడీలకు మద్దతుగా రాష్ట్ర బంద్ జయప్రదం చేయండి

పెనుమంట్ర, జనవరి-22, ప్రభాతవార్త: అంగన్వాడీలకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బంద్ కు అఖిలపక్ష కార్మిక సంఘాల పిలుపు జయప్రదం చేయాలని సిఐటియు పెనుగొండ మండల అధ్యక్షుడు నాగిశెట్టి గంగారావు కోరారు. సిఐటియు ఏఐటియుసి,ఐ ఎఫ్ టి యు, టి ఎన్ టి యు సి, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు వర్తక, వాణిజ్య సంఘాలవారు, ఉద్యోగులు, ఆటో, భవన, పంచాయితీ, రవాణా కార్మికులు, మహిళా రైతు, కౌలు రైతు, యువజన విద్యార్థి మహిళా ప్రజా సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. పేద ప్రజలకు గ్రామాల్లో పట్టణాల్లో పౌష్టికాహార సేవలు అందిస్తున్న అంగన్వాడీలపై నిర్బంధం, నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం పట్ల జరిగే ప్రతిఘటనకు




సంఘీభావం ప్రదర్శించాలని వివిధ వర్గాల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పెనుగొండ మండల కార్యదర్శి ఆవుల శ్రీనివాస్ సిఐటియు జిల్లా నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామ తారక మంత్రం

పెనుమంట్ర, జనవరి-22, ప్రభాతవార్త: పెనుమంట్ర మండలం నెగ్గిపూడి శివారు వనంపల్లి గ్రామంలో బ్రాహ్మణ రామాలయంలో ఆలయ ప్రధాన సేవకులు, మాజీ సైనికులు సుభేదారు తోలేటి సుధీర్ కుమార్(ఇండియన్ ఆర్మీ) శ్రీమతి లావణ్య దంపతులు మరియు బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు, గ్రామస్తులు, శ్రీరామభక్తులు అయోధ్య శ్రీరామ మందిర విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా శ్రీరామ తారకమంత్రం 24 గంటల పాటు శ్రీరామతారక మంత్రము మరియు హనుమాన్ ఛాలిసా మరియు పంచహారతి జరిగింది. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తోలేటి. రాంబాబు, తోలేటి సూర్యనారాయణ మూర్తి, తోలేటి శ్రీను, ప్రహరాజు గౌరీశంకర్, విస్సాప్రగడ. సూర్యప్రకాశరావు,



తుట్టగంట ఫణి, పోడూరి రామచంద్రరావు, మల్లెమడుగుల అయ్యప్ప, అమృతువాక్కుల సత్యనారాయణ, మాదిరాజు రాధాకృష్ణ, బ్రాహ్మణ సంఘ పెద్దలు, గ్రామపెద్దలు, మహిళామూర్తులు, పంచగ్రామాల శ్రీరామభక్తులు అత్యదిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పెనుగొండ భాష్యంలో అయోధ్య రామ మందిర ఉత్సవాలు

పెనుమంట్ర, జనవరి-22, ప్రభాతవార్త: మండల కేంద్రం పెనుగొండ భాష్యం పాఠశాలలో హైందవులకు (భారతీయులకు) పండుగ రోజు- శ్రీరాముడు నడయాడిన అయోధ్యలో రామ మందిరం ప్రారంభమవుతున్న ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు తమ ఉపాధ్యాయులతో కలిసి శతాబ్దాల ఎదురుచూపులు కోట్లాది భక్తుల కల నెరవేరుతున్న వేళ ఆ రామచంద్రుని మనసారా కీర్తించి వారి దివ్య చరితము వీనుల విందుగా విని తరించే సౌభాగ్యాన్ని పొందారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎన్.వి అప్పారావు మాట్లాడుతూ సకల గుణాలతో మానవ రూపంలో జీవిత పార్శ్వాలెన్నిటినో చూపిన







ఆదర్శమూర్తి శ్రీరాముడు అని కొనియాడారు. క్షామము లేని రామరాజ్యం లో ధరణిపై ధర్మం తాండవించెనని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలోని విద్యార్థులంతా జైశ్రీరామ్ అనే మానవహారం రూపంలో ఏర్పడి, జై శ్రీరామ్ అంటూ భక్తిశ్రద్ధలతో శ్రీరామ మంత్రాన్ని పఠించారు. మార్టేరు వివేకానంద పాఠశాలలో: అయోధ్య లో శ్రీరామ ప్రాణ ప్రతిష్ట సందర్భముగా మారుటేరు వివేకానంద స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులచే రామభజన, శ్లోకాలు, రామాయణం పారాయణం కార్యక్రమము నిర్వహించినారు అనంతరం స్కూల్ విద్యార్థులకు పానకం పంపిణి చేసారు ఈ కార్యక్రమములో అధ్యాపకులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి సీఐగా టి క్రాంతి కుమార్ బాధ్యతలు స్వీకరణ

జీలుగుమిల్లి, జనవరి-22, ప్రభాతవార్త: జీలుగుమిల్లి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా టి క్రాంతి కుమార్ సోమవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో బాధ్యత స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీలో ఉండే భూ సమస్యలు ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఎవరైనా ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన బి వెంకటేశ్వరరావు విజయవాడ కు బదిలీ కాగా, కొత్తగా వచ్చిన సిఐ క్రాంతి కుమార్ అమలాపురం నుండి బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు.




## గీత కార్మికుల సమస్యలపై వినతి పత్రం అందజేత

పోడూరు, జనవరి-22, ప్రభాతవార్త: గీత వృత్తిని కాపాడుతూ గీత కార్మికులుకు మేలు జరిగే విధంగా టిడిపి, జనసేన మ్యాని పెస్టో ఉండాలని సిపిఎం నాయకులు జుత్తిగ నరసింహమూర్తి కోరారు. సోమవారం గీత కార్మికుల సమస్యలపై వినతిపత్రాన్ని మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహనరావుకు అందజేశారు.



# గానాల రామమూర్తి జయంతి

అత్తిలి – జనవరి 22( ప్రభాత వార్త):తణుకు విశ్వబ్రాహ్మణ కార్యాలయం లో తణుకు మండల, పట్టణవిశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జాతికి ఎనలేని సేవ చేసిన విశ్వబ్రాహ్మణ జాతి పిత, రావు సాహెబ్ బ్రహ్మశ్రీ గానాల రామమూర్తి ఆచార్యులు వారి 128వ జయంతిని సంఘ అధ్యక్షుడు మందరపు నాగ మనోహర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మందరపు నాగమనోహర్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ జాతిపితి బ్రహ్మశ్రీ గానాల రామమూర్తి అని అన్నారు. బ్రిటీష్ పరిపాలన కాలంలో మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్ గా, ప్రజా ప్రతినిధిగా వ్యవహరించి జాతికి వన్నె తెచ్చినవాడని అన్నారు. ప్రధానకార్యదర్శి గురజాపు శ్రీనివాసరావు (వెండి శ్రీను) మాట్లాడుతూ అగ్రవర్ణాలుగా ఉన్న విశ్వబ్రాహ్మణ వర్గీయులనుఆర్థికంగా వెనుక బడిన (బిసి) వర్గాలలో చేర్పించిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు.సంఘ కార్యనిర్వాహక కార్యదర్శి పెదపాటి గోపాలకృష్ణ మాట్లాడుతూ 1924వ సంవత్సరంలో విశ్వబ్రాహ్మలిబరల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి మెమోరేండం సమర్పించి విశ్వబ్రాహ్మణ సమస్యలనువివరించి ప్రభుత్వానికి



తెలియచేసిన మహొన్నతవవ్యైన వ్యక్తి అని అన్నారు.కోశాధికారి కోరుమిల్లిసుబ్బారావు ,మందరపు సాయిబాబా, శొంఠ్యాలలక్ష్మణరావు, నాగుమళ్ళ సాంబశివరావు, తమిరి శ్రీనివాసరావు, పేరూరి పూర్ణాచారి, కర్రి వెంకటసన్యాసి పాల్గొన్నారు.

## యావత్ భారతదేశ అందరి కల నెరవేరింది - ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు ప్రభాతవార్త : అయోధ్యలో శ్రీరాముని ప్రాణప్రతిష్టతో యావత్ భారతదేశంలోని అందరి చిరకాల కల నెరవేరిందని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మండలం ఆగర్తిపాలెం గ్రామ రామాలయంలో సోమవారం అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా జరిగిన ఉత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా శ్రీరాముని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ శ్రీరాముని ప్రాణ ప్రతిష్టతో ప్రతి పల్లె, ప్రతి వాడ, ప్రతి వార్డుల్లో పండగ వాతావరణం చోటుచేసుకుందన్నారు. ప్రతి ఒక్కరూ జై శ్రీరామ్ అంటూ ఆధ్యాత్మికత లో మునిగిపోయారన్నారు. భారతదేశంలోని ప్రతి ఒక్కరు శ్రీరాముని కటాక్షంతో అష్ట ఐశ్వర్యాలతో, ఆరోగ్యంగా, పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీరాముని కోరుకున్నానని ఎమ్మెల్యే నిమ్మల తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పెచ్చెట్టి బాబు, గిడుగు కిరణ్, ఉంగరాల నరసింహారావు, కావలి శ్రీను, పొలినాటి ఏసు, కోరవాసు తదితరులు పాల్గొన్నారు

## నాటి కర సేవలకు నేడు సత్కారం



చాట్రాయి, జనవరి 22, ప్రభాతవార్త నాడు అయోధ్యలో బాబ్రీ మసీదును కూల్చేందుకు చాట్రాయి నుండి బయలుదేరి వెళ్లిన కర సేవకులకు నేడు అయోధ్యలో రాముని ప్రతిష్ట కార్యక్రమం జరిగినందున నాటి కర సేవకులకు నేడు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాడు చాట్రాయి నుండి 9 మంది భక్తులు అయోధ్యకు కర సేవకు తరలి వెళ్ళగా ప్రస్తుతం వారిలో ఇద్దరు వృద్ధాప్యంతో మృతి చెందగా మిగిలిన ఏడుగురికి చాట్రాయి శ్రీరామ తీర్థ ట్రస్ట్ కమిటీ దుశ్శాలువాతో సత్కరించింది. ఇటువంటి ఎంతోమంది భక్తులు ఎన్నో పోరాటాలు చేయటం వల్ల 500 సంవత్సరాల నాటి కల నెరవేరిందని అయోధ్యలో శ్రీరామచంద్రమూర్తి కొలువు తీరటానికి ఎందరో రామ భక్తులు ప్రాణాలు కోల్పోయారని మనం జీవించి ఉండగా ఈ మహత్తర కార్యక్రమాన్ని కనులారా వీక్షించటం ఆనందదాయకమని పలువురు కొనియాడారు. నాడు కర సేవకు వెళ్లిన భక్తులు కూడా సత్కారం చేయడంతో ఉప్పొంగిపోయి జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అయోధ్యలో రామాలయ నిర్మాణం చేయాలనే సంకల్పం భారతదేశ జాతికే కాకుండా ప్రపంచానికే గుర్తింపు వచ్చిందని పలువురు వక్తలు ప్రశంసించారు. నాడు కర సేవకు వెళ్లిన వారిలో చాట్రాయి కి చెందిన గడ్డం సంజీవరెడ్డి, తోటకూర వెంకటేశ్వరరావు, గోల్కొండ చెన్నారావు, పోతిరెడ్డిపల్లి చెన్నారావు, ఆదిమూలం నాగమోహన్ శర్మ,ఇజ్జిగిరి రాధాకృష్ణ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో దామెర బుచ్చిబాబు,చెన్నారెడ్డి,వేణు, మహేష్, నరసింహారెడ్డి, పుల్లయ్య, సత్యనారాయణ రెడ్డి, కేశవ, ముత్తారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## తపన ఫౌండేషన్ మంచినీటి ట్యాంకర్ వితరణ



నూజివీడు,(చాట్రాయి)జనవరి 22, ప్రభాతవార్త : నూజివీడు పట్టణ ప్రజల త్రాగునీటి అవసరాలను వినియోగించుకునేందుకు తపన ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన నూతన వాటర్ ట్యాంకర్ ను తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ ప్రారంభించారు. నూజివీడులోని డి ఏ ఆర్ కాలేజీ ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో తపన ఫౌండేషన్ నూతన ట్యాంకర్ ను గారపాటి చౌదరి ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ జరిగే రోజున నూజివీడు పట్టణ ప్రజల త్రాగునీటి అవసరాలకు తపన ఫౌండేషన్ ద్వారా మంచినీటి ట్యాంకర్ ను అందించడం ఆనందంగా ఉందని, త్రాగునీటి సమస్య ఉన్నవారు తమ తపన ఫౌండేషన్ వాటర్ ట్యాంకర్ ను ఉచితంగా ఉపయోగించుకోవచ్చని అన్నారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 20కి పైగా ఉచిత మంచినీటి టాంకర్లు సేవలు అందిస్తున్నాయి అని గారపాటి చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నూజివీడు నియోజకవర్గ కన్వీనర్ జి ఆర్ కే రంగారావు, ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ, నూజివీడు నియోజకవర్గ జనసేన నాయకులు ముత్యాల కామేష్, నూజివీడు మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు ఇంటూరి చంటి , హైకోర్టు న్యాయవాది సింగపూర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## అత్తిలి పీహెచ్ సి ని తనిఖీ చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష రాష్ట్ర నోడల్ అధికారి.

అత్తిలి – జనవరి 22( ప్రభాత వార్త ): అత్తిలి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జగనన్న ఆరోగ్య సురక్ష రాష్ట్ర నోడల్ అధికారి జే . విజయ లక్ష్మి తనిఖీ చేసారు .జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాలను ఆరోగ్యశ్రీ కార్డులు తదితర అంశాలపై తనిఖీ చేసారు. 4 వ సచివాలయంలో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ పై వివరాలు తెలుసుకున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వచ్చిన వారికీ కళ్లజోళ్లు పంపిణి చేసారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డి . మహేశ్వరరావు ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ ఎస్ . కీర్తి ఎస్ ఎన్ హెచ్ ఎం సురేష్ పి.హెచ్ సి వైద్యాధికారి కె . నాగరాజు ,ఎంపిడిఓ ఎండి . అమీలు జమా ,ఎస్ హెచ్ ఏ . గనిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ డ్రైవర్లకు సత్కారం

అత్తిలి – జనవరి 22( ప్రభాత వార్త ):తణుకు డిపో లో రోడ్ భద్రతా మాసోత్సవాలు ఉత్తమ డ్రైవర్లకు సత్కారం . అత్తిలి – జనవరి 22( ప్రభాత వార్త ):నిర్వహిస్తున్నమని 15నుండి ఫిబ్రవరి 14వరకు నిర్వహించే ఈ కార్యక్రమాలలో భాగంగా తణుకు గారేజ్ ఆవరణలో 15 న తణుకు టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.నాగరాజు తో ప్రారంభోత్సవ సభ నిర్వహించామని, 18 న నర్సాపురం వై ఎన్ కళాశాల హెచ్చార్డీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చినమిల్లి శ్రీనివాస్ చే మానసిక ప్రశాంతత తరగతి నిర్వహించి డ్రైవర్ లకు, మెకానిక్ లకు కౌన్సిలింగ్ ఇప్పించామని డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ తెలియచేశారు. బస్ లు అన్ని ప్రత్యేకం గా తనిఖీ చేసి మెయింటనెన్స్ చేయిస్తున్నామని, మెయింటనెన్స్ రోజుల్లో లో భాగంగా 23 న బ్రేక్ ఇన్స్పెక్టర్ సంజీవకుమార్ చే తణుకు డిపో ఉత్తమ డ్రైవర్లను, మెకానిక్ లను సత్కరించదలచామని, 24 న రోడ్ షో నిర్వహించి ఆర్టీసీ డ్రైవర్ లనే కాకుండా అన్ని తరహా డ్రైవర్ లకు ప్రత్యేక అభినందనలు తెలియచేస్తామని తణుకు డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ తెలియచేశారు.

# కమనీయం సీతారాముల కళ్యాణం


## కన్నుల పండుగగా శోభా యాత్ర

ఆగిరిపల్లి జనవరి 22 ప్రభాత వార్త.: అయోధ్య లో రాముల వారికి వారి ప్రతిష్ఠ సందర్భముగా స్థానిక కోదండ రామాలయం వద్ద సోమవారం ఉదయం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆలయం వద్ద అభిషేకం అర్చన విశేషఅలంరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేదాంతం రవికుమార్ నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం రామభక్తులచే జై శ్రీరామ్ జై శ్రీరామ్ అనే భక్తుల నామస్మరణ తో శోభా యాత్ర మేళతాళాలతో కార్లు బైకులపై కన్నుల పండుగగా



నిర్వహించారు. కాషాయ మయమైన ఆగిరిపల్లి పురవీదులు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు యువజన సంఘం వారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామ నామ సంకీర్తనలతో దద్దరిల్లిన గ్రామాలు





చాట్రాయి, జనవరి 22, ప్రభాతవార్త : అయోధ్యలో శ్రీరామచంద్రమూర్తి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా చాట్రాయి మండలంలో పలు గ్రామాల్లో ఉన్న దేవాలయాలలో రామనామ సంకీర్తనతో దద్దరిల్లిపోయాయి. ఉదయం నుండే ఆలయాలను భక్తులు అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరామచంద్రుని ప్రతిష్ట కార్యక్రమం కోసం సంకీర్తనలు చేశారు. మండల కేంద్రమైన చాట్రాయిలో వేంచేసి ఉన్న రామాలయం వద్ద ముఖ్యంగా యువకులు ద్విచక్ర వాహనాలకు హనుమంతుని జెండాలను కట్టి గ్రామం మొత్తం శోభాయాత్ర నిర్వహించారు. జై శ్రీరామ్ జై హనుమాన్ అంటూ నినాదాలు చేసుకుంటూ భక్తిపారవశంతో స్వామివారిని కొలిచారు. అనంతరం ఆలయంలో శ్రీరామ సంకీర్తన చేయగా ఆలయం వద్ద తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో అయోధ్య రామున్ని ప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఏర్పాటుచేసిన లైవ్ టెలికాస్ట్ ను భక్తులు కనులారా చూస్తూ శ్రీరామ సంకీర్తన చేశారు. ప్రతిష్ట అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా మండలంలోని చనుబండ గ్రామంలో అపర భద్రాద్రిగా పేరుగాంచిన కోదండరాముని ఆలయంలో అత్యంత వైభవంగా శ్రీరామచంద్రునికి పూజలు నిర్వహించగా భక్తులు వేలాదిమంది తరలివచ్చారు. గ్రామం మొత్తం రామస్వామి చేస్తూ ఊరేగింపు చేయగా గ్రామంలో పండుగ వాతావరణం కొట్టొచ్చినట్టు కనపడింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగాభక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలో ఆరుగొలను పేట, జనార్ధనవరం, చిత్తపూరు, పోలవరం, సోమవరం, తుమ్మగూడెం, బూరుగు గూడెం, నరసింహారావు పాలెం, పర్వతాపురం కోటపాడు చిన్నంపేట తదితర గ్రామాలలో కూడా శ్రీరామచంద్రమూర్తి నామస్మరణ చేస్తూ భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## 500 సంవత్సరాల రామభక్తుల పోరాటం నెరవేరింది

### - తపన ఫౌండేషన్ అధినేత సీతారామ చౌదరి




నూజివీడు(చాట్రాయి) జనవరి 22, ప్రభాతవార్త : రామ భక్తుల సహనం, సామర్థ్యంతో 500 సంవత్సరాల పోరాటం ఫలించిందని, నూజివీడు నుండి న్యూయార్క్ వరకు అంతా రామమయం అయిందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. నూజివీడు హనుమాన్ సేన ఆధ్వర్యంలో తపన ఫౌండేషన్ సహకారంతో అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సోమవారం డి ఏ ఆర్ కాలేజీ ప్రాంగణం వద్ద ప్రత్యేక ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ హాజరయ్యారు. బాలరాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా అయోధ్య కరసేవలో పాల్గొన్న నూజివీడు కి చెందిన కరసేవకులు అవారపు సత్యనారాయణ, కలపాల రామారావు, వెలివెల శోభనాచలం, సుంకర శ్రీనివాస రావు లను గారపాటి చౌదరి, అనంత శ్రీరామ్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.కరసేవకులకు గారపాటి చౌదరి పాదాభివందనం చేశారు.బాలరాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఎల్ఈడి స్క్రీన్ లో వీక్షించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో గారపాటి చౌదరి మాట్లాడుతూ 500 సంవత్సరాల పోరాటం ఫలించిందని, అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ చూసే భాగ్యం లభించడం మన అందరి అదృష్టం అన్నారు. ఇంత కాలం అయోధ్య ఆలయంలో శ్రీరాముడు లేకపోయినా రామ భక్తుల హృదయాల్లో ఆయన కొలువై ఉన్నారని అన్నారు. సినీ గేయ రచయిత అనంద శ్రీరామ్ శ్రీరామునిపై పాటలు పాడి రామ భక్తుల్లో అలరించారు. పెద్ద సంఖ్యలో రామభక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించి, అనంతరం నిర్వహించిన భారీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ముందుగా రాజ గోపాల స్వామి గుడి నుండి డిఆర్ఏ కాలేజీ వరకు స్వామివారి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శోడిశెట్టి పవన్ సూర్య, దోశేపాటి భాస్కర్ రావు, పి. కిషోర్, బిజెపి నూజివీడు నియోజకవర్గం జి ఆర్ కె రంగారావు, ముత్యాల కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రయాణికులకు బహుమతులు

అత్తిలి – జనవరి 22( ప్రభాత వార్తా ):తణుకు బస్ స్టేషన్ ప్రాంగణం లో జనవరి 1 నుండి 15 వరకు తణుకు - నర్సాపురం, తణుకు - రాజమండ్రి ( ఉండ్రాజవరం ), తణుకు - భీమవరం ( ఈదూరు ) రూట్ల లో ప్రయాణించిన ప్రయాణికుల టికెట్స్ కు డ్రా నిర్వహించి డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ విజేతలను ప్రకటించారు. నర్సాపురం రూట్ లో సిహెచ్ సత్యశ్రీ , పి. త్రివేణి రాజమండ్రి రూట్ లో కే.సత్యవతి . ఎమ్ మహాలక్ష్మి భీమవరం రూట్ లో పి. వాణిశ్రీ, పి. జాన్సీ రాణి గెలుపొందారని డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ తెలిపారు. జనవరి 1 డ్రా విజేతలకు షాలేం పెన్ కార్నర్ వారు స్పాన్సర్ చేసిన బహుమతులని డిపో మేనేజర్ గిరిధర్ కుమార్ అందచేశారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ రమణమూర్తి, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పున్నయ్య, బి వి కే.రావు, గారేజ్ ఇంచార్జి శ్రీనివాస్ , జనరల్ ఏ డిసి రామకృష్ణ,డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ లాల్, ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ వాసు,ప్రయాణికులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ చే పానకం పంపిణి

అత్తిలి – జనవరి 22( ప్రభాత వార్తా ):వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారి తణుకు వాసవి క్లబ్ రాయల్స్ ఆధ్వర్యంలో అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ ను పురస్కరించుకుని తణుకు కోర్టు ఎదురుగా 6000 మందికి పానకం పంపిణీ చేశారు. ఈ కార్యమంలో క్లబ్ అధ్యక్షుడు శీమకుర్తి శ్రీనివాసరావు, సెక్రటరీ బలభద్ర ప్రకాష్, కోశాధికారి మరడుగుల మూర్తి ,రీజియన్ ఛైర్మెన్ సొలసు వెంకట సత్య రామకృష్ణ,రీజియన్ సెక్రటరీ గుడిమెట్ల రాజేశ్వరరావు, జోన్ ఛైర్పర్సన్ ఆకుల వేద కుమారి, డిపిఓ కే వి ఆర్ బాలకృష్ణ మూర్తి, జల్లూరి జగదీష్ కుమార్, జవ్వది వీరభద్రయ్య ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

## అరెస్ట్ అయిన అంగన్వాడీలను విడుదల చేయండి

అత్తిలి – జనవరి 22( ప్రభాత వార్త ):అరెస్ట్ చేసిన అంగన్వాడీ కార్మికులను, సిఐటియు నాయకులను వెంటనే విడుదల చేయాలని సిఐటియు నాయకులు కామన మునిస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెప్పుకుందాము ముఖ్యమంత్రి కార్యక్రమంలో అంగన్వాడీలు కోటి సంతకాలతో అమరావతి వెళ్ళగా అక్కడ అక్రమంగా అంగన్వాడి కార్మికులను, సిఐటియు నాయకులను అరెస్ట్ చేశారన్నారు. అంగన్వాడీ కార్మికుల సమస్య లు పరిష్కరించకుండా అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్య క్రమంలో సీఐటీయూ నాయకులు గార రంగారావు,కడలి వీరారాజు, ఏ.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రేలంగిలో ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట

అత్తిలి – జనవరి 22( ప్రభాత వార్త ):అభయ ఆంజనేయుని కరుణా కటక్షం అందరి మీద ఉండాలని రాష్ట్ర పౌరసరఫరాల వినియోగదారులు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. ఇరగవరం మండలం రేలంగి గ్రామంలో ఉయ్యాల స్థంభం వద్ద భక్తుల విరళాలతో ఏర్పాటు చేసిన అభయ ఆంజనేయ స్వామి విగ్రహన్ని ప్రతిష్ట మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ వంక రవీంద్ర నాథ్ చేతులు మీద జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ జరుగుతున్న ఈ రోజు రేలంగిలో ఆంజనేయ స్వామి విగ్రహం ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనేక సంవత్సరాల కల ఈరోజు నెరవేరిందన్నారు. ఆ శ్రీరాముని చల్లని దీవెనలు రాష్ట్ర ప్రజలందరికీ కలుగజేయాలనీ, రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. మనకు కష్ట, నష్టల నుండి మనల్ని కాపాడి, మంచి మనో ధైర్యాన్నిచేది ఆంజనేయు స్వామి అని అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డికి ఆంజనేయస్వామి మంచి మనోధైర్యాన్ని అందించి, వచ్చే ఎనికల్లో భారీ విజయం సాధించాలని మళ్లీ ఆయన ఆంధ్రప్రదేశ్ కు సీఎంగా గెలుపొంది రాష్ట్రానికి మంచి పరిపాలన అందివ్వాలని ఆ స్వామిని కోరుకున్నాని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షులు పులుపు అనిల్ దంపతులు, శిరిగినీడి శివరామ కృష్ణ దంపతులు, గాంధీ, వేంకటేశ్వరరావు, సర్పంచ్ చేబ్రోలు స్వరాజ్యం, నాయకులు పులుపు సునీల్, చేబ్రోలు పెద్దిరాజు, వద్దే మార్కేండేయులు ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# దేశాప్రగతి తరగతిగది నుండే మొదలవుతుంది :జడ్.పి. చైర్పర్సన్ పద్మశ్రీ

భీమవరం జనవరి 22 ప్రభాతవార్త : దేశ ప్రగతి తరగతి గది నుండే ప్రారంభమవుతుందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంట పద్మశ్రీ అన్నారు. సోమవారం స్థానిక ఏ ఆర్ కె ఆర్ మున్సిపల్ హై స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతితో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ గంటా పద్మశ్రీ పాల్గొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, మున్సిపల్ హై స్కూల్ లో చదువుతున్న సుమారు 13,500 మంది విద్యార్థులకు విజయకేతనం పేరుతో ముద్రించబడిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యతోనే ప్రగతి అని నమ్మి కోట్లాది రూపాయలు విద్య కొరకు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. అలాగే అమ్మ ఒడి, విద్యార్థులకు దుస్తులు, షూస్, బెల్ట్ తదితర వస్తువులతో పాటు, ట్యాబ్ లు అందజేయడం, పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధి, పోషక విలువలు కలిగిన గోరుముద్ద వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుచున్నదన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలతో కొంతైనా భాగస్వామ్యం కావాలని ఆలోచన చేసి సుమారు రూ.50 లక్షల రూపాయల నిధులతో ఉమ్మడి జిల్లాల విద్యార్థులకు పంపిణీ నిమిత్తం 35 వేల పుస్తకాలను పుస్తకాలను ప్రచురణ చేయించడం జరిగిందన్నారు. పరీక్షలను దృష్టిలో ఉంచుకొని సెల్ ఫోన్లు, టివిలు వంటి మాధ్యమాలతో దూరంగా ఉండి ఏకాగ్రతతో చదవాలని అన్నారు. పదో తరగతి మార్కులు తోనే గుర్తింపు ఉంటుందన్నారు. పదో తరగతి ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించిన వారికి బహుమతిగా ఇవ్వాలని సభా ముఖంగా ఉమ్మడి జిల్లా విద్యార్థులను ఆమె కోరారు. స్టడీ మెటీరియల్ పై వారం, వారం పరీక్షలను నిర్వహించాలని ఉపాధ్యాయులను కోరారు. ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత చెందిన విద్యార్థులకు, చదువులో వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ చూపి వారు ఉత్తీర్ణత సాధించేందుకు దోహదపడిన ఉపాధ్యాయులకు బహుమతులు ఉంటాయని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ విద్యార్థి దశలో కష్టపడి చదివితేనే మీ జీవితం స్థిరపడుతుందని విద్యార్థులకు హితవు పలికారు. అన్ని పరీక్షల్లోనూ పదవ తరగతి పరీక్షలు ఉంటాయని, ఎవరు భయపడవలసిన అవసరం లేదన్నారు. పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధిస్తేనే గర్వంగా ఉంటుందన్నారు. చదివిన పాఠాలను ఎప్పటికప్పుడు మననం చేసుకోవాలన్నారు. అప్పుడే ఉత్తమ ఫలితాలను సాధించగలరు అన్నారు. ప్రతి సబ్జెక్టుపై అవగాహన, పట్టు సాధించడం అనేవి ప్రధానంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కె శ్రీనివాసులు



రాజు, జిల్లా పరిషత్తు సిఇవో కెయస్ యస్ సుబ్బారావు, పశ్చిమగోదావరి జిల్లా డిఈవో ఆర్ వెంకట రమణ, ఏలూరు జిల్లా డిఈవో శ్యామ్ సుందర్, డివిఇవో ఏవి అప్పారావు, డిప్యూటీ డిఈవో శ్రీరామ్, యంపిడివో కె వెంకట లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు కాండ్రేగుల నరసింహారావు, వి వెంకటరావు (ఆకివీడు), పి సోమేశ్వరరావు ( కాళ్ళ), ఆకివీడు యంపిపి కె జయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు ఏ వివి సత్యనారాయణ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పి సుగుణ కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్చ్ 9న జరిగే లోక్ అదాలత్లో ఈ కేసులు రాజీ చేసుకోవచ్చు... సివిల్ జడ్జి మధు



చింతలపూడి ప్రభాతవార్త జనవరి 22..లో సి. మధు బాబు చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి (ఫ్రంట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ మార్చ్ 9. న చింతలపూడి కోర్టు మరియు జిల్లాలో వున్న అన్ని కోర్టులలో జరుగు జాతీయ లోక్ అదాలత్ లో ఈ క్రింది సదుపాయించిన కేసుల రాజీ చేసుకోవచ్చని అవి రాజీ పడదగు క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంక్ బకాయి కేసులు, మనోవర్తి కేసులు, గృహహింస కేసులు, ప్రామిసరి నోటు కేసులు, భూమి తగాదా కేసులు రాజీ చేసుకోవచ్చని, అలాగే ప్రీ లిటిగేషన్ కేసులు గా బ్యాంక్ బకాయి కేసులు మరియు టెలిఫోన్ బకాయి కేసులు రాజీ చేసుకోవాలని కక్షిదారులకు పత్రికా ముఖంగా తెలియ చేస్తున్నారు. చిన్న చిన్న రాజీ పడు కేసులతో కోర్టులలో కేసులు పెండింగ్ ఎక్కువ అవుతున్నవని, కేసులు రాజీ చేసుకొనుట వల్ల కోర్టులలో కేసుల భారాన్ని తగ్గించ వచ్చని, జాతీయ లోక్ అదాలత్ లో కేసుల రాజీ చేసుకొనుట వల్ల ఇరు పక్షాలు గెలిచినట్లు అని, లోక్ అదాలత్ లో రాజీ అయిన కేసులకు అప్పీల్ వుండదని, సివిల్ కేసులు రాజీ చేసుకొనుట వల్ల కోర్టుకు కట్టిన కోర్టు ఫీజు తిరిగి తీసుకోవచ్చని, రాజీయే రాజమార్గమని, కోర్టులలో కేసులు పెండింగ్ వున్న కక్షిదారులు మార్చి నెలలో జరుగు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని, జాతీయ లోక్ అదాలత్ కు పోలీసులు, పారా లీగల్ వాలంటీర్ లు, పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా వారు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలుపుతూ, ప్రతి రోజు కోర్టు లో ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్ ల ద్వారా కేసులు రాజీ చేస్తున్నారని కక్షిదారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యే ఎలీజాపై పలువురు ఆరోపణలు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా మండలంలోని పలువురు సర్పంచులు, ఎమ్పీటీసీలకు సరైన గౌరవం ఇవ్వక, వారు చెప్పుకున్న ప్రజాసమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేసి, పార్టీని అప్రతిష్ట పాలు చేశారని పలువురు వైసీపీ నాయకులు ఆరోపించారు. మండలంలోని పంగిడిగూడెంలో సోమవారం సాయంత్రం చింతలపూడి నియోజకవర్గ వైసీపీ అబ్జర్వర్ కంభం విజయరాజును పరిచయం చేయడానికి పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీపీ కొదమ జ్యోతి, వైసీపీ సీనియర్ నాయకులు మండవల్లి విజయసారథి, మండల పార్టీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, మండల సచివాలయాల కన్వీనర్ గుర్రాల పార్థసారథి, ఎమ్పీటీసీలు కొయ్య రమారెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. వైసీపీ నాయకుడు కొప్పుల రవివర్ధనరెడ్డి మాట్లాడుతూ వైసీపీ విజయానికి తాము చేసిన శ్రమను వివరించారు. ఎంపీపీ కొదమ జ్యోతికి కనీస గౌరవం లేదని ఆరోపించారు. దీనిపై విజయరాజు మాట్లాడుతూ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను జిల్లా, రాష్ట్ర వైసీపీ నాయకులకు తెలియజేస్తానన్నారు. రాబోయే ఎన్నికల్లో విభేదాలు విడనాడి వైసీపీ ఘన విజయానికి అందరూ సహకరించాలని కోరారు.

# భూపతి శ్రీనివాసవర్మ ఆధ్వర్యంలో స్వచ్ఛతా కార్యక్రమం

భీమవరం జనవరి 22 ప్రభాతవార్త :అయోధ్యలో శ్రీ రాముని ఆలయ ప్రతిష్ఠాపనను పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు జనవరి 14 నుండి 22 వరకు జరుగుతున్న ప్రత్యేక స్వచ్ఛతా అభియాన్ కార్యక్రమంలో భాగంగా భీమవరం నాలుగో వార్డ్ నరసయ్య అగ్రహారం శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కాయిత సురేంద్ర, పితాని వెంకటేశ్వరరావు, అందే త్రిమూర్తులు, కలిదిండి వినోద్ కుమార్ వర్మ, శనగవరపు గోవర్ధన్, కుక్కల లక్ష్మి, ముంగర వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు. దేవాలయాన్ని శుభ్రం చేసి ప్రత్యేక పూజలు చేశారు. భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ హిందువుల చిరకాల స్వప్నం, 500 ఏళ్ల పోరాట ఫలితం రామ మందిర నిర్మాణం నిజమైన అద్భుత క్షణం జనవరి 22 న కల సాకారమైన తరుణం. ఈ కార్యక్రమాన్ని అందరూ భక్తిశ్రద్ధతో అయోధ్యలో నిర్వహించే ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించి శ్రీరాముని కరుణ కటాక్షాలు పొందుదామని, సాయంత్రం 6 గంటలకు మన ఇంటి ముందు దీపాలు వెలిగించి బాలరామున్ని మన ఇంట్లో



ఆహ్వానిద్దామని ఆయన అన్నారు.

# శ్రీరాముని శోభాయాత్ర....

ఉండి. జనవరి22. ప్రభాతవార్త : అయోధ్యలోని శ్రీ బలరాముని విగ్రహ ప్రతిష్ట పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాలలో శ్రీరాముని శోభాయాత్ర బైక్ ర్యాలీలు మేళ తాళాలు తీన్మార్ డప్పుల మధ్య శ్రీరాముని విగ్రహాలను సోమవారం ఊరేగించడం జరిగింది. మండల పరిధిలోని ఉండి, పాములపర్రు, కలుగొట్ల, ఆరేడు, ఎన్ ఆర్ పి అగ్రహారం, చెరుకువాడ, పాందువ, మహాదేవపట్నం, ఎండగండి, పెదపులేరు ,చిలుకూరు గ్రామాలలో ఉదయం నుండి భక్తులు రామాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాలలో శోభాయాత్రులు బైక్ ర్యాలీలు తో పాటుగా గ్రామ పురవీధుల్లో సీతా సమేత శ్రీరాములు విగ్రహాలను ఊరేగింపు చేశారు. భక్తులు ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఉండి రామాలయంలో స్థానిక ఎమ్మెల్యే మంతెన రామరాజు రామాయణ పారాయణం చేసిన చేతనను అభినందించారు. పాముల పర్రు లో తీన్మార్ డప్పులతో రాముని విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం స్థానిక రామాలయంలో అఖండ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు పోతినేటి లక్ష్మీనారాయణ నక్క బాలకోటేశ్వరరావు, కేస న ఉమామహేశ్వరరావు,



కోమటి నాగేశ్వరరావు, కేసన యాదగిరి, కేసన శాంతి కుమారి బలుసులరావు, వర్రె సుబ్బారావు పోతినేడి శ్రీనివాస్, ఒరేయ్ నరసింహమూర్తి, తోట శ్రీరాములు మహంకాళి, పోతినేడి లీలా కృష్ణ, గజ్జల నాగేశ్వరరావు దుర్గాప్రసాద్, గంధం రాంబాబు, చిలిగిశెట్టి నరసింహారావ, చిన్నిమిల్లి రాజు, నిమ్మల రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల ముట్టడికి బస్టాండ్లలో సుడిగాలి పర్యటన చేసిన ఎస్పీ

ప్రభాతవార్త-ఏలూరు : అంగన్వాడీ కార్యకర్తలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇంటి ముట్టడికి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో ఎటువంటి అనుమతులు లేవని విజయవాడ పోలీసులు స్పష్టం చేసిన నేపథ్యంలో ఏలూరులో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లను, కలపర్రు టోల్ గేట్లు వద్ద జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి సుడిగాలి పర్యటన చేసి ఉద్యోగ నిర్వహణలో సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రశాంతి మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు విజయవాడ వెళ్ళుటకు అనుమతులు లేవన్నారు. అంగన్వాడీ కార్యకర్తల పేరుతో అసాంఘిక, అల్లరి మూకలు చేరి ప్రజా శాంతికి విఘాతం కలుగుతుందనే ముందస్తు జాగ్రత్తలో భాగంగా ఏలూరు జిల్లాలో గట్టి బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఇంటి ముట్టడి కార్యక్రమానికి అంగన్వాడీ కార్యకర్తలు వెళ్లి ఇబ్బంది పడవద్దని అంగన్వాడీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.




## డాక్టరేట్ అందుకున్న పిప్పళ్ల కు సత్కారం

భీమవరం జనవరి 22 ప్రభాతవార్త : అమెరికా దేశ లాస్ ఏంజిల్స్ యునైటెడ్ థియోలాజికల్ రీసెర్చ్ యూనివర్సిటీ చికాగో వారు భీమవరం ప్రముఖ సంగీత విద్వాంసులు పిప్పళ్ల ప్రసాద్ కు డాక్టరేట్ అందించింది. 30 వేల భజనలు సంకీర్తనలు చేసి దేశ విదేశాలలో చేసి అధ్యాత్మిక చైతన్య కలిగిస్తున్న పిప్పళ్ళ ప్రసాద్ కు డాక్టరేట్ అందించింది. ఈ సందర్భంగా ఆనంద పౌండేషన్ శ్రీరామ ప్రతిష్ఠ కళ్యాణ మహోత్సవంలో ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు. చాలా చిన్న స్థాయిగా ఉన్న సంగీత లక్ష్మి సేవలో పునీతుడైనని, డాక్టరేట్ అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం ఆయన ఆలపించిన సంగీత వేణుగానం అందరినీ ఆకట్టుకుంది. ఉద్దరాజు కాశీ విశ్వనాథ రాజు, చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ఓటర్ల జాబితా విడుదల...

ఉండి. జనవరి22. ప్రభాత వార్త : ఉండి నియోజకవర్గ పరిధిలో నాలుగు మండలాల ఓటర్ల జాబితా స్థానిక తాసిల్దార్ ఏడిద శ్రీనివాస్ డిప్యూటీ తాసిల్దారు వీరాస్వామి నాయుడు సోమవారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. 238 పోలిక్ కేంద్రాలలో మొత్తం ఓటర్లు రెండు లక్షల 22,9 99 గా నమోదైనట్లు తెలిపారు. పురుషులు, లక్ష 9 వేల 414 కాగా స్త్రీలు, లక్ష 13, 583, ట్రాంజెండర్ ఇద్దరూ, మొత్తం 2 లక్షల ఇరవై రెండు వేల 999, మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఆకివీడు మండలం పురుష ఓటర్లు 29 వేల పదిమంది. స్త్రీలు ఓటర్లు 30,497 ఒక ట్రాంజెండర్ కాగా, కాళ్ల మండలం పురుష ఓటర్లు 27,790 మంది కాగా, స్త్రీలు ఓటర్లు 28,321 మంది కాగా, ఒక ట్రాంజెండర్, పాలకోడేరు మండలంలో పురుషులు ఓటర్లు 27,191 మంది కాగా స్త్రీ ఓటర్లు 28,247 మంది. ఉండి మండలం పురుష ఓటర్లు 25,423 మంది కాగా స్త్రీ ఓటర్లు 26,518 మంది గా నమోదయ్యారు. మొత్తం నియోజవర్గ పరిధిలో2, 22,999 మంది ఓటర్లు ఉన్నట్లు వారు తెలిపారు.



## అందుబాటులో ఓటర్ల జాబితా



పోదూరు, జనవరి-22, ప్రభాతవార్త: మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద వచ్చే సార్వత్రిక ఎన్నికలకు దృష్ట్యా ఓటర్ల జాబితాను సోమవారం నోటీస్ బోర్డు లో ఉంచడం జరిగిందని స్థానిక తహసిల్దార్ ఆర్ వి కృష్ణారావు సోమవారం తెలిపారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత బిఎల్వో లకు తెలియపరచాలని కోరారు. సోమవారం అన్ని గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను అర్ ఐ కె రాంబాబుతో కలిసి ఆయన పరిశీలించారు.

## అన్నసంతర్పణతో ముగిసిన మొగధారమ్మ అమ్మవారి జాతర

మొగల్తూరు జనవరి 21 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామపంచాయతీలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ బందరు మొగధారమ్మ అమ్మవారి 129 వ ఉత్సవ మహోత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. గ్రామానికి చెందిన భక్తుడు కత్తుల కృష్ణ అమ్మవారికి నాలుగు కేజీలు వెండి కిరీటం బహుకరించగా మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు చేతుల మీదుగా శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు. పేరుపాలెం గ్రామానికి చెందిన కొబ్బరికాయల వ్యాపారి సత్తినేని రామకృష్ణ-సత్యవతి దంపతుల చే అమ్మవారికి సమర్పించిన 18 కేజీలు లడ్డు ప్రసాదాన్ని కమిటీ సభ్యులు వేలం పాట నిర్వహించగా గ్రామానికి చెందిన పేరుపాలెం పెద్దిరాజు 32 వేల రూపాయలకు పాడుకున్నారు. ఆదివారం అమ్మవారి ఆలయ ఆవరణలో భారీ అన్న సమారాధన మొగధరమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహించారు. అతిథులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకులకు గ్రామీ న్యాచురల్ హైదరాబాద్ కు చెందిన చౌదుల రాజు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు. మహా చల్ ముగింపు సందర్భంగా ఆలయ ఆవరణలో సుమారుగా 5000 మంది భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. అన్న సందర్భంగా ఈ ఏడాది కమిటీ సభ్యులు హుషారుగా భక్తులకు వెజిటేరియన్ తో పాటు నాన్ వెజిటేరియన్ కూడా ఏర్పాటు చేశారు

## మండలంలో వివిధ గ్రామాల్లో మరుమోగిన రామాలయాలు

మొగల్తూరు జనవరి 22 ప్రభాతవార్త :మొగల్తూరు మండలం అయోధ్య బాల రాముడు ప్రాణ ప్రతిష్ట సందర్భముగా వివిధ గ్రామాల్లో అనగా జగన్నాధపురం పాతపాడు కొత్త ట పేరుపాలెం సౌత్ పేరుపాలెం నార్త్ కేపీ పాలెం సౌత్ కేపీ పాలెం నార్త్ ముత్యాలపల్లి మోడీ రామన్నపాలెం సేరేపాలెం సిరిపాలెం కొత్తూరు గ్రామాలలో సోమవారం రామాలయాలు భక్తులతో కలకల్లాడాయి భక్తులు ఉదయం నుండి ఆలయ ఆవరణలో రామకీర్తనలు భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు అనంతరం భక్తులు శ్రీరాముడికి పూజలు నిర్వహించి స్వామివారికి పులిహార సలిమిడి పానకం నైవేద్యంగా సమర్పించారు సాయంత్రం ఐదు గంటల సమయంలో వివిధ గ్రామాల్లో స్వామివారిని ఊరేగించారు అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు భక్తులు దీపారాధన అనంతరం భక్తులు తలపై వేసుకుని శ్రీరాముని కోరికలు తీర్చమని వేడుకున్నారు



## రాష్ట్ర భవిష్యత్‌కు మంచి నిర్ణయం తీసుకోవాలి

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : రాష్ట్ర భవిష్యత్‌కు ప్రజలంతా ఒక మంచి నిర్ణయం తీసుకోవాలని టీడీపీ జంగారెడ్డిగూడెం పట్టణాధ్యక్షుడు రావూరి కృష్ణ కోరారు. సోమవారం జంగారెడ్డిగూడెం పట్టణం ఇందిరానగర్ నాల్గవ వార్డులో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడారు. జనసేన కౌన్సిలర్ వలవల తాతాజీ మాట్లాడుతూ తెలుగుదేశం - జనసేన రూపొందించిన 11 గ్యారంటీలను పవన్ కళ్యాణ్, చంద్రబాబు తూచ తప్పకుండా అమలు చేస్తారన్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి 11 పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూటికుంట రాము, చిట్రోజు తాతాజీ, అల్లూరి రామకృష్ణ, షేక్ యాకూబ్,



అన్నపరెడ్డి గంగాధర్, సేలం గోపీ, మద్దిపాటి వినయ్, మోటేపల్లి సురేష్, షేక్ అన్వర్, పీసపాటి అభిరామ్, కాసాని ప్రసాద్, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్నాధపురం జగనన్న లేఔటును పరిచిలించిన హూసింగ్ ఇ ఇ



మొగల్తూరు జనవరి 22 ప్రభాతవార్త: మొగల్తూరు మండలం జగన్నాధపురంలో జగనన్న లేఔటులను హూసింగ్ ఇఇ బివి రమణ డిఇ వెంకటేశ్వరరావు కలసి సొమవారం లేఔటులను సందర్శించారు ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతం లో లోతట్టు ఉన్న లేఔట్ ను రెండవసారి ఫిల్లింగ్ చేసి మరియు అప్రోచ్ రోడ్డు లు నిర్మించి జగనన్న పట్ట లబ్దిదారులు కు గృహ నిర్మాణం చేసుకొనుటకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా వసతులు ఉన్నాయా లేవా అని పరిశీలించామన్నారు అలగే మొత్తం 20 పట్టలకు గాను 3 గృహ నిర్మాణం చెప్పట్టియున్నారు ఈ కార్యక్రమం లో ఎఇ మరియు వర్క్ ఇన్స్పెక్టర్ మరియు ఇంజనీఇంగ్ అసిస్టెంట్ పాల్గొన్న వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## స్పందన అర్జీలకు శాశ్వత పారష్కారం దక్కాలి :డి ఆర్ ఓ శివన్నారాయణ రెడ్డి

భీమవరం జనవరి 22 ప్రభాతవార్త : స్పందనలో వచ్చిన దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు జిల్లా రెవెన్యూ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన దరఖాస్తులను జిల్లా రెవిన్యూ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి, డిప్యూటీ ట్రైనీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, డియార్డీఏ పి.డి యన్ వియస్ ప్రసాద్ యాదవ్ లు కలసి ఫిర్యాదుదారుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ స్పందన దరఖాస్తులు మళ్లీ రీ ఓపెన్ అవ్వని విధంగా ఖచ్చితమైన పరిష్కారం చూపాలన్నారు. సుదూర ప్రాంతాల నుండి మన మీద నమ్మకంతో వారి సమస్యల పరిష్కారానికి వస్తారని, దీనిని దృష్టిలో పెట్టుకుని త్వరితగతిన చక్కని పరిష్కారం అర్జీదారులకు చూపాలని జిల్లా రెవిన్యూ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి అధికారులకు



సూచించారు. స్పందన కార్యక్రమం ద్వారా 146 ఫిర్యాదులు స్వీకరించడం జరిగినదిలి వాటిలో వచ్చిన ఫిర్యాదులు కొన్ని విధంగా ఉన్నాయి.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రైనీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, డియార్డీఏ అధికారి యన్ వియస్ ప్రసాద యాదవ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ ట్రిబ్యునల్ అప్పిలేటు మెంబరు మేళం దుర్గా ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## మద్ది ఆంజనేయస్వామి దేవస్థానంలో శోభాయాత్ర

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో సోమవారం వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. తొలుత అయోధ్య బాలరాముని ప్రనాణప్రతిష్ఠ సందర్భంగా ఆంజనేయస్వామి వారికి నిత్య పూజలతో పాటు ప్రత్యేక పూజలను జరిపారు. అనంతరం జరిగిన శోభాయాత్రలో అయోధ్య రామాలయం గురించి అర్చక స్వాములు వివరించారు. తీర్థప్రసాద, అన్నప్రసాద వినియోగం చేశామని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల



కొండలరావు తెలిపారు.

## రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా లింగపాలెం మండలంలో భక్తులు పూజలు



లింగపాలెం ప్రభాకర్ జనవరి 22.....రామ్, జై జై శ్రీరామ్, రామ జన్మభూమి అయోధ్యలో రాముని విగ్రహ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా లింగపాలెం మండల వ్యాప్తంగా పలు రామాలయం లో పూజ కార్యక్రమం లు,జరిగినవి, కోలాటాలు, భజనలు చేశారు, ఊరేగింపులు చేశారు,

# రానున్న ఎన్నికల్లో ఆచంట నుండే పోటీ మాజీ మంత్రి పితాని

పెనుమంట్ర, జనవరి-22, ప్రభాతవార్త: తాను రాజమండ్రి ఎంపిగా పోటీ చేస్తున్నట్లు వైసిపి నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఏది ఎమైనా రానున్న ఎన్నికల్లో ఆచంట నియోజకవర్గం నుంచే ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నట్లు మంత్రి పితాని సత్యనారాయణ స్పష్టం చేశారు. సోమవారం నియోజకవర్గంలో తన గెలుపు కోసం ఇంటింటికి తెలుగుదేశం పార్టీలో బాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ తాను రాజమండ్రి ఎంపిగా పోటీ చేస్తానని వైసిపి నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఏది ఎమైనా రానున్న ఎన్నికల్లో ఆచంట నియోజకవర్గం నుంచే పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. తనను వైసిపిలోకి రావాలని అనేక సార్లు వైసీపీలోని పెద్దలు ఆహ్వానించారని, అనేక హామీలు కూడా ఇచ్చారని గుర్తు చేశారు. నేను నిబద్ధతగల నాయకున్ని టిడిపితోనే నా ప్రయాణం అని అన్నారు. ఉద్యోగులను బదిలీ చేసినట్టు రాజకీయ నాయకులను బదిలీలు చేయడం వైకాపాకే చెల్లిందని అన్నారు.తన పాదయాత్రలో ఎక్కడికి వెళ్లిన వైసిపి ప్రభుత్వంలో మోసపోయాం అని ప్రజలు మొత్తుకుంటున్నారని అన్నారు రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలు టిడిపి, జనసేన వైపు చూస్తున్నాయని అన్నారు. షెడ్యూల్ కులాలను వైసిపి ఇంకా మోసం చేస్తూనే ఉంటుందని అన్నారు.



## పిప్పరలో ఘనంగా శ్రీరామని శోభాయాత్ర

గణపవరం ప్రభాత వార్త జనవరి22: అయోధ్యలో రామ మందిర విగ్రహప్రతిష్ట కార్యక్రమాన్ని పుష్కరించుకుని సోమవారం గణపవరం మండలం పిప్పర గ్రామంలో పార్టీలు అతీతంగా పనిచేస్తున్న ఆధ్యాత్మిక వ్యక్తి అందరివాడు కొలనువాడ సుబ్బరాజు ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా జై శ్రీరామ్ నినాదాలతో శోభాయాత్ర నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ సభ్యులు, గ్రామంలో ఉన్న రామభక్తులు మహిళలు, పురుషులు,యువత,అందరూ కూడా విధిగా పాల్గొనడం జరిగింది.అనంతరం ఈ శోభాయాత్రలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదములు తెలిపిన సుబ్బరాజు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎండి ప్రసాద్, బ్యాంక్ ప్రసాద్,పి.వీరబద్రం, ఐఐ.సత్తిరాజు, కొత్తపల్లి



వెంకట్రాజు,హొటల్ మురళి రాజు,ఎం.అప్పారావు, పాల ప్రసాద్,ఎస్.సుబ్రహ్మణ్యం, అడ్డాడ సాయి,పి.పణి, డి. అంజి,ఎన్.సునీల్ ఎం.వాసు,వి. ప్రసాద్, వి. నాగరాజు,బలువు శ్రీను, ఎస్ సత్తిపండు,బండి ఏసు,ఈ.వెంకన్న,ఐ. త్రినాదరాజు, ఐ. సూర్యనారాయణరాజు,బి. నాని, నాగయ్య మరియు పెద్ద ఎత్తున మంది మహిళలు పాల్గొన్నారు..

# 'అనంత'లో విధుల్లో చేరిన అంగన్‌వాడీలు

## అధికారుల వద్ద జాయినింగ్ రిపోర్టులు

## ప్రభుత్వ ఒత్తిడితో తలొగ్గిన వర్కర్లు

**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లాలోని అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు తమ ఆందోళనను విరమించి సోమవారం విధుల్లో చేరారు. అనంతపురం జిల్లాలో 2,265 మంది అంగన్‌వాడీ వర్కర్లకు గాను 21వ తేది నాటికి 391 మంది విధుల్లోకి చేరారు. సోమవారం ఒక్కరోజే 18,062 మంది విధుల్లోకి చేరినట్లు ఐసిడిఎస్ పిడి బిఎన్.శ్రీదేవి ధృవీకరించారు. అంగన్‌వాడీ వర్కర్లు 2,253 మంది విదుల్లో చేరారని, 12 మంది మెడికల్ లీవ్‌లు, ఇతర కారణాలతో చేరలేదు. అదే విధంగా అంగన్‌వాడీ హెల్పర్లలో 2,027 మందికిగాను 21వ తేది నాటికి 360 మంది ఉద్యోగాల్లో చేరారు. 22వ తేది ఒక్కరోజే 1647 మంది విధుల్లో చేరారు. మొత్తం 2,007 మంది అంగన్‌వాడీ వర్కర్లు విధుల్లో చేరారని ఇంకా 20 మంది మెడికల్ లీవ్‌లు, ఇతర కారణాలతో విధుల్లోకి చేరలేదని ఐసిడిఎస్ పిడి బిఎన్.శ్రీదేవి దృవీకరించారు. గత 42 రోజులుగా తమ డిమాండ్ల కోసం అంగన్‌వాడీ ఉద్యోగులు పెద్ద ఎత్తున వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేశారు. మండలాల నుంచి జిల్లా స్థాయి వరకు ఉదృతంగా ఆందోళనలు కొనసాగించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. ఈ మేరకు జీతాలతోపాటు కొన్ని సౌకర్యాలను కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయినప్పటికీ తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ ఉద్యోగులు శాంతి యుత పద్దతుల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ ఉద్యోగ, కార్మిక సంఘాలతోపాటు రాజకీయ పార్టీలు కూడా ఈ కార్యక్రమాలకు మద్దతు ఇచ్చాయి. అంగన్‌వాడీ వర్కర్లు , హెల్పర్లు, తమ విధుల్లోకి చేరకపోవడంతో రాష్ట్రప్రభుత్వం ఎస్మా ప్రకటించింది. అయినప్పటికీ తమ ఆందోళన కొనసాగించారు. ఈ నేపథ్యంలో సోమవారం లోగా విధుల్లోకి చేరకపోతే వారి స్థానంలో కొత్తవారిని తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వం జిల్లా స్థాయి అధికారులకు ఆదేశాలను జారీ చేయడంతో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు జిల్లావ్యాప్తంగా సోమవారం తమ ఆందోళనలను విరమించుకుని ఉద్యోగాల్లోకి చేరడం గమనార్హం. అంగన్‌వాడీ ఉద్యోగులు విధుల్లోకి చేరిననేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తగిన రీతిలో స్పందించి వారికి కావాల్సిన న్యాయమైన డిమాండ్లను అమలు చేసే దిశలో ముందడుగు వేయాల్సినఅవసరంఎంతైనా ఉంది.

# స్వయంశక్తి సంఘాల మహిళలకు ప్రభుత్వం శుభవార్త

## వైఎస్సార్ ఆసరా పథకం లబ్దిదారుల ఖాతాల్లో సొమ్ము జమ చేయనున్న సిఎం జగన్

**విజయవాడ,జనవరి 22,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో స్వయంశక్తి సంఘాల(డ్వాక్రా)మహిళలకు సీఎం జగన్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ నెల 23న అనంతపురం జిల్లా ఉరవకొండలో వైఎస్సార్ ఆసరా పథకం నిధులను ఏపీ సిఎం జగన్ లాంఛనంగా ప్రారంభించనున్నారు. 2019 ఏప్రిల్ 11వ తేదీ నాటికి రాష్ట్రంలో 78,94,169 మంది పొదుపుమహిళలపేరిట బ్యాంకుల్లో రూ.25,570.80కోట్ల అప్పు ఉండగా, అందులో ఇప్పటికి మూడు విడతల్లో రూ.19,17.97 కోట్లు ప్రభుత్వం ఆయా మహిళలకు చెల్లించింది. మిగిలిన రూ.6.394.83 కోట్ల మొత్తాన్ని 78 లక్షల మంది ఖాతాల్లో జమ చేస్తారు. ఆఖరి నాలుగో విడతగా మంగళవారం నుంచి నేరుగా వారికే చెల్లించబోతోంది.ఈ వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా డ్వాక్రా పొదుపు సంఘాల



మహిళలు తీసుకున్న రుణాలను రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది. 2019 ఏప్రిల్ 11 వరకు మహిళలు తీసుకున్న రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరిగి వారికి 4 దశల్లో చెల్లిస్తుంది. వైఎస్సార్ ఆసరా పథకం అర్హుల పేర్లను ఇప్పటికే గ్రామ,వార్డు సచివాలయాల్లో ఉంచారు. ఒకవేళ ఏవైనా అనుమానాలుంటే హెల్ప్‌లైన్ నెంబర్. 0863-2347302, ఇమెయిల్ ఐడి-సపోర్‌మెప్మా ఎట్ ది రేట్ ఆఫ్ ఎపిమెప్మా.జిఒవి.ఇన్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపింది. వైఎస్సార్ ఆసరా పథకంలో నాలుగు విడతల్లో నేరుగా అందచేయ డంతో పాటుగా ఆ డబ్బులను మహిళలు దేనికైనా ఉపయోగించుకునే వెసులుబాటు కల్పించింది. దీనికి తోడు అదనంగా పెద్దఎత్తున బ్యాంకులు రుణాలిచ్చేందుకు ముందుకు రావడంతో రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో గత 56 నెలల కాలంలో వ్యాపారాలు బాగా పెరిగాయి. పేద కుటుంబాల్లో టర్నోవర్ పెరిగింది. దీంతో గ్రామాల్లో రూ.వందకు నెలకు రూ.2 లేదా రూ.3 వడ్డీ వ్యాపారాలు క్రమంగా తగ్గిపోతున్నాయి.రాష్ట్రం లోని గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం 89.29 లక్షల మంది మహిళలు పొదుపు సంఘాల్లో సభ్యులుగా కొనసాగుతుండగా వారిలో సగానికి పైగా అంటే 54 శాతం మంది మహిళల నెల వారీ సరాసరి స్థిర ఆదాయం రూ.5 వేలకు పైనే అదనంగా పెరిగింది. అంటే ఏడాదికి రూ.60 వేలకు పైబడి అదనపు ఆదాయం చేకూరుతోంది. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలు తీసుకున్న రుణాలను రాష్ట్ర ప్రభుత్వం తిరిగిచెల్లిస్తుంది. ధరఖాస్తుదారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నివాసిగా ఉండాలి. నివాస రుజువు పత్రం,పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో ఉండాలి. ఒకవేళ అర్హత ఉండి కూడ అకౌంట్‌లో డబ్బులు జమకాకపోతే అధికారులను సంప్రదించాలని సూచిస్తున్నారు.



# సనాతన ధర్మ విశిష్టతను చాటిన క్షణాలివి

## భారతీయులందరికీ భావోద్వేగ సమయం: పవన్ కల్యాణ్

**అమరావతి, జనవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** అయోధ్య రామ మందిర ప్రారంభం, ఆలయంలో శ్రీ బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం కోసం ఆదివారమే జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ అయోధ్య చేరుకున్నారు.. శ్రీరాముడు జన్మించిన పుణ్యస్థలిలో అడుగుపెట్టగానే, ఆధ్యాత్మి అనుభూతికి లోనయ్యారు. జగదబి రాముడిని అక్కున్నచేర్చుకున్న అయోధ్యాపురిని తిలకిస్తూ, ఆ ప్రాంత విశిష్టతలను తెలుసుకున్నారు. శ్రీరా నామ జపంతో మార్మోగుతుండగా, శ్రీ బాల రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో సోమవారం పాల్గొనాననరు.. రామ మందిరం దగ్గర సెల్ఫీ తీసుకుని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్‌చేశారు. ఈసందర్భంగా జాతీయ మీడియాతో పవన్ మాట్లాడారు.. అయోధ్య రామ మందిరం నిర్మాణం కోసం భరతజాతి కొన్ని శతాబ్దాల పాటు వేచి చూసిందన్నారు. నేటి కార్యక్రమ సమయం ఓ ఉద్వేగ క్షణం అని అన్నారు. కొన్ని తరాలు ఆశగా ఎదురుచూసిన ఘడియలివి అని పేర్కొన్నారు. నిజంగా ఇది భారతీయులందరికీ భావోద్వేగ సమయం అన్నారు.. ఈ మహా ఘట్టాన్ని కనులారా చూస్తుంటే అనుకోకుండానే నా కళ్లు ఆనందంతో చెమర్చాయని తెలిపారు. ఈ అపూర్వ, చారిత్రక క్రతువులో పాల్పంచుకోవటం అదృష్టంగా భావిస్తున్నానని తెలపిఆరు.. అయోధ్యలోని శ్రీ బాల రాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం భారతీయుల ఐక్యత, జాతి సంకల్పాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పాయన్నారు. భారతీయుల్లో అణువణువునా నిండిఉన్న సనాతన ధర్మ, గొప్పదనాన్ని మనం ఎల్లలుదాటి చూపించగలిగామన్నారు.. ఉత్తరాది నుంచి తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనానికి ఎంతో భక్తిభా వంతో వస్తారని, ఇపుడు దక్షిణాది నుంచి శ్రీ రాముడి దర్శనభాగ్యం కోసం అయోధ్యకు వస్తార న్నారు. ఇది భారతీయుల సమైక్యతను మరింత పెంచుతుందన్నారు. అయోధ్య నగరం దేశంలోని ఓ విశిష్ట ప్రాంతంగా గుర్తింపు పొందుతుంది' అంటూ పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు.

# అనంతలో మహిళా ఓటర్లే అధికం

**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆయా జిల్లా కలెక్టర్లు ఓటర్ల జాబితాలను సోమవారం ప్రకటించారు. నియోజకవర్గాల వారీగా మహిళా ఓటర్లు పురుష ఓటర్లు పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఓటర్ల జాబితాలు కూడా పూర్తి అయ్యాయి. అనంతపురం జిల్లాలో శాసనసభ నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితా ఈ క్రింది విధంగా ఉంది. అనంతపురం శాసనసభ స్థానంలో 2,78,475 ఓటర్లు ఉండగా, పురుష ఓటర్లు 1,36,761 మంది, 1,41,679 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. థర్డ్ జెండర్లు 35 మంది ఉన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో 2,60,859 ఓటర్లు ఉండగా 1,29,090 మంది పురుష ఓటర్లు 1,31,736 మంది మహిళ ఓటర్లు ఉన్నారు, 33 మంది థర్డ్ జెండర్స్ ఉన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో 2,22,723 మంది ఓటర్లు ఉండగా పురుష 1,09,905 మంది, 1,12,788 మంది మహిళా ఓ టర్లుకాగా 30 మంది థర్డ్ జెండర్స్ ఉన్నారు. గుంతకల్లు స్థానంలో 2,67,036 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,31,304, మహిళా ఓటర్లు 1,35,656 మంది కాగా థర్డ్ జెండర్స్ 76 మంది ఉన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో 2,44,075 మందిఓటర్లు ఉండగా పురుషులు 1,21,499మంది, మహిళా ఓటర్లు 1,22,552 మంది కాగా థర్డ్ జెండర్స్ 24 మంది ఉన్నారు. శింగనమల స్థానంలో 2,45,625 మంది ఉండగా పురుషులు 1,22,341 మంది, మహిళా ఓటర్లు 1,23,257 మంది కాగా థర్డ్ జెండర్స్ 27 మంది ఉన్నారు. కళ్యాణదుర్గం స్థానంలో 2,27,437 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,13,195 మంది, మహిళా ఓ టర్లు 1,14,236 మంది కాగా థర్డ్ జెండర్స్ 7 మంది ఉన్నారు. రాప్తాడు స్థానంలో 2,48,313 మంది ఉండగా పురుషులు 1,24,081 మంది పురుష ఓటర్లు, 1,24,219 మంది మహిళ ఓ టర్లు ఉండగా 13మంది థర్డ్‌జెండర్స్ ఉన్నారు.

ఇదే విధంగా శ్రీ సత్యసాయి జిల్లాలో సోమవారం జిల్లా కలెక్టర్ విడుదల చేసిన ఓటర్ల తుది జాబితా ఈ క్రింది విధంగా నియోజకవర్గం ఉంది. 1391628 మంది ఓ టర్లు ఉండగా అందులో మడకశిర ఎస్సీ నియోజకవర్గంలో 106242 మంది పురుషులు, 104831 మంది మహిళలు, 1 మంది థర్డ్ జెండర్ వెరసి 21,1074, మిందూపురం నియోజకవర్గంలో 12,3974 మంది పురుషులు, 122471 మహిళలు, 18 మంది థర్డ్ జెండర్ వెరసి, 246,463 మంది పెనుకొండ నియోజకవర్గంలోని పురుషులు 1,17,310 ఉండగా మహిళలు 11,6369, థర్డ్ జెండర్ 3 వెరసి మొత్తం 23,3682, పుట్టపర్తి నియోజకవర్గంలోని పురుషులు 10,4092 ఉండగా మహిళలు 105970, థర్డ్ జెండర్లు 14 వెరసి మొత్తం 210076. ధర్మవరం నియోజకవర్గంలోని పురుషులు 119086, మహిళలు 120451 ఉండగా థర్డ్ జెండర్లు 20 వెరసి మొత్తం 2,39557, కదిరి నియోజకవర్గంలోని పురుషులు 1,23,742, మహిళలు 12702, థర్డ్ జెండర్లు 7 వెరసి మొత్తం 250776 మందిఓటర్లు ఉన్నారు.

# అంగన్‌వాడీల రాష్ట్ర బంద్‌కు టిడిపి మద్దతు: అచ్చెన్నాయుడు

**అమరావతి, జనవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీలపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఈనెల 24న రాష్ట్ర అంగన్‌వాడీ కార్యకర్తల పిలుపునిచ్చిన బంద్‌కు తెదేపా పూర్తి మద్దతిస్తుందని తెదేపా జాతీయ పధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు.

అంగన్‌వాడీలపై ఉక్కుపాదం మోపటం దుర్మార్గం అని అన్నారు.. ప్రశ్నిస్తే దమన కాండకు పాల్పడుతారా? అని ప్రశ్నించారు.. మాట తప్పటంలో, మడమ తిప్పటంలో ఇప్పటికేఈ ఎవరికీ సాధ్యంకాని రికార్డులను నెలకొల్పిన సిఎం జగన్,., అంగన్‌వా డీలను కూడ నిలువునా ముంచేశార్నారు. వైకాపా ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్‌వాడీలకు తెలంగాణ కంటే అదనంగా వేతనాలు పెంచాతామని జగన్ హామీ నిచ్చారన్నారు. న్యాయబద్ధమైన డిమాండ్‌లను పరిష్కరించకపోగా విధుల్లో చేరని వారిని ఉద్యోగాల్లో నుంచి తౌతగిస్తారా? అని ప్రశ్నించారు.

ఇంతటి దుర్మార్గమైన చర్య ఎక్కడైనా ఉందన్నారు. అంగన్‌వాడీలకు న్యాయం జరిగే దాకా అంగన్‌వాడీలకు అండగా తెదేపా పోరాటం చేస్తూనే ఉంటుందనాననరు. అంగన్‌వా డీలను తొలగిస్తూ ఇచ్చిన నోటిఫికేషన్‌ను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు. వారి న్యాయపరమైన డిమాండన్లను వెంటనే పరిష్కరించాలని కోరారు.

# అనంతలో ముగిసిన మిల్లెట్స్ మేళా

**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా మినుము సాగును ప్రోత్సహించేందుకు ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ మినుము విత్తనాలను రైతులకు అందిస్తున్నా రైతుల నుంచి తగిన స్పందన లేదని జిల్లా వ్యవసాయ అధికారి, వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు ఉమా మహేశ్వరమ్మ తెలిపారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లో సోమవారం జరిగిన మూడు రోజుల మిల్లెట్స్ మేళా-అనంత చిరుధాన్యాల పండుగ-2024 ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్రప్రభుత్వం పిడిఎస్ ద్వారా పంపిణీ చేయాల్సిన మినుముల కొరత ఉందన్నారు. మొత్తం దిగుబడి, ఉత్పాదకతను మెరుగుపర్చడానికి మిల్లెట్ల పెంపకాన్ని ప్రోత్సహించడానికి రైతులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నారన్నారు. మిరపకాయలు, పత్తి, వేరుశనగ వంటి వాణిజ్య పంటలలో కూడా ఇన్‌పుట్‌ను కూడా కోల్పోకుండా రైతులు కొంత ఆదాయాన్ని పొందేందుకు వీలుగా అన్ని విధాలుగా మినుములను పండించడాన్ని ప్రోత్సహించాలని నేను అన్ని ఎన్‌జివోలకు సలహా ఇస్తున్నానన్ని ఉమా మహేశ్వరమ్మ పేర్కొన్నారు. గ్రామస్థాయిలో చిన్న ప్రైమరీ, సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడానికి అనేక ప్రభుత్వ రాయితీలు అందుబాటులో ఉన్నాయి. రూ.1.25 లక్షల సబ్సిడి మొత్తం అందించడబడుతుంది. అధిక డిమాండ్ ఉన్న రాగి, జొన్న, లేదా కొర్రల ధరల అమ్మకాలను పెంచడానికి ఇటువంటి యంత్రాలను కొనుగోలు చేయవచ్చు. ప్రనాసెస్ చేయవచ్చు అని జెడి చెప్పారు. పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలను ఉద్దేశించి కెవికె రెడ్డిపల్లి హోం సైన్స్ స్పెషలిస్ట్ సుధారాణి మాట్లాడుతూ.. ఈ రోజుల్లో పిల్లలు, యువత ఫాస్ట్ ఫుట్ వైపు ఆకర్షితులవుతున్నారు. కానీ తల్లిదండ్రులుగా మనం వారి అలవాట్లను నెమ్మదిగా మార్చుకోవచ్చు. వారి ఆహారంలో మిల్లెట్లను పరిచయం చేయవచ్చు అని ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పలు ప్రోత్సాహకాలను జిల్లా ఉద్యానశాఖ అధికారి బి.రఘునాథరెడ్డి వివరించడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం మినుములను ఎంఎస్‌పి లేదా అధిక మార్కెట్ ధరకు కొనుగోలు చేస్తోంది. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కెవికె మాజీ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ హేమంత్‌కుమార్ మాట్లాడుతూ.. బీడుగా ఉన్న 40 వేల హెక్టార్లలో స్వల్ప కాలిక మినుముల పంటలు పండించవచ్చని తెలిపారు. అంతరపంటను తీసుకోవడం ద్వారా మినుములు సాగు విస్తీర్ణం పెరగవచ్చు అని పేర్కొన్నారు. మనము మొత్తం ఆహారాన్ని మిల్లెట్లతో భర్తీ చేయవలసిన అవసరంలేదు, కానీ నెమ్మదిగా శాతాన్ని పెంచండి ఆయన అభిప్రాయ పడ్డారు. మిల్లెట్స్ మేళా ముగింపు రోజున గ్రామస్తులు ప్రదర్శించిన అనేక సాంస్కృతిక ప్రదర్శనలతో సోమవారం సాయంత్రం ఘనంగా ముగిసింది. ఎఎఫ్ ఎకాలజీ డైరెక్టర్ వైవి మల్లారెడ్డి పాల్గొని మిల్లెట్స్‌లు పండించే వరాఇకి, ప్రాసెసింగ్ ఎన్‌జిఒలందరికీ మెమెంటోలు, సర్టిఫికెట్లను అందించారు.



మిల్లెట్స్ మేళా ముగింపు సభలో మాట్లాడుతున్న అనంతపురం వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఉమా మహేశ్వరమ్మ. చిత్రంలో మల్లారెడ్డి, సైంటిస్టులు హేమంత్‌కుమార్, లక్ష్మిరెడ్డి తదితరులు ఉన్నారు

# ఎంవిఐ అభ్యర్ధుల సమస్యలు పరిష్కరిస్తాం

## మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. సోమవారం సచివాలయంలో మంత్రిని ఆయన చాంబర్‌లో మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ అభ్యర్థులు కలిశారు. గత ప్రభుత్వంలో అప్పటి మంత్రి కేటీఆర్ చేసిన ట్వీట్ కారణంగా సర్వీస్ రూల్స్ మార్చి నోటిఫికేషన్ వేశారనీ మంత్రికి పిర్యాదు చేశారు. కేటీఆర్ ట్వీట్‌తో 6 నెలలు నోటిఫికేషన్ విత్ డ్రా చేసుకుని వారికి అనుకూలంగా ఉన్న వారికి లైసెన్స్ ఇప్పించి తిరిగి నోటిఫికేషన్ వేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పరీక్ష నిర్వహణలో కూడా ఆటో మొబైల్ విద్యార్థులకు అన్యాయం జరిగిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ పరీక్ష నిర్వహణలో లోపంపై కేసు నమోదైన కారణంగా డిప్లొమా ఆటో మొబైల్ నిపుణుల కమిటీ సలహాలు సూచనలు తీసుకుని ఎంవిఐ అభ్యర్థులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కష్టపడే అభ్యర్థులకు ఫలితం చేకూర్చేలా సర్వీస్ రూల్స్ మార్చడం జరుగుతుందని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు.

### హుస్నాబాద్‌లో తాగునీటి సమస్య తీర్చండి

హుస్నాబాద్ నియోజకవర్గంలో తాగు నీటి సమస్యను పరిష్కరించాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మంత్రి పొన్నం సీతక్కను ఆమె చాంబర్‌లో కలసి వినతి పత్రం సమర్పించారు.

### బిసి గురుకుల విద్యార్థులకు అభినందన

జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పతకాలు సాధించిన బీసీ గురుకుల విద్యార్థులను సచివాలయంలోని తన చాంబర్‌లో మంత్రి పొన్నం అభినందించారు. నల్గొండ జిల్లా తుమ్మడం బీసీ గురుకుల పాఠశాలకు చెందిన భవజ్ఞ జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలో బంగారు పతకం సాధించగా, ముగ్గురు విద్యార్థులు అక్షయ, హరిప్రియ, మనస్విని రజత పతకం సాధించారు. భవిష్య త్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ఆకాంక్షించారు.



# 'రామ' సంబరాలకు భారీ బందోబస్తు

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** పురాణ పురుషుడు శ్రీరాముడి జన్మ స్థలమైన అయోధ్యలో సుదీర్ఘకాల నిరీక్షణ తరువాత సోమవారం బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా జరగగా అదే సమయంలో హైదరాబాద్‌లో ఓవైపు అన్ని ఆలయాల్లో సంబరాలు, వేడుకలు, ఊరేగింపులు, అన్నదాన కార్యక్రమాలు అంతే ఘనంగా జరిగాయి. వాడవాడలా జైశ్రీరాం...అంటూ నినాదాలు మారు మ్రోగాయి. మరోవైపు ఈ సంబరాలు ఎక్కడా అదుపు తప్పకుండా వుండేందుకు పోలీసులు అనేకచోట్ల భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు.

సాయంత్రం వరకు కొనసాగిన సంబరాలు ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చు కున్నారు. జంట నగరాలు, శివార్లలోనూ ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని దేవాలయాలతో పాటు మఠాలలోనూ అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. అంతకుముందు ఉదయం నుంచే అన్ని దేవాలయాలు, మఠాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు.

సరిగ్గా మధ్యాహ్నం 12.20 గంటల సమయంలో ప్రధాని మోడీ బాలరాముడి విగ్రహాన్ని వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రతిష్ఠించడం, ప్రాణప్రతిష్ఠ చేసిన సమయంలోనే హైదరాబాద్‌లోనూ వేడుకలు జరిగాయి. దీని తరువాత అన్ని దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు, హోమాలు జరిగాయి. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలు ఈ సందర్భంగా సెలవుదినం ప్రకటించగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు ఇవ్వలేదు. అయినప్పటికీ అనేకచోట్లవేల సంఖ్యలో ప్రజలు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. దేవాలయాలతో పాటు విద్యా సంస్థల్లోనూ ఈ వేడుకలు జరిగాయి. విద్యా సంస్థల్లోనూ అన్నదానాలు జరిగాయి. పలు పాఠశాలలో ఈ వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేక డ్రెస్‌కోడ్‌ను అమలు చేశారు. పలుచోట్ల దేవాలయాలు, విద్యా సంస్థల్లో బాలలు శ్రీరాముడు, లక్ష్మణుడు, సీతమ తల్లి వేషధారణలో పాల్గొని ఆహుతులను అలరింపచేశారు.

### పోలీసు బందోబస్తు మధ్య ముగిసిన వేడుకలు

ఇదిలా వుండగా అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన, ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా జంట నగరాలు, శివార్లలో జరిగిన పూజలు, వేడుకలు, అన్న దానాలు, ఊరేగింపులు సాయంత్రం వరకు కొనసాగాయి. ఈ సందర్భంగా ఈ వేడుకలు ఎక్కడా అదుపుతప్పకుండా వుండేందుకు ఆయా ప్రాంతాల పోలీసులు ముందుగానే భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పాతబస్తీలో పరిస్థితులపై నిఘా వుంచారు. ఇదే సమయంలో దేవాలయాల సమీపంలో వున్న ఇతర వర్గాల ప్రార్థనా స్థలాల వద్ద పోలీసు పహారా ఏర్పాటు చేశారు.

# పదేళ్లు గుర్తుకురాని పూలే ఇప్పుడే గుర్తుకొచ్చారా?

## ఎమ్మెల్సీ కవితకు మంత్రి పొన్నం కౌంటర్

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** అధికారంలో ఉన్న పదేళ్లలో గుర్తుకు రాని పూలే బీఆర్ఎస్ నేతలకు ఇప్పుడే గుర్తుకొచ్చారా ? అని మంత్రి పొన్నం ఎమ్మెల్సీ కవితకు కౌంటర్ ఇచ్చారు. ఆ మహనీయుడి విగ్రహం అసెంబ్లీలో ప్రతిష్టించాలని కవిత కోరడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ప్రతిష్టించాలన్న డిమాండ్‌పై మంత్రి పొన్నం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా స్పందించారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు యాదికి లేని పూలేను మీకు ఎరుక చేసిన తెలంగాణ ఓటర్ల చైతన్యానికి వందనం అని పేర్కొన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా పూలే సలిపిన పోరాటమే తమ ప్రభుత్వానికి ఆదర్శమనీ, అందుకే పూలే ప్రజా భవన్ అని పేరు పెట్టుకుని ప్రజా పాలన అందిస్తున్నామని చెప్పారు.

# భద్రాద్రిలో శ్రీరామ శోభాయాత్ర

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**భద్రాచలం, ప్రభాతవార్త :** శ్రీరాముని జన్మభూమి అయిన అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా భారతదేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు ఆద్యంతం.. శ్రీరామ నామజపం పటిస్తూ శ్రీరాముని సేవలో తరించారు. భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ఊరు .. వాడ తేడా లేకుండా ప్రతి గ్రామంలోను, సోమవారం ఉదయం నుండే భక్తులు కాషాయ జెండాలు చేతబుని రోడ్లపైకి వచ్చి జై శ్రీరామ్ జైజై శ్రీరామ్ నామాన్ని స్మరిస్తూ ఊరేగింపుగా ర్యాలీలు నిర్వహించారు. అనేకచోట్ల రాముని పుట్టిన ప్రదేశంలో బాలరామ విగ్రహ ప్రాణ ప్రతిష్టతను ఉద్దేశించి అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం బాలరాముని ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని శ్రీసీతా రామచంద్ర స్వామి వారి సన్నిధిలో ఉదయం 7 గంటల నుండి 7.30 గంటల వరకు నిత్యాకళ్యాణ (బేడా) మండపంలో శ్రీస్వామి వారికి అర్చక స్వాములు సువర్ణ పుష్పార్చన కార్యక్రమా న్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. బేడా మండపంలో పురుషోత్తం పల్లి గ్రామానికి చెందిన గరుడాద్రి కోలాట భజన మండలి ఆధ్వర్యంలో యువతులు చేసిన డోలు వాయిద్యం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. శ్రీరాముల వారి ప్రచార రథంను ప్రత్యేక పుష్పలంకరణ చేసి శోభయాత్రకు సిద్ధంగా చేయగా అర్చకస్వాములు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి కొబ్బరికాయ కొట్టి స్వామి వారి శోభాయాత్రను ప్రారంభించారు. ప్రచార రథం ముందు మహిళల సాంస్కృతిక నృత్యాలు, డోలు వాయిద్యాలు, కోలాట నృత్యాలు, శ్రీరామ గీతాలాపన, అర్చకస్వాముల వేదమంత్రోచ్చరణాల నడుమ భక్తులు శ్రీరామ జయ రామ జయజయ రామ నామస్మరణలతో ఊరేగింపు సాగించారు. ఈ మేరకు భక్తులకు అసౌకర్యం కలుగకుండా అధికారులు పలు ఏర్పాట్లను చేపట్టారు. ఈ శోభాయాత్ర తానీషా కళ్యాణమండపం, ఏఎస్పీ కార్యాలయం మీదుగా అంబేద్కర్ సెంటర్ నుండి తిరిగి ఆలయం వద్దకు చేరింది. ప్రచార రథంలో ఉన్నస్వామివారికి భక్తజనంహారతులతో నీరాజనం పలికారు.భక్తులు కాషాయ జెండాలతో చేతపట్టుకుని స్వామి ప్రచార రథం ముందు నడిచారు.



# శుభ్‌మన్‌గిల్‌కు క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్ అవార్డు

**న్యూఢిల్లీ:** టీమిండియా అప్‌కమింగ్ స్టార్ శుభ్‌మన్‌గిల్‌కు క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్ 2023 అవార్డు వరిస్తోంది. హైదరాబాద్‌లో మంగళవారం జరిగే బిసిసిఐ వార్షిక అవార్డులప్రధానోత్సవంలో గిల్‌కు ఈ అవార్డుప్రధానంచేయనున్నారు. వన్డేల్లో గత ఏడాది అంతా మంచి ప్రదర్శన



చేసినందుకుగాను గిల్‌కు ఈ అవార్డు లభిస్తోంది. వన్డేల్లో అత్యంత వేగంగా రెండువేల పరుగుల మార్కు అందుకున్నాడు.

ఇప్పటివరకూ 44 వన్డేలు ఆడిన గిల్ ఆరుసెంచరీలు 13 అర్థసెంచరీలసాయంతో 2271 పరుగులుచేసాడు. టెస్ట్‌ల్లో టి20ల్లో అంత ఆశాజనకమైన ప్రదర్శనలు నమోదు చేయని గిల్ ఈరెండు ఫారానమట్లలో ఓమోస్తరుప్రదర్శనలతో సరిపెట్టాడు. 20 టెస్టులు ఆడిన గిల్ రెండుసెంచరీలు నాలుగు అర్థసెంచరీలసాయంతో 1040 పరుగడులు 14 టి20ల్లో సెంచరీ, అర్థసెంచరీసాయంతో 335పరుగులుచేసాడు. ఈ అవార్డుల ప్రధానోత్సవానికి టీమిండియాతో పాటు ఇంగ్లండ్ ఆటగాళ్లుకూడా హాజరవుతారు. బిసిసిఐ అవార్డులప్రధానోత్సవం 2019 తర్వాత మళ్లీ ఇదే తొలిసారి జరగడం గమనార్హం.



# సూర్యభాయ్‌కి అరుదైన గౌరవం!

## ఐసిసి టీమ్ ఆఫ్‌ది ఇయర్‌లో నలుగురు భారతీయులే

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు టాప్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌కు అరుదైన గౌరవం దక్కింది. గత ఏడాది టి20 ఫార్మాట్‌లో అత్యుత్తమ ప్రదర్శన చూపిన ఆటగాళ్లనుప్రకటించిన ఐసిసి టి20 టీమ్ ఆఫ్ ది ఇయర్‌లో నలుగురు భారత ఆటగాళ్లే ఉండగా ఈజట్టుకు సూర్యకుమార్‌యాదవ్‌నుసారథిగా ఎంపికచేసింది. సూర్యతోపాటు యశస్విజైస్వాల్, రవిబిష్ణోయ్, అర్ష్‌దీప్‌సింగ్‌లు చోటు సాధించారు. బిసిసిఐన రపకటించిన ఈజట్టులోఓ పెనర్లుగా యశస్విజైస్వాల్, ఫిల్‌సాల్ట్‌ను ఓపెనర్లుగాప్రకటించింది. వన్‌డౌన్‌లో విండీస్ కీపర్ బానయటర్ నికొలస్ పూరన్ ఉంటే నాలుగోస్థానంలోసూర్యకుమార్‌నిలిచాడు. తర్వాత మార్క్ చాప్‌మాన్ సికందర్‌రజా, ఉగండాకు చెందిన అల్పేష్‌రంజానీ, ఐర్లాండ్‌కు చెందిన మార్క్ అడైర్, ఇండియానుంచి రవిబిష్ణోయ్, జింబాబ్వేనుంచి రిచర్డ్ ఎంగర్వ, భారత్‌నుంచి అర్షదీప్‌సింగ్‌లు ఉన్నారురు. యశస్వి గత ఏడాదే భారత జట్టులోకి వచ్చినా టి20లలో తనదైన మెరుపు ఆటతో ఐసిసి టీమ్ ఆఫ్‌ది ఇయర్‌లో చోటుసాధించాడు.

పొట్టికప్‌క్రికెట్ అంటే పూనకం వచ్చినట్లుగా ఆడేసూర్య గత ఏడాది హార్దిక్ పాండ్య స్థానంలో ఆసీస్ సిరీస్‌లో సారథిగా నడిపించాడు. బిష్ణోయ్ స్పిన్నర్‌గా అంచనాలకు మించి రాణిస్తుండగా యువపేసర్ అర్షదీప్‌సింగ్ ఈఫార్మాట్‌లో ఛాన్స్ వచ్చినపుడల్లా రాణిస్తున్నాడు. ఇక ఐసిసి టీమ్ ఆఫ్ ది ఇయర్‌గా యశస్విజైస్వాల్, ఫిల్‌సాల్ట్, నికొలస్ పూరన్;సూర్యకుమార్‌యాదవ్, మార్క్ చాప్‌మాన్, సికందర్ రజా, అల్పేష్‌రంజానీ, మార్క్ అడైర్, రవిబిష్ణోయ్,రిచర్డ్ ఎంగర్వ, అర్ష్‌దీప్‌సింగ్‌లున్నారు.





# అయోధ్యలో క్రీడా ప్రముఖుల భావోద్వేగం

**అయోధ్య:** బాలరాముడి ప్రాణప్రతిష్ట వేడుకకు క్రీడారంగ దిగ్గజాలు కూడా హాజరయ్యారు. క్రికెటర్లుసచిన్ టెండూల్కర్; అనిల్‌కుంబ్లే, రవీంద్రజడేజా, మిథాలీరాజ్,స్టార్ షట్లర్‌సైనా నెహ్వాల్ తదితరులు హాజరయ్యారు. అద్భుతమైన ఘట్టం అని చారిత్రక సందర్భం అని రామ్‌లల్లా ఆశీర్వాదంకోసమే వచ్చానని అనిల్‌కుంబ్లే అన్నాడు. ఎంతో గొప్పరోజని ప్రాణప్రతిష్టకార్యక్రమంలోపాల్గొనడం అదృష్టం అని ప్రతి ఒక్కరూ ఈ దేవాలయాన్ని సందర్శించాలని సైనానెహ్వాల్ వెల్లడించింది. పవిత్రమైన ప్రదేశంలో ఉన్న అనుభూతిని మాటల్లోవర్ణించలేదమని ఇక్కడికి ఆహ్వానం రావడం జీవితంలో మరిచిపోలేనని ఈ వేడుక నిర్వహించుకోడం ఆనందంగా ఉందని క్రికెటర్ మిథాలీరాజ్ పేర్కొంది. మహాద్భుతాన్ని తిలకించడం ఆనందంగా ఉందని ఒకే నామం జైశ్రీరామ్ అని వెంకటేశ్‌ప్రసాద్ పోస్టుచేసారు. ఎంతో భావోద్వేగానికి లోనయ్యానని, ఆనందంతో పరవశించానని, మాటలు రావడంలేదని, శ్రీరామచంనరదన రపభుకి సదా రుణపడి ఉంటానని, ఎన్నో త్యాగాలుచేసిన అందరికీ ధన్యవాదాల వీరేంద్రసెహ్వాగ్ అక్కడ మీడియాతో మాట్లాడుతూచెప్పారు.

# పాక్‌క్రికెట్ బోర్డు కొత్తచీఫ్‌గా నఖ్వీ



**కరాచి:** పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు కొతనత చీఫ్‌గా జకాఅష్రఫ్ స్థానంలో మొహిసిన్ నఖ్వీని నియమించారు. అయితే అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. పాకిస్థానప్రధని అన్వర్‌ఉల్‌హక్ త్వరలోనే దీనిపై అధికారికప్రకటన చేస్తారని మీడియా ప్రచారం జరుగుతోంది. నఖ్వీ ఎంపిక ఖాయం అయితే పిసిబికి అతడు 33వ ఛైర్మన్‌గా నియమితుడవుతాడు. మీడియా అధిపతిగా ఉనన మొహ్సిన్ రాజకీయాల్లోను చురుకుగా ఉన్నాడు. పాక్‌లోని పంజాబ్‌రాష్ట్రానికి ఆయన కేర్‌టేకర్‌సీఎంగా ఉన్నాడు. 2023 జనవరినుంచి ఆయన పంజాబ్ పాలన కొనసాగిస్తున్నాడు. ఆయనకు సిటీ42 పేరిట మీడియా సంస్థలున్నాయి. మీడియారంగంలో ఉన్న నఖ్వీకి ప్రస్తుతం ఆరు టివి ఛానెళ్లు ఒక దినపత్రిక కూడా ఉంది. ఏడాదిన్నర కాలంలో నఖ్వీమూడో ఛైర్మన్ కానున్నాడు. ఇమ్రాన్‌ఖాన్ అధికారం కోల్పోయాక నజమ్‌సేథీ ఆ పగ్గాలుచేపట్టాడు. గత ఏడాది జకా అష్రఫ్ సేథీని తప్పించి ఆ పదవిని సాధించాడు. గతవారమే అష్రఫ్ తన పదవికిరాజీనామాచేయడంతో ఇపుడు ఆ స్థానంలోకి నఖ్వీ రానున్నాడు.తమ దేశక్రికెట్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేసానతనని, పాక్‌క్రికెట్‌లో భారీ సంస్కరణలుచేపట్టాలిసన ఉందని అన్నాడు. అయితే ఆతడిని చీఫ్‌గా చేయడంపై పాక్‌క్రికెట్‌మాజీలతోపాటు నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు. ఆతడు చీఫ్ అయితే భవిష్యత్తులో పాక్‌క్రికెట్ ఐసిసినుంచి నిషేధం ఎదుర్కొనక తప్పదని అన్నారు.

# ఇంగ్లండ్‌సిరీస్‌లో తొలి రెండు టెస్టులకు కోహ్లీ దూరం!



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కోసం ఎంపికచేసిన జట్టులో రన్‌మెషీన్ విరాట్ కోహ్లీ తొలి రెండు టెస్టులకు దూరం అవుతున్నాడు. వ్యక్తిగత కారణాలతో ఆతడు హైదరాబాద్, విశాఖపట్టణం వేదిగా జరగాల్సి ఉన్న టెస్టులకు దూరంగా ఉన్నాడు. ఈమేరకు బిసిసిఐ సోషల్‌మీడియా వేదికగాప్రకటించింది. భారత్ ఇంగ్లండ్‌మధ్య జరిగే తొలిరెండు టెస్టులకు విరాట్‌కోహ్లీ దూరం అయ్యాడు. వ్యక్తిగత కారణాలతో ఆతడు ఈ సిరీస్‌నుంచి తప్పుకుంటున్నాడు. ఈ విషయాన్ని ఆతడు కెప్టెన్ రోహిత్‌శర్మతోపాటు టీమ్‌మేనేజ్‌మెంట్, సెలక్టర్లకూ తెలియజేశాడు. దేశానికి ఆడటం కోహ్లీకిప్రథమ ప్రాధాన్యమైనా వ్యక్తిగత కారణాలతో ఆతడు రెండుటెస్టులకు దూరం కానున్నాడు. బిసిసిఐ ఆతడి నిర్ణయాన్ని గౌరవిస్తుందని వెల్లడించింది. మీడియా, ఫ్యాన్స్ అందరూ కోహ్లీనిర్ణయాన్ని గౌరవించి ఆతడి గోప్యతను గౌరవించాలని కోహ్లీ రీప్లేస్‌మెంట్‌ను త్వరలోనే ప్రకటిస్తామని బిసిసిఐ ప్రకటన విడుదలచేసింది. కోహ్లీ భార్య అనుష్క గర్భవతి. త్వరలోనే ఆమె రెండో బిడనడకు జన్మనివ్వనుందని సమాచారం. కోహ్లీ ఇదే కారణంతో తొలిరెండుటెస్టులకు దూరం అవుతున్నట్లు తెలుస్తోంది. అయితే విరాట్‌ఫ్యామిలీనుంచి మానరతం ఎలాంటిప్రకటన లేదు. 25నుంచి 29 వరకూ ఉప్పల్ వేదికగా తొలిటెస్టు జరుగుతుంది. ఫిబ్రవరి రెండునుంచి ఆరువరకూ విశాఖ వేదికగా రెండోటెస్టు జరగనున్నది.

# రవిశాస్త్రికి బిసిసిఐ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు!

**న్యూఢిల్లీ:** బిసిసిఐ అవార్డుల్లో టీమిండియా మాజీ హెడ్‌కోచ్ రవిశ్రాస్త్రికి జీవనసాఫల్య అవార్డు దకినకంది. భారత క్రికెట్‌కు శాస్త్రిచేసిన సేవలకు గుర్తుగా ఈ అవార్డును అందించనున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. ఆటగాడిగా, హెడ్‌కోచ్‌గా భారతనరకికెట్ జట్టుకు సేవలందించినశాస్త్రి ప్రస్తుతం వ్యాఖ్యాతగా ఉన్నాడు. శాస్త్రి హయాంలో 2017-2021 అన్ని ఫారానమట్లలో టీమిండియా మంచి జట్టుగా కొనసాగింది. జట్టుకు



దూకుడు నేర్పిన కోచ్‌గా శాస్త్రికి పేరుంది. 61 ఏళ్ల రవిశాస్త్రి 1981-92 మధ్యలో 80 టెస్టులు, 150 వన్డేలు ఆడి సుమారు ఏడువేల పరుగులుచేసి 280 వికెట్లు తీసాడు. రవిశాస్త్రి తన కెరీర్‌లో 15సెంచరీలు, 30 అర్థశతకాలుచేసాడు. మంగళవారం జరిగే బిసిసిఐ అవార్డుల కార్యనరకమంలోముంబయికి చెందిన యువ ఆటగాళ్ల సర్ఫరాజ్‌ఖాన్, షమ్స్‌ములానీలకు కూడా అవార్డులు ఇవ్వనున్నారు.

# సోనీ-జీ ఒప్పందం రద్దు..

**ముంబై, జనవరి 22:** జపనీస్ సంస్థ జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియా మధ్య ఒప్పందం రద్దయింది. దీంతో 10 బిలియన్ డాలర్ల ఒప్పందం నిలిచిపోయింది. ఈ రెండు సంస్థల మధ్య ఒప్పందం రద్దు కావడానికి కారణం తెలుసుకుందాం. సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ ఇండియా పేరును దాని మాతృ సంస్థ చాలా రోజుల కిందటే కల్వర్ మాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్‌గా మార్చింది. నిజానికి జీ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్ కంపెనీను సోనీ తనలో విలీనం చేసుకోవాలని ప్రారంభంలో అనుకున్నప్పటికీ, అది పూర్తిగా బెడిసికొట్టింది. దీంతో ఒప్పందం పూర్తిగా రద్దయింది. సోనీ అండ్ జీ మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం, ఒక నెల గ్రేస్ పీరియడ్‌తో కలుపుకొని, 2023 డిసెంబర్ 21లోపు అన్ని రెగ్యులేటరీ ఆమోదాలు, ఆర్థిక లావాదేవీలు పూర్తి కావాలి. అనుకున్న



విధంగా జరగకపోతే ఇరు పార్టీలు కలిసి ఈ కాలవ్యవధిని మరికొంతకాలం పొడిగించుకోవచ్చు. అలా జరగకపోతే నోటీసు ఇచ్చి విలీనం నుంచి తప్పుకోవచ్చు లేదా రద్దు చేసుకోవచ్చు. సోనీ-జీ ఎంటర్‌టైన్‌మెంట్ విలీనానికి ఇదివరకే ఫెయిర్ ట్రేడ్ రెగ్యులేటర్ సిసిఐ, ఎన్ఎస్ఇ, బిఎస్ఇ సహా కంపెనీ వాటాదారులు, రుణదాతలు అందరూ ఆమోదం తెలిపారు. 2023 ఆగస్టులో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ముంబై బెంచ్ కూడా ఈ విలీనానికి అనుమతి ఇచ్చింది. కానీ రెండు కంపెనీలు గడువును ఒక నెల పొడిగించిప్పటికీ తమ విభేదాలను పరిష్కరించడంలో విఫలమయ్యాయి.

# రామ మందిరంతో లాభపడే 12 స్టాక్స్..

**న్యూఢిల్లీ, జనవరి 22:** రానున్న రెండు, మూడేళ్లలో ఆలయ దర్శనానికి రోజూ 3 లక్షల మంది భక్తులు వస్తారని నివేదికలు చెబుతున్నాయి. ఈ క్రమంలో గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతంగా మారిన అయోధ్య వల్ల స్టాక్ మార్కెట్లో 12 కంపెనీల షేర్లు భారీగా లాభపడుతున్నాయి. గుజరాత్ కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ ప్రవేక్ లిమిటెడ్ ఎగ్జిబిషన్ మేనేజ్‌మెంట్ సంస్థ టూరిజం అండ్ హాస్పిటాలిటీ వ్యాపార విభాగాల్లో బలమైన ఉనికిని కలిగి ఉంది. అయోధ్య నుంచి అనేక పర్యాటక ప్రదేశాల్లో లగ్జరీ దేరాలను ఏర్పాటుచేసింది. ఈ యేడాది ఇప్పటి వరకు షేరు ధర 50 శాతానికిపైగాపెరిగింది. ఇండియన్ హోటల్స్ అయోధ్యలో బడ్జెట్ నుంచి స్టార్ కేటగిరీ వరకు అన్ని హోటల్ వసతికి డిమాండ్ విపరీతంగా పెరుగుతోంది. ఇండి యన్ హోటల్స్ షేరు ధర రూ.483గా ఉంది. తాజ్ జివికె హోటల్స్ అండ్ రిసోర్ట్స్ అనేది హైదరాబాద్ ఆధారిత జివికె గ్రూప్, ఇండియన్ హోటల్స్ మధ్య జాయింట్ వెంచర్ షేరు రూ.247.55 వద్ద ముగిసింది. ఎయిర్‌లైన్ సేవల సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ గత నెల చివర్లో ఢిల్లీ నుంచి అయోధ్యకు విమానాలను ప్రారంభించింది. కొత్త యేడాదిలో ఇప్పటివరకు స్టాక్ 3 శాతం మేర పెరిగింది. ముంబై స్టాక్ ఎక్ఛేంజ్‌లో ఇండిగో షేరు రూ.3,043.10గా ఉంది. దేశంలో మరో ప్రైవేట్ విమానయాన సంస్థ స్పైస్‌జెట్, చెన్నై, బెంగళూరు, ముంబై నుంచి అయోధ్యకు నేరుగా విమానాలను ప్రారంభిస్తోంది. ఈ షేరు రూ.64.73గా ఉంది. భారతీయ రైల్వేలు జనవరి 19 నుంచి రామ మందిరం ప్రారంభోత్సవం జరిగిన మొదటి 100 రోజుల్లో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి అయోధ్యకు వెయ్యి ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది. ఈ షేరు ఈ యేడాది ఇప్పటి వరకు 5శాతం మేర పెరిగింది. ఈజీ ట్రిప్, థామస్ కుక్, యాత్రా ఆన్‌లైన్ వంటి ఆన్‌లైన్ ట్రావెల్ వెబ్‌సైట్‌లు అయోధ్య ట్రిప్‌ల కోసం రైళ్లు, హోటళ్లు, విమానాలు మొదలైన వాటిని బుక్ చేసుకోవడానికి భారీ డిమాండ్ కలిగి ఉంటాయని భావిస్తున్నారు. ఈ షేరు రూ.46.40 వద్ద ట్రేడయింది. టూరిజం, ట్రావెల్ సంబంధిత సేవలలో నిమగ్నమైన థామస్ కుక్ షేరు ధర రూ.163.60 వద్ద ముగిసింది. యాత్రా ఆన్‌లైన్ పర్యాటకం, ప్రయాణ సంబంధిత సేవలలో పాల్గొన్న ప్రముఖ కంపెనీలలో ఒకటి. ముంబై స్టాకన ఎక్ఛేంజీలో ఈ షేరు రూ.172.85గా ఉంది. అపోలో సింధూరి హోటల్స్ ఈ సంస్థ ఆసుపత్రులు, ప్రసిద్ధ సంస్థలలో ఆహార విక్రయ కేంద్రాలను నిర్వహించే వ్యాపారంలో ఉంది. ఈ స్టాక్ రూ.2,285గా ఉంది. ఐటిసి లగ్జరీ అండ్ మిడ్-రేంజ్ హోటల్స్ వ్యాపారంలో అగ్రగామిగా ఉంది. సిగరెట్లు, ఎఫ్ఎంజిసి వంటి వివిధ వ్యాపారాల్లో నిమగ్నమైన కంపెనీ షేర్లు యేడాది కాలంలో ఈ షేరు 39శాతం పెరిగింది.



# వాణిజ్యం

## రూ.13వేల కోట్ల ఈక్విటీ పెట్టుబడులు విత్‌డ్రా!


**ముంబై, జనవరి 22:** భారతీయ స్టాక్‌లు అధిక వాల్యుయేషన్‌కు చేరడం, అమెరికా బాండ్ల రాబడి పెరగడంతో ఈ యేడాది మొదటి మూడు వారాల్లో విదేశీ ఇన్వెస్టర్లు రూ.13వేల కోట్ల విలువైన పెట్టుబడులను వెనక్కి తీసుకెళ్లారు. ఈక్విటీ మార్కెట్ల నుంచి నిధులను ఉపసంహరించుకున్నప్పటికీ, డెట్ మార్కెట్‌పై మాత్రం ఆసక్తిగానే ఉన్నారు. జనవరిలో ఇప్పటి వరకు రూ.15,647 కోట్లను డెట్ మార్కెట్లో పెట్టారిన డిపాజిటరీ గణాంకాలు వెల్లడించాయి. డేటా ప్రకారం విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు జనవరి 19 వరకు రూ.13,047 కోట్ల వరకు పెట్టుబడి పెట్టారు. జనవరి 17-19 మధ్య ఎఫ్‌పిఐలు రూ.9వేల కోట్లు, డిసెంబర్‌లో రూ.66,134 కోట్ల పెట్టుబడులు పెట్టిన ఎఫ్‌పిఐలు ఈ యేడాది



అమ్మకాలకు సిద్ధపడ్డారు. ప్రధానంగా ఇటీవల యుఎస్ 10 యేళ్ల బాండ్ల రాబడి 3.9 శాతం నుంచి 4.15 శాతానికి పెరిగింది. అందుకే విదేశీ పెట్టుబడిదారులు భారత్ సహా అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల నుంచి నిధులను వెనక్కి తీసుకుంటున్నారని కూడా ఇన్వెస్టర్లు పేర్కొన్నారు. దీనికి తోడు భారత్‌లో షేర్ల వాల్యుయేషన్ అధికంగా ఉంది. గతవారమే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నుంచి ఆశించిన స్థాయిలో త్రైమాసిక ఫలితాలు రాకపోవడంతో పెద్ద ఎత్తున అమ్మకాలు జరిగాయని విజయకుమార్ వెల్లడించారు. మొత్తంగా 2023లో ఎఫ్‌పిఐలు ఈక్విటీల్లో రూ.1.71 లక్షల కోట్లు, డెట్ మార్కెట్లో రూ.68,663 కోట్ల పెట్టుబడులు పెట్టారు.

# డిపాజిట్లు, రుణాల వృద్ధిరేట్లే కీలకం

## ఈ వారం మార్కెట్ల తీరుతెన్నూ..




**ముంబై, జనవరి 22:** గడచిన వారాన్ని దేశీయ స్టాక్‌మార్కెట్లు భారీ నష్టాలను చవిచూశాయి. ఈ క్రమంలో వారాంతాన్ని సైతం కీలక బెంచ్ మార్క్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు నష్టాలతోనే ముగించాయి. దీంతో ఇన్వెస్టర్ల చూపు ఈ వారం మార్కెట్ల పనితీరు ఎలా ఉంటుందనే దానిపైనే ఉంది. ఈ వారం ఇన్వెస్టర్లు ప్రధాన కార్పొరేట్ కంపెనీ త్రైమాసిక ఫలితాల పై దృష్టిపెట్టనున్నారు. దీనికితోడు దేశంలోని డిపాజిట్ల వృద్ధిరేటు, బ్యాంకు రుణాల వృద్ధి డేటా, జిడిపి వృద్ధిరేటు, యుఎస్ ట్రేడ్‌బ్యాలెన్స్ వంటి ప్రధాన అంశాలను మార్కెట్లో ని ఇన్వెస్టర్లు పరిశీలిస్తున్నారు. ఈ వారం మార్కెట్లోకి యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఆటో, కొఫోర్జికాల్గేట్ పామోలివ్, హావెల్స్ ఇండియా, పిడిలైట్ ఇండస్ట్రీస్, సియట్, డిఎల్ఎఫ్, టాటాస్టీల్, టెక్ మహీంద్రా, టిసిఎస్ మోటార్స్, సిప్లా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎస్‌బిఐ లైఫ్, హిటాచీ ఎనర్జీ, టాటా ఇఎల్ ఎక్స్‌ఐ, బాలకృష్ణాఇండస్ట్రీస్, మహానగరగ్యాస్,బిర్లాసాఫ్ట్, సైయింట్, ఇంటెలెక్ట్ డిజైన్ ఎరీనా, టాటా టెక్నాలజీస్ వంటి కంపెనీలు తమ మూడో త్రైమాసిక ఫలితాలను ప్రకటించేందుకు సిద్ధంగా ఉన్నాయి.

# డిజిటల్ చెల్లింపుల్లో అమెరికా కంటే వేగంగా భారత్: ఎస్ జైశంకర్

**ముంబై, జనవరి 22:** భారత డిజిటల్ చెల్లింపుల గురించి కేంద్ర విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. నగదు రహిత చెల్లింపులు, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) విషయంలో భారత్ అమెరికాను అధిగమించిందన్నారు. దేశంలో నెల రోజుల్లో జరిగే డిజిటల్ చెల్లింపులు అమెరికాలో మూడేళ్లలో జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. నైజీరియా పర్యటనలో భాగంగా అక్కడి భారతీయులతో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్, భారతఆర్థికవ్యవస్థ, కొవిడ్ వ్యాక్సిన్ తయారీ, సరఫరా అంశాల గురించి మాట్లాడారు. 'అత్యాధునిక




టెక్నాలజీ వినియోగించడం ద్వారా భారతీయుల జీవన విధానం సులభంగా మారింది. ప్రస్తుతం దేశంలో నగదు చెల్లింపులు వాడుతున్న వారి సంఖ్య తక్కువగా ఉంది. ప్రపంచంలోనే బలమైన ఆర్థికవ్యవస్థగా అభివృద్ధి చెందుతున్నాం. దేశీయంగా రవాణా, మౌలికసదుపాయాలు మెరుగవుతున్నాయి. కొవిడ్‌మహమ్మారి సమయంలో అనేక సవాళ్లను ఎదుర్కొని ప్రపంచదేశాలకు వ్యాక్సిన్ అందించే దిశగా ఎదిగామని' అన్నారు.

# ఈవీల సహా టాటా ప్యాసింజర్ వాహనాల ధరల పెంపు..

**ముంబై, జనవరి 22:** ప్యాసింజర్ సహా కమర్షియల్ వాహనాల సెగ్మెంట్‌లో టాటా మోటార్స్ దిగ్గజ తయారీదారుగా వెలుగొందుతోంది. అత్యంత క్వాలిటీతో కూడిన వెహికల్స్‌ను రిలీజ్ చేస్తూ, వాహనదారుల ఆదరాభిమానాలు చూరగొంది. అయితే తాజాగా వినియోగదారులకు ఓ బ్యాడ్ న్యూస్ చెప్పింది. ఎలక్ట్రిక్ వాహనాలు సహా తమ ప్యాసింజర్ వాహనాల ధరలను 0.7శాతం పెంచనున్నట్లు ఆటోమేకర్ టాటా మోటార్స్ ప్రకటించింది. ఇన్‌పుట్ ఖర్చుల పెరుగుదలను పాక్షికంగా భర్తీ చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ధరల పెరుగుదల ఫిబ్రవరి 1, 2024 నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొంది. మూడవ త్రైమాసికంలో తన మొత్తం గ్లోబల్ హోల్‌సేల్స్ 9శాతం పెరిగి 3,38,177 యూనిట్లకు చేరుకున్నట్లు కంపెనీ వెల్లడించింది. వాణిజ్య వాహనాలు, టాటా దేవూ శ్రేణి 98,679 యూనిట్ల సేల్స్ నమోదు చేసినట్లు తెలిపింది. ఇది సంవత్సరానికి ఒకశాతం వృద్ధిని నమోదు చేసినట్లు వివరించింది. ఇక ప్యాసింజర్ వాహనాల విభాగంలోనూ టాటా మోటార్స్ అదరగొట్టింది. మూడవ త్రైమాసికంలో గ్లోబల్ హోల్‌సేల్స్ యేడాదికి 5శాతం వృద్ధితో 1,38,455 యూనిట్లకు చేరుకున్నాయి. మారుతి సుజుకి ఇండియా కూడా కార్ల ధరలను పెంచుతున్నట్లు ఇటీవల ప్రకటించింది. ద్రవ్యోల్బణం, కమోడిటీస్ ధరల కారణంగా పెరిగిన ఖర్చులు రేట్ల పెరుగుదలకు కారణమని పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.